# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

కూర్పు, పరిష్కరణ:

శ్రీ వేటూరి ప్రభాకరశాస్త్రి



ప్రచురణ:

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి

1997

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు


కూర్పు, పరిష్కరణ:

శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి



ప్రచురణ:

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

1997

SRI VENKATESWARA LAGHU KRUTULU

Edited and Compiled by

VETURI PRABHAKARA SASTRI

T.T.D. Religious Publications Series No. 127

All Rights Reserved.

Third Edition : 1981

Reprint : 1997

Copies : 2,000

Published by:

M.K.R. Vinayak, I.A.S.,

Executive Officer,

Tirumala Tirupati Devasthanams,

Tirupati – 517 507.

Printed at:

Nageswara Binding Works,

Kovvur – 534 350.

# ముందుమాట

తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి దివ్యకల్యాణ గుణాల్ని ఎందరెందరో మహాకవులు ఎన్నోవిధాలుగా కీర్తించారు. వీరంతా పరమ భాగవతోత్తములయిన ధన్యాత్ములు. వీరు ఆధ్యాత్మికంగా భక్తి పారవశ్యంతో రచించిన స్తోత్రాలు ప్రపత్తిమార్గంలో పయనించే వారికి వెలుగు దివ్వెలు.

శ్రీ వేంకటేశ్వరస్వామి ఆధారంగా వెలసిన సాహిత్య సంపద అపారమూ, అపూర్వమూ మాత్రమే కాకుండా అత్యద్భుతమైన వైవిధ్యంతో కూడుకొన్నది. అయితే ఇందులో కొంతభాగం అందరకూ అందుబాటులో లేని సంస్కృతంలోనూ, మరికొంతభాగం తమిళం మొదలైన దేశీయ భాషాంతరాలలో నిక్షిప్తం కావడమూ జరిగింది. అయినా తెలుగులో వెలువడ్డ స్తోత్రాలు కూడా అసంఖ్యాకంగానే ఉన్నాయి. అటువంటి వాటిలో "శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు" ఒకటి.

ఈ కృతుల్ని ఏర్చికూర్చిన వారు సుప్రసిద్ధ వాఙ్మయ పరిశోధకులు, కీ.శే. వేటూరి ప్రభాకర శాస్త్రిగారు. ఈ సంకలన గ్రంథంలో శతకాలు, తారావళులు, దండకాలు, మంజరులు మొదలైన లఘు రచనలెన్నో ఒక క్రమంలో కూర్చబడినాయి. ఈ లఘుకృతుల్లో కొన్ని చక్కని రచనాపాటవాన్ని సంతరించుకొన్నవి కూడా ఉన్నాయి.

అన్యమతమ్ముల ఆగడాల్ని ఉపేక్షించిన శ్రీ వేంకటేశ్వరస్వామిని నిందిస్తూ, ఆయన ధర్మరక్షణశక్తిని, ఆర్తత్రాణపరాయణతనూ అధిక్షేపిస్తూ వ్రాయబడ్డ 'శ్రీ వేంకటాచల విహార శతకం'తో ఈ గ్రంథం మొదలయింది. నిజానికి ఇది నిందకాదని, దౌష్ట్యాన్ని, పాషండశక్తిని ఎదిరించే శక్తిలేక, పిరికితనం సంతరించుకొన్న జాతిని జాగృతం చేయడానికి ఈ శతక రచయిత ఉపయోగించిన నిశిత సాహిత్య శస్త్రమని చెప్పాలి. అలాగే దీని తరువాతి శతకాలు, దండకాలు మొదలైనవన్నీ భక్తిభావ సంధాయకాలు కాగలవనడంలో సందేహం లేదు.

పునర్ముద్రితమౌతున్న ఈ లఘుకృతులు ప్రజానీకంలో శ్రీవేంకటేశ్వర స్వామి యెడల భక్తి ప్రపత్తుల్ని పెంపొందించడంలో సార్థకం కాగలవని ఆశిస్తూ ....

కార్యనిర్వహణాధికారి,
తిరుమల తిరుపతి దేవస్థానములు,
తిరుపతి.

తిరుపతి,
తేది:8-8-1997.

# తొలిపలుకులు

విమర్శగ్రంథములే కాక శ్రీ తిరుపతి వేంకటేశ్వరస్వామివారిమీఁద వెలసిన ప్రాచీనరచనములెల్లఁగూడఁ బ్రకటించుటయే మా సంకల్పము

స్వామివారి మీఁది రచనల నన్నింటిని వేర్వేర నీ క్రిందితీరున విభాగింపవచ్చును :

1. శ్రీ తాళ్లపాకవారి రచనలు.
2. శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు.
3. శ్రీ వేంకటేశ్వర మాహాత్మ్యకథాప్రబంధములు.
4. శ్రీ స్వామివారి కర్పితములైన, కాని, ప్రాచీనకృతులలోని స్వామివారి స్తుతి వర్ణనాత్మకరచనాభాగములు.

(1) పై విభాగములలో తాళ్లపాకవారి రచనలు గొన్ని యిక్కడనే యిప్పటికే ముద్రితములయినవి. కడమవి కడముట్ట ముద్రితములు గాకున్నవి.

(2) శ్రీవేంకటేశ్వర లఘుకృతులు : ఇవే ఇప్పుడు ముద్రితములైనవి

(3) శ్రీవేంకటేశ్వరమాహాత్మ్యకథాప్రబంధములలో నిప్పటికే యితరత్ర ముద్రితములయినవి తరిగొండ వేంకమాంబ వేంకటేశ్వరమాహాత్మ్యాదులు గాక శ్రీనివాసవిలాససేవధి మొదలగు ప్రాచీన రచనలు ప్రశస్తమయినవి మేమే యిఁక నిక్కడ ముద్రింపనుంటిమి.

(4) ప్రాచీనగ్రంథములలోని శ్రీ వేంకటేశ్వరవర్ణనాస్తుతులనెల్ల మేమే సేకరించుట జరుగుచున్నది. ప్రశస్తములయిన యీ ప్రాచీనకవుల రచనలనెల్ల నొక సంపుటముగా ముద్రింతుము.

## శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

పయిపేర నిప్పుడు ప్రకటితములయిన యీ సంపుటములోని రచనలెల్ల నింతదాఁక నెవ్వరును బ్రకటింపనివే. ఇందుఁ గొన్ని ప్రశస్తమయిన రచనా పాటవము గలవి. స్తుతిమాత్రమంచరములు కొన్ని.

## పీఠి వివరణము :

వేంకటాచల విహార శతకము : ఇది మంచి రచనా నైపుణి గలది. రచయిత పేరెఱుఁగరాదు. 98 పద్యములే దొరికినవి. లోపించిన రెండు పద్యములలో రచయిత పేరు తెలుపఁబడెనేమో. బ్రాహ్మణుఁడను నీ సొమ్ము దిన్న కవిని అని రెండు చోట్లఁ గవి తన విషయము చెప్పికొన్నాఁడు.

ఇది క్రీ. 1700 శతాబ్ది యుత్తరార్ధమున మహమ్మదీయుల మూలమునఁ దిరుపతి ప్రాంతముల విప్లవము జరుగుచుండఁగా రచితమైనది. ఈ విప్లవరీతి నేఁడు తెలంగాణమున రజాకార్లు జరిపిన విప్లవము జ్ఞాపకముంచుచున్నది. 4. 15, 17, 23, 24, 27, 30, 37, 38, 42, 43, 50, 58, 67, 76, 77 పద్యములఁ జదివిన నా సంక్షోభకాల కష్టములకు గోచరించి పాఠకుల గుండెలు జలదరింపక మానవు. దిగువ తిరుపతిలోఁ గూడ నాఁడు దోపిడి చాల జరిగినదట.

వేంకటరమణ వేంకటేశ్వర శతకములును, వేంకటాచల మహాధారావళియు : ఇవి మిక్కిలి సుందరములయిన చాటురచనలు. తొలి గ్రంథమునకుఁ గర్త వెల్లా ధర్మసూరి. కడపటి రెండు గ్రంథములకుఁ గర్త - ధర్మసూరి వెంకటశాస్త్రి.

వేంకటాచలవాసి శతకము : తారావళిఁ యనఁ దగినట్లు 28 పద్యములే యిందు దొరికినవి. ఇది శతకమే యని స్పష్టముగాఁ జెప్పఁజాలము. రచనము చక్కఁగా మిక్కిలి సుందరముగా నున్నది. రచయిత పేరెఱుఁగరాదు.

వేంకట శైలనాయక శతకము : ఇదియు మిక్కిలి సుందరమైన రచనము. రచయిత పేరెఱుఁగరాదు.

వేంకటేశ్వర పంచకము : ఇదియుఁ బైదాని వంటిదే. రచయిత పేరెఱుఁగరాదు.

వేంకటాచలేశ శతకము : ఇది మంచి రచనా చమత్కృతి గలది. అసమగ్రముగా రచయిత పేరెఱుఁగ రానిదిగా దొరకుట యొక్కటే యని చింతిల్ల వలసిన రచనము.

వేంకటాచలపతి శతకము : స్తుతి సుందరమయిన మంచి రచన. అసమగ్రమే. రచయిత పేరెఱుఁగరాదు.

మేల్పాటి వేంకటేశ శతకము : మంచి రచన గలది. స్తుతి సుందరమయినది. రచయిత పేరెఱుఁగరాదు.

వేంకటనగాధ్యక్ష శతకము : చాల విలువగల ప్రశస్త రచన. అసమగ్రముగా దొరకుట, రచయిత పేరెఱుఁగ రాకుండుట, వంత గొల్పుచున్నది. దొరికిన పద్యములు సరాలవంటివి.

వేంకటశైలనాయక శతకము : యమకాలంకారముతో, దేశి తెలుఁగు తెలుఁగును గల శృంగార శతకము. అసమగ్రముగా రచయిత పేరు లేనిదిగా దొరకినను దీని కర్త ప్రబంధరాజవిజయ వేంకటేశ్వర విలాసకర్త గణపవరపు వేంకటేశ్వరకవి యగుట గుర్తింప నయ్యెను. అతఁడు తన ప్రబంధ రత్నాకరమున నిందలి పద్యమును కమ్మని తమ్మిదోదుమిని ఇత్యాదికమును తన యమకశతకములోని దానిఁగా నుదాహరించుకొన్నాఁడు. ఆ పద్యమును బట్టి యీ శతకము తత్కృతమగుట స్పష్టము.

శ్రీ వేంకటేశ్వర కల్యాణము : ఇది మంచి గేయ రచన. కర్త పేరెఱుఁగరాదు అసమగ్రముగానే దొరికినది. తుది గేయములు మూఁడు నేను గూర్చి ముగియఁ జేసితిని.

అలమేల్మంగా స్తవము : ఇది మంచి కవితారీతి గల స్తుతి రచన. కర్త పేరెఱుఁగరాదు.

ప్రసన్న వేంకటేశ్వర మంజరి : ఇది మంచి రచనము శ్రీ తిరుపతి వేంకటేశ్వరస్వామి పైమారి చికదేవరాయని పరిపాలనా కాలమున తత్పాలిత దేశమున నామలూరను నూర వెలసి దివ్య వైభవము నందుట యిందు వర్ణిత మయినది రచయిత పేరెఱుఁగరాదు.

శ్రీ వేంకటేశ్వర వంత చామరములు : అద్వైత వేదాంత ప్రతిపాదకమయిన శ్రీ వేంకటేశ్వర స్తుతి రచన. ధారాళమయిన కూర్పు గలది.

కర్త పేరు వాదుయోగి, భగవన్నామయోగి యని కూడ గలదు గనుక వేంకటేశ్వర యోగి యని యితని పేరు కాఁదగును.

వేంకటేశ్వర దండకములు : తొలి దండక కర్త పేరెఱుఁగరాదు. రెండవ దండకము రచయిత పేరు శ్రీ (హి?) మాద్రి రంగేంద్రుఁడు.

శ్రీ రమా పరిణయము : బహు గ్రంథకర్త్రి యగు తరిగొండ వేంకమాంబ రచనము, స్వామి కల్యాణపు వేడుకలు. బువ్వము బంతి, విందు ముచ్చట్లు విందు సుందరముగా వర్ణితములయినవి.

ఇట్లు వర్ణితము లయిన యీ గ్రంథములు గొన్ని ప్రాచ్య లిఖిత పుస్తకాలలో వ్రాయించుకొన్నవి. వేంకటాచల విహారశతకపుఁ బ్రత్యంతరము ఆంధ్ర సాహిత్య పరిషత్తునుంచి వేంకటేశ్వర పంచచామరములు వేంకట నగాధ్యక్ష శతకపద్యములు గొన్ని తంజావూరి 'సరస్వతీమహలు' లైబ్రరినుంచి వ్రాయించి తెప్పించినవి.

ప్రత్యంతరములు లేక యందందుగాఁ జాలఁ దప్పులతో గ్రంథపాఠములతో దొరికిన పై గ్రంథములను శక్యమయినంత వఱకు దోషములు తొలఁగించి లోపములు పూరించి సరిపఱచుటయ్యెను.

శ్రీ వేంకటేశ్వరస్వామివారి ప్రస్తుతిని ప్రచారీకరించుకొని భక్తులు రచించిన యీ రచనలలో 'చెఱకునకు వంక గల్గినఁ జెఱుకు తీపు' అన్నట్లు భక్తి మాధుర్యమే యాస్వాద్యము కాని కావ్యగుణముల కొఱఁతలు వెలితులు గణింపఁదగినవిగావు. స్వామివారి భక్తుల కిది పరమరసాయనమట్లు స్వాద్యమై హృద్యమై వెలయుఁగలదు.

వే. ప్రభాకరశాస్త్రి.

# విషయసూచిక

* * *


| గ్రంథనామము. | | పుట. |
| --- | --- | --- |
| 1. వేంకటాచల విహారశతకము | .... | 1 |
| 2. వేంకటరమణశతకము | .... | 44 |
| 3. వేంకటేశ్వరశతకము | .... | 67 |
| 4. వేంకటాచలధామతారావళి | ... | 84 |
| 5. పంకజాతభవాండేశ శతకము | ... | 89 |
| 6. వేంకటశైలనాయకశతకము | .... | 102 |
| 7. వేంకటేశ్వరపంచకము | .... | 105 |
| 8. వేంకటాచలేశ శతకము | .... | 108 |
| 9. వేంకటాచలపతి శతకము | .... | 110 |
| 10. మేల్నాటి వేంకటేశశతకము | .... | 112 |
| 11. వేంకటనగాధ్యక్ష శతకము | .... | 115 |
| 12. వేంకటశైలనాయకశతకము | .... | 116 |
| 13. శ్రీ వేంకటేశ్వర కల్యాణము | .... | 119 |
| 14. అలమేల్మంగా స్తవము | .... | 125 |
| 15. ప్రసన్న వేంకటేశ్వర మంజరి | .... | 127 |
| 16. శ్రీ వేంకటేశ్వర పంచచామరములు | .... | 137 |
| 17. వేంకటేశ్వర దండకము | .... | 144 |
| 18. వేంకటేశ్వర దండకము | .... | 149 |
| 19. శ్రీరమాపరిణయము | ... | 151 |

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## వేంకటాచలవిహారశతకము

సీ॥ కంటిఁ దొల్దొల్త మకుటకూటచుంబిత
గోపురం బిడివడిగోపురంబు
వీక్షించితిఁ జిరత్న వివిధరత్న వినూత్న
మహనీయ తపనీయ మండపములు
చూచితిఁ బికపికీశుకశుకీ కుహూ కుహూ
కలనమూర్జితము మోఁకాళ్ల ముడుపు
కాంచితి నాస్వామి కమనీయ దివ్యమం
గళవిగ్రహానందకర విమాన

తే॥ మంతఁ గనుపట్టె శేషాచలాగ్రభాగ
చక చక ద్గారుడ స్తంభ శాతకుంభ
జృంభితారంభపాదవికుంభికోరు
హట్టనవమూత్కారంబు శేషాచలంబు॥

సీ॥ దర్శింపఁగంటి మందస్మితస్ఫుటదీప్తి
లలితభవమ్ముకోల్లాసగరిమ
సేవింపఁగంటి నీశృంగార భరిత భా
విత దివ్యమంగళ విగ్రహంబుఁ
కొదఁగంటి నే నీదు భూరివిక్రమలన
త్పంచాయుధసమేత బాహువమితిఁ
గనుఁగొంటి భువనపావన దేవతార్చన
యుష్మత్పదాంభోజయుగ్మకంబు

తే॥ విదియ మొదలుగఁ బుణ్యంబు లొందవె నాకు
దురితముత్తఁదవైతి మీ కరుణచేతఁ
దావకపదాంబుజ ధ్యానధరుఁజేసి
నన్నురక్షణసేయు మాపన్నశరణ
వరకృపాసార వెంకటగిరివిహార। 2

సీ॥ రక్షింపు గురుకుమార ప్రాణదానార్య
యాదరింపుము సురేంద్రాదివంద్య
యాపద వారింపు మంబరీషస్తుత
వాంఛితార్థము లిమ్ము వరదహస్త
ప్రత్యక్షమై రమ్ము ప్రహ్లాదవందిత
మే లొనరింపు కుచేలమిత్ర
కావుము ద్రౌపదీఘన మానరక్షక
మన్నింపు మహివధూసన్నుతాంగ

తే॥ రోగములు మాన్పు మోభవరోగవైద్య,
పాపమణఁచు మజామిళపాపహరణ,
పాదసేవ కటాక్షింపు పరమపురుష,
యభయ మొసఁగుము శ్రీవేంకటాద్రినాథ॥ 3

సీ॥ అవిగో నిరంతరోద్యద్దాన ధారాళ
ధారాళకోద్దంత దంతిఘటలు
అవిగో-యసంఖ్యాత పవమాన జవమాన
ధాటికాఘోటికోద్ధతరజంబు
లవిగో విరాఘాట హాటకధ్వజపట్ట
పటపటత్కార ఝంపామరుత్తు
లవిగో భటోద్భటా త్యంతభీకరకరా
ళికృపాణకర్షస్ఫులింగపంక్తు

తే॥ లనుచు సురతానియుద్ధుల గవనె పోరె
గుంట, కావలి, జలదంకి, కొదవలూరు,
గండవరముల మునుమున్నె కలవరించె
శత్రుసంహార వేంకటాచలవిహార ॥ 4

సీ॥ వడిగుళ్లపొచ్చి దేవళ్ల బ్రద్దలు చేసి
ధట్టించి తేజీలఁగట్టు నపుడు
జిగురుపాల కటంచుఁ జిగిరించు రావిమ్రాఁ
కులు నఱ్ఱనఱ్ఱగాఁ గొట్టునపుడు
గురుసార్వభౌముల గోఁచిపోసుక పట్టె
నామముల్ మొదలంట నాకునప్పుడు
గద్దించి వెన వైదికపు బాపనయ్యల
పిల్లజాట్లూడంగఁ బెఱుకునపుడు

తే॥ శక్యమా నీకుఁ దురకలఁ జక్కఁజేయ
విన్నవించితి నా వెఱ్ఱి విన్నపంబు
పరగ మీచిత్తమిదె నాదు భాగ్యమౌరి
శత్రుసంహార వేంకటాచలవిహార ॥ 6

సీ॥ తోమని పళ్లెముల్ద్రవియఁ గొట్టినదాఁకఁ
దిరుకాపు లన్నియు విఱచుదాఁక
సంబులఁ గవిసి ధనంబు లిమ్మనుదాఁక
వాహనంబులు పాఱవైచుదాఁక
గరుడగంబమ్ము బంగారు వొల్చినదాఁక
గోపురంబుల కుప్పఁగూల్చుదాఁక
గిలకొట్టువజ్ర్యారములు బావుకొనుదాఁక
తెగి జియ్యగార్ల బాధించుదాఁక

తే॥ తొదరి నీ మేనిసొమ్ములు దోఁచుదాఁకఁ
దొంటుచున్నావొ తురకలఁ దొడుకునమచు
బాకుమొలఁజెక్కి యిది మంచి బంటుతనమె
శత్రుసంహార వేంకటాచలవిహార ॥ 8

సీ॥ వడిగ అతనము దేవరకు లేదో పిన్న
వయసువాఁడవు గావో వైరిదండ
ధరుఁడవు బిరుదు పేదరికము ఏకేటికి
నసుఁటోటి వావఁడైనను తవక్క-
రాఁగచక్రమువంటి యలుఁగు చే దొరకిన
గట్టైన బ్రద్దలుగాఁ దురుష్క-
ఘటులగుఱ్ఱము తలపయి రౌతుమొందెము
రౌతుపై హయముగాఁ గ్రమమున డుల్లఁ

తే॥ జిల్లు పొల్లుగ ఖండించి చించి యుతికి
నతికి డాకలు గోసి వెట్టుటిమి తటిమి
కొట్టి గోరింపనే గోలకొండదాఁక ॥ శ్రు ॥ 7

సీ॥ జవరాలి విడువాలు జదవ్రేటు గాదుగా
జాఱుకట్టుగుల్లాపుతఱటుపెట్టు
రాకేందుముఖిముద్దు రాకొట్టుగాదుగా
దాపికంపుతుటారిదగిడితిట్టు
కులుకుగుబ్బెతగుబ్బకోవపోటుగాదుగా
మొక్కలంపు గరీబుముష్టిఘాత
యలివేణి రతికూజితార్భటిగాదుగా
తర్జించు దాకిరిగర్జితంబు

తే॥ వలదు మాయయ్య ప్రాణంబు గలిగెనేని
బలుసుటా కేటి తినవచ్చుఁ దాటిపొమ్ము
దొడ్డుకొంచెంబు తెలుఁగరీ తురకలవని ॥ శ్రు ॥ 8

సీ॥ ద్రావిడగ్రంథసంధానంబులా నీకుఁ
గతివతోదామంత్రవతవతలన
వైఖానసోచితాహ్వానంబులా నీకు
బైసిమాలిన మాఱు బాసవిబికి

దివ్యతాహ్వాన నై వేద్యంబులా యివి
దుర్గంధకలిత కందుకచయంబు
కోమలాగరు ధూప ధూమంబులా యివి
మామలాహారి ధూమపాన విధులు

తే॥ బీర తురక సయ్యదుల దోర్బలము దక్క-
ణైవఁగొంటేమి మాకు నీయుబుసుపోవుఁ
బార్పరాదని యోఁకదింతవట్టిగాక ॥శ్రీ॥ 9

సీ॥ వరవవిచ్చెద రొకో నానావిధ బ్రహ్మ
తిరునాళ్ల వైభవవ్వరలు యివి
పాఁగవిచ్చెదరొకో పాంకత్యరామరా
అన్యాయపరమహోత్సవము యివేఁ
దక్కవిచ్చెదరొకో దశధశత్పమరథా
పాలాదివాహనంపదలు యివి
మందవిచ్చెదరొకో యుద్యత్కిరీటాంగ
దాదిభూషనమహామలు యివి

తే॥ దండధరభట భుజదండ చండవోగ్ర
గోలకొండవశరరింహోళమూర్ధ
బృందములఁ గొట్టి గుప్పలు పెట్టుకన్న ॥శ్రీ॥ 10

సీ॥ తాళ్లపాకదివన్న దండెమీటులుగావు
గోమాంసదుగ్ధముద్గరసములు
బంటొసంగిన బంకమంటెవ్వలుగావు
యవనాధముల విలుకంపగములు
దల్లవి పన్నిటి కల్లాటలుగావు
పాశ్చాత్యభటుల కుహాళిగుండ్లు
వంపెంగకాకులు బరిగింపులుగావు
రిపులపాశాములు దర్లించువగలు

తే॥ బంటుపంతము దగదంటిఁ బంటకాఁపు
దనముగైకొంటి విడిచుంచి గుణమె దినము
జనము తెచ్చిన ధనము లప్పనములిచ్చి ॥శ్రీ॥ 11

సీ॥ పాలువెన్న బకాళబాతు దధ్యోదనం
బు పులియోరెము వెన్నబూరియలును
పరమాన్నపాకముల్ చక్కెరపొంగముల్
నువ్వుమండిగలు మనోహరములు
అప్పము లిడ్డెన లతిరసాల్ పోళిగల్
వడలు దోసెలు గలవంటకములు
శాకముల్ సూపముల్ చాలు లంబిళ్ళు శు
ద్ధోదనములును సద్యోఘృతమ్ము

తే॥ పండ్లు తేనెలు పోళ్ళట్లు పచ్చడులును
మెక్కి మముబోంట్లు గ్రుక్కిళ్ళు మ్రింగుచుండఁ
దర్వసేయవు నీవంటి బ్రదుకుగాదె ॥శ్రీ॥ 12

సీ॥ మొన్నఁ గన్నదవారి ముద్దులాఁడి మిటారి
కెమ్మోవిఁ జూచి గ్రుక్కిళ్ళ మ్రింగి
నిన్న నంబిమిటారి నెఱనీటుముక్కుముం
గఱఁ జూచి మది జాలుగాఁ గరంగి
నేఁడు కోమటివారి నెలఁత మేల్గబ్బిగు
బ్బలపోయల్చూచి పైఁబడఁదలచి
యిపుడు ద్రావిడభామయెలమోము చక్కఁద
నముఁజూచి చాల దిగ్భ్రమముఁ బొంది

తే॥ తత్తరించెద వితరసుందరుల కాంక్ష
మాను మాయమ్మ యలమేలుమంగకంటెఁ
జక్కనివధూటి గలదె ముజ్జగములందు ॥శ్రీ॥ 13

సీ॥ చిన్నారిదాతొక్కచేత నేకేరాజ
కౌఁజు గారించిన బంటులేఁడొ
గాథవాలాగ్ని లంకా పట్టనము ధూళి
పటలంబుఁ జేసిన బంటు లేఁడొ
పద్మగర్భాండంబు పైఁబడ్డచో నొక్క
పడిగ నెత్తుకయున్న బంటు లేఁడొ
మేరదప్పకయుండ మించి లోకము వ్రేల
పటిమ శిక్షయొనర్చు బంటులేఁడొ

తే॥ పేదదొరవలె నీకేల భీతిలంగ
వెలపు పెట్టవుగాక విజృంభమాణ
గర్వితారాతి కంఠాళి గణముమీఁద ॥శ్రీ॥ 14

సీ॥ పొట్టేళ్లగతిఁ బట్టి బోడిసన్యాసుల
దేయని తాఁకులాడించు నొకండు
సోమయాజుల బ్రహ్మసూత్రముల్ ద్రెంచి పిం
గాళివెండ్లకు వల్లెకట్టు నొకఁడు
బాబుఫోదాయంచు గుడికీలుగుబ్బము
నెక్కి దేయని తలచెత్తు నొకఁడు
పైకాల గొమ్మని బల్మిఁ గోమటివారి
చెలువ పైఁబడి బూతుసేయు నొకఁడు

తే॥ యవనతిమూకదుర్దివంబైన దిగువ
తిరుపతిని జాఁడుమిటువంటి తతిని విదుర
పోవుచున్నాఁడు మీయన్న లేవలేక ॥శ్రీ॥ 15

సీ॥ మెఱుఁగుతో ముడుగట్టి కలుత్రుప్పుడుకంచు
రాగికేవడ్లు పిరంగులయ్యె
గండకీగర్వవిగ్రహతంబులగు బ్రక్క
తూటుకాక్లాదివెండ్లవాటులయ్యె

గా నెఱయుడి మొన తీసివేసిన యంత
  ప్రతిమలు బ్రొక్కుదు రందలయ్యెఁ
జలపోసనపువెండి యద్దరు చెక్కుప
  గుద్దలు నలు వాలుగుద్దలయ్యెఁ

తే॥ కాంతినా దూరలేదా మెచ్చు నిటారి
మరుకటారి కటారి విప్పరవు దోర
మింతదూపుం గురకల దుండగములు ॥ శ్రీ ॥ 16

సీ॥ మూన్నాళ్ళయుండి యేమోకాని రుక్మిణి
  పెద్దబిన్న పరంబు పెట్ట నెంచెఁ
దనతండ్రి యిచ్చినవనుచు సాళగ్రామ
  వచ్చంకరియమూల్ బరిటి విడిచె
నెంతేని మాత్యమం చులుకుచు కాంతవ
  త్రనయ మొక్కటిపోఁద చాఁచుకొనియె
మిత్రవిందాదేవి మెడమాల మెఱుఁగుఁగ
  మ్మలె కాని రత్నభూషలు ధరింప

తే॥ దయ్యెఁ దురకావళికిఁ గాదె యదియు నెఱుఁగ
వింతలేవియుఁ గనుమదాఁటించుమిపుడు
పగ్గెలుగట్టిపెట్టు నీ పల్లకిల ॥ శ్రీ ॥ 17

సీ॥ లంకావిశాటకాటంకిపీకాటంక
  ముల నెగ్గు దలఁచు క్రొందురుకలుల
ఘనజనస్థానవత్తంచరితకరికా
  పాటచ్చరము నీకామాటకరము
దృశ్యకాల్మిమర ప్రేయసీకంఠమా
  శ్రద్ధోహతైన యుగ్రవుంకొరి
దండకారణ్యసీమంతలీ కచహారి
  ద్రలం గిరిపై చిన దండితూఁవ

తే॥ చికిలి మాసెనో క్రొవ్వాఁడి చెడెనో లేక
విఱిగిపోయెనో పింజకు గఱులు లేవొ
మించి తురకలపైఁ బ్రయోగించవేమి ॥ శత్రు॥ 18

సీ॥ పరవంజుకొని యెన్నిపాటులు పడితివి
 పగఱచే సీతఁగోల్పడిననాఁడు
చొరరాని చోటెట్లుఁ జొచ్చితి వతిబలో
 ద్ధతి జరాసంధుఁడు తఱుమునాఁడు
ఎంత యేఁకారితి వింద్రజిత్తునిచేత
 ఫణిపాశములఁ గట్టుపడిననాఁడు
ఎందుకు మిణికితి వెంతయు సౌమిత్రి
 యాహవక్షితిఁ బోరులాడునాఁడు

తే॥ ప్రజల కెల్లను నీవంటి బ్రదుకుగాదె
తురకయావరిఁ బడినిన్ను దూఱిలేవిఁ
గోపగింపకుమీ జగత్కుక్షిపైతె ॥శత్రు॥ 19

సీ॥ పాటవమెచ్చెనో పాశ్చాత్యభాషావి
 శేషసంరంభ విజృంభణంబు
లభ్యాసమయ్యెనో యల్లాదిశబ్దోగ్ర
 శాహంనేన్ బాహంనేన్ సంహితోక్తి
జితపడెనో సామువేత దండపుఁద్రోపు
 మోహరించు సమాజు మొక్కలములు
మజ్జాతియయ్యెనో మహితశృంగధనుర్గు
 ణార్త సవ్యాపసవ్యాస్త్రవిద్య

తే॥ తురకపైతివి యీయంగ దొరకె నీకు
మంచిపని చేసితివి చెవుల్మాట కేమి
చేసితివి చూపు చూచి మెచ్చెదను నిన్ను ॥శత్రు॥ 20

సీ॥ ముసలివాఁడు పురాణపురుషుండు చుట్టలు
పట్టసత్తువలేదు బాహువులకు
కూటిమీఁదటికాన గుదువఁబెట్టెను శార్ఙ్గ
మంటనికతన దుప్పంచెఁ గత్తి
తుమ్మెదల్మసిరాలఁ దొలఁచె కౌమోదకి
పాంచజన్యము గుల్లపడియె జీత
మీయవి కొల్వు మాకేటి కంచునఁ భటు
లిచ్చానువర్తులై రిట్టికోపు

తే॥ దప్పియున్నట్టివేళ, నుద్దండయవన
మండలాధీశ్వరులమీఁద దండయాత్ర
వెడలశక్తుఁడె తిల్లగోవిందరాజు ॥ శత్రు ॥ 21

సీ॥ గరిమ నరే గణాగాండూ యనకపోరు
భువి నెట్టియాచార్యపురుషునైన
సొలసి యరే భేటిచోదా యనకపోరు
వెలిపించి షట్ఛాస్త్రవేత్తనైన
దర్పితులై యరే ధగిడీ యనకపోరు
కడు సోమయాజుల కొడుకునైన
మీఱి యరే హరాంకోరా యనపోరు
బహువేదశాస్త్ర సంపన్ను నైన

తే॥ ధూమపానసురాపానతో యపాన
రక్తపానాదులం దనురక్తులగుచు
దుర్వివేకితతో వచ్చు తురకదొరలు ॥ శత్రు ॥ 22

సీ॥ పలగాణికంచుగుబ్బలుదాఁకఁ బొడిచిరి
గద మొత్తో యని జియ్యంగారుగూపె
వడి దూటి యాతల్పు మెడఁ దగిలించుక
వక వకలై యాళువార లటికె

గొందికిఁ జనఁ దేలుగుట్టిన విగిలించి
మెదలక నంబిశాఁ డొదిగియుండె
నడఁగె వారికవచాద్రుల లంజల
దారులో గుడిపారుపత్యదారు

తే॥ పట్టనము వెత్తుగాఁ గొల్లపెట్టినపుడు
లొట్టుముచ్చుల తల లూడఁగొట్టలేవి
తిల్లగోవిందరాజులఁ దిట్టరాదె ॥శత్రు॥ 23

సీ॥ అంటూకృలోచ్ఛిష్టమైన పాలముతోడఁ
దహతహచెందు సాతానివాఁడు
భుక్తశేషపు రొట్టె తొక్కిన నతవారి
వడుగు ప్రాయశ్చిత్తమడుగు గురుఁడు
తోలుతిత్తివి గల్లుఁ గ్రోలినందుకు వ్రేల
గొంతులోవిడి కక్కుకొను త్రిదండి
పాపానుపెట్టును బడి పాంచరాత్రుండు
పాటవచేయు గోనేటిమృత్తి

తే॥ .... ........................హోయిదేటి
.................................మొనర్చి
బ్రతుకుటంచు భవత్పురాభ్యంతరమున ॥శత్రు॥ 24

సీ॥ పతితపావనగుణాద్భుతమైన నీకొండ
చండాలు రెక్కిన నైఁపవచ్చు
మలవిమోచనజలోజ్జ్వలమైన కోనేరు
మాలలు గలఁచినఁ దాళవచ్చు
జాతిదుర్వాసనాచర్వణోద్యానముల్
హీను లంటినను సహింపవచ్చు
సకల జాతులకు మోక్షమొసంగు గుడిఁ గడ
జాతి చొచ్చిన భరింపంగవచ్చు

తే॥ గాని కటకట తురక లుత్కటవిలాస
దేదివశ్యావకాంగభూషాదులెల్ల
వొలిచి రన్నట్టి దుర్వార్త కోర్వరాదు ॥శత్రు॥ 25

సీ॥ తిరుమంగయాళ్వారు తెరువాటు గొట్టైనో
భక్తులకిచ్చితో పాతిపెట్టి
మఱచితివో లేక మయిమర్దనము చేయు
బెట్టుగ కిచ్చితో చేరికొలుచు
వారిలోఁ జనవరులెక్కరడాలకుఁ దీసి
దాఁచిరో బిరుదుపద్యములు చదువు
కొలతు దయచేసితో లంజవెచ్చాన
కమ్ముకొంటివొ కలశాబ్ధికన్య
తే॥ కౌఁగిట బిగించినపు డొత్తగా యిసీథ
రమ్ములనుచు సదల్చితో సొమ్ము లెవ్వి
దొరకవు గదా మదాంధులౌ తురకలకును ॥శత్రు॥ 26

సీ॥ ఏగులా మొల్చెఁ గోనేరుమధ్య మవిస్తృ
రణమంటపాగ్రభర్మచ్ఛదంబు
ఏలండి గిలుబాడె నీగోపురద్వార
ఘణత్పంచలోహఘంటా వ్రజంబు
లేమిండదది హరించె నీయలంకారభా
జనరూప్యదీపికాస్తంభపంక్తి
యే పిశాచము దీసె నీ దివ్యగోధామ
భాసితకనక పిప్పలదళంబు
తే॥ అక్కటా యెట్టులోర్చితి వంతిపురము
చొచ్చి దూరాడి భటకోటి జూటమేయ
రాచబిడ్డవుగావొ విక్రమము లేదొ ॥శత్రు॥ 27

సీ॥ పక్షులం విద్రించు పవడంపు లతికలఁ
బొట్టప్రేవులగుంపు చుట్టుకొనఁగఁ
గటకోగ్రఖురవిందకందళంబులఁ బడి
పొడికంద లొండొంటఁ బటములెగయ
సోపానపంక్తివి జొచ్చిల్లు మకరంద
ధారల మెదడు బాంధవమొనర్పఁ
దైర్థికు లిచ్చిన తలనీలములమీఁదఁ .
జింటోతుగడ్డంబు చేరువెట్ట
తే॥ అవ్వపురిమండి యూష్మరక్తాంబుఝురము
ఘమఘమధ్వని దిగువకు దుమికి పాఱ
వారసీకులఁ జెందుట ఖరమె నీకు ॥శ్రు॥ 28

సీ॥ సికాయపొదలు క్రొంజెమటమాగుడు బొంద
కాలంటి వ్రాలిన వ్రాలుఁగాని
గందంపుదరులఁ బల్ గదురవెత్తురు పచ్చి
కోళ్లంటి తూలినఁ దూలుఁగాని
పావనతీర్థముల్పలలఖండపు జిడ్డు
చమురంటి దుమికిన దుముకుఁగాని
మణిశిలామార్గము ల్కృత్తిమ్మ-జంబాల
ఝురులంటి జాఱిన జాఱుఁగాని
తే॥ తీర్థకర్తాటలక్ష్మి రక్షింపలేవె
చెంది రౌతులఁ దిర్మంకొండనెత్త
మెంత గాఱైన మది వసహ్యించుకొనక ॥శ్రు॥ 29

సీ॥ చిల్లపిల్లగఁ బోళ్ల చెండాడువల్లు దం
పుళ్ళు గావించు వంజాళ్లఁ బోలి
ఫల్లు ఫల్లున జిరాజొళ్ళుదుల్లగఁ బర్వ
పొళ్లబొమిడికలు కాళ్లఁద్రుళ్ల

నోళ్ళు పచ్చళ్ళుగా బొళ్ళునఱక్తము
ఱ్వెల్లువగ్గట్ట మీఁగాళ్ళు గోళ్ళు
కీళ్ళు కీళ్ళను గిజిగిజిగాఁగ గ్రొవ్వువఁ
బెల్లగాఁ జొచ్చి జొచ్చిల్లుచుండఁ

తే॥ తెండఁగదరోరి పేరూరిచెఱువుదాఁక
బోడతలలు కురాసాని పుచ్చకాయ
లగుచు బొర్లవ జీర్లఁ బక్రాఁగధార ॥శత్రు॥ 30

సీ॥ ఏదారి నోర్చెద వాదిగర్వేశ్వర
స్వామిని పట్టెమంచంబు లేక
యేజాడ భరియించె దాజన్మసిద్ధమౌ
భోగిని పలువగంబూర లేక
యేభంగినుండెద వింపునింపున కంప
పహిమాంబుధార మజ్జనము లేక
యెట్లు తాళెదు పుట్టినింటి కిందిరనంపి
పైత్యదేహిని లంజపడుచు లేక

తే॥ ఆటపాటలు లేక విద్యములు లేక
భోగములు లేక నన్యాసివోల్కి గోచి
కాఁదపై బొక్కనము తురకలకు విచ్చి ॥శత్రు॥ 31

సీ॥ జయజయధ్వని పూలజడి మింట నుప్పొంగఁ
జాతురంగసమేతజాత యుద్ధ
సన్నద్ధ సౌస్నేహ సన్నాహ్యాలీలక
దానితెక్కి జిరాగుజాని నెక్కి
దే యని తజిమి గద్దించి పెద్దఫిరంగి
కేలఁ ద్రిప్పుచు లయకాలయవన
కాలాంతకుఁడ కాలకాలుఁడై పజితెంచి
త్రెంచెఁ బ్రాణములంచు వందలింపఁ

తే॥ గొండదిగిపాఱఁ బాశ్చాత్యమండలముల
వెంటఁబడి కొట్టి గోరించి విజయలక్ష్మి
నేలుకొనరాదె పగఱ గగ్గోలు గాఁగ ॥శత్రు॥ 32

సీ॥ అలమేలుమంగఁ బెండ్లాడిననాఁడు నీ
కమరత్త మామయిచ్చిన కటారొ
యనుజుండు దండకావనమందు దైత్యునిఁ
జెండు చెండాడి తెచ్చిన కటారొ
భద్రేభయాన లోపాముద్ర కనుగన్న
మునిశిఖామణి యొసంగిన కటారొ
అన్యవర్ణాశితంతన్యమానాఖ్యాతిఁ
దలకొత్తు మొసలివాదపు కటారొ

తే॥ యే కటారి తురుష్కుల కిచ్చితిపుడు
బాకు మొలఁ జెక్కి యిది మంచి బంటుదనమె
యనినమాటకు నిది మానుటౌఘళంబు ॥శత్రు॥ 33

సీ॥ నగరుద్ధవరిఁ జొచ్చి నదిరొమ్ము భృగుమౌని
దట్టించి కాలఁ దన్నినపుడు
తనరథంబునఁ గట్టి మునికోలఁ గొని కొట్టి
దుర్వాసుఁ డుద్ధతిఁ దోలినపుడు
దండకాటవిఁ బదితలల దయ్యపుఱేఁడు
పల్లకీ లెత్తుక వెళ్ళినపుడు
వారితనూజుఁ డుద్వేలబాణాహతిఁ
జిగురుబొట్టనవ్రేలఁ జిమ్మినపుడు

తే॥ మిన్నకుండెద విటువంటి మేధకుఁడవు
బలులు బొమ్మలు దోఁచిన మొలకటారి
రెమ్మకొని పోయినను నెదిరింపఁగలవె ॥శత్రు॥ 34

సీ॥ దంష్ట్రిపై మొనపంట దంటరక్కసిగుండె
సజ్జగాఁ గొఱికిన నాటిదురుసు
నరసింహమూర్తివై కెరలి ఘోరున దైత్యు
నఱరాఁ ద్రుంచిననాఁటి చుఱుకు
గండగొడ్డంట నుద్దండభూభృత్కాంత
నాశముల్చేసిననాఁటి చలము
దశకంఠముఖయాతుధానవంశము నామ
నష్టంబు చేసిననాఁటి కోప

తే॥ మెక్కడికిఁ బోయె నేఁడు నీ, కేలయింత
శాంతివహియించినాఁడ వో స్వామి చటుల
ఖాసతతిమీఁదఁ జూపవుగాకదాక ॥శత్రు॥ 35

సీ॥ బోసేతుగావిలే భుగభుగాయిత సౌర
భోదార చారు దధ్యోదనములు
జుఱ్ఱుదుగావిలే సొబగు గంబుర కావు
లీను చక్కెర చల్వపానకములు
భక్షింతుగావిలే బహువిధాపూపోప
శోభితంబగు పాయసోత్తమములు
తిందువుగావిలే శేవియల్ జొబ్బిల్ల
సొగసు టుక్కెర వెన్న జున్నగములు

తే॥ ఎటులు నీతిండికిఁక సముద్భటవిహారు
లగుచు దయ్యాల వంటి వెయ్యాఱు రౌతు
లంటి నీగుడిఁజొచ్చి చూఱాడునాఁడు ॥శత్రు॥ 36

సీ॥ ఘోరవీరక్షత్రకుల వినాశకుఁడగు
భార్గవుండతఁడేల బబ్బరించె
గబ్బికోటికటారికాఁ డగునాదిమ
ప్రత్యరోముండేల బల్లిగ్రుంకె

యమరతత్త్వమ గొట్టినట్టి పీఠకవాటు
పట్టభద్రుఁడివి కేం భయము దోఁచె
వాకిట దయ్యాలవలెఁ గాచికొని యున్న
జయవిజయుల కేల కార్యమొదవె

తే॥ వక్రవృత్తిని గోపురద్వారకవాట
హాటకము లొల్చు యవనసంఘాటకముల
యిదుల చర్మములొల్చుక చదువరాదె ॥ శత్రు ॥ 37

సీ॥ గోరిలె కాని బృందారణ్యపీఠుల
దేవపూజార్థితై ర్థికులు లేరు
దాకిపారాతుందలే కాని మతముల
విజలకమండలుచ్ఛటలు లేవు
పీఠభాషలె కాని యాచార్యగృహముల
సమధిక గ్రంథపాఠములు లేవు
వింతహోదాపకిలింతలే కాని దే
వళముల నిత్యోత్సవములు లేవు

తే॥ గా సముత్కటగర్వాంధకారపటువ
కాజిరొతులు బందతుంతములు సేయఁ
గాంచైతివి ఏ కేల సాహసంబు ॥ శత్రు ॥ 38

సీ॥ హోఁతాళ్లమణుపు దుమ్ముల ధూళిగా కశా
రట్టహోట్టాణము లెక్కుట్టినపుడు
చందనద్రుమశిఖాంచలములో గోమాంస
ఖండచర్మము లెండఁగట్టినపుడు
నవనవరాహపుష్కరిణిలో గవులకం
పరరంగ మిసిమిలాల్గడుగునపుడు
పై ఖానములయిండ్లవాకిండ్లఁజిక్కన
చ్చిన మాజవండువుల్ సేయునపుడు

తే॥ మలసి కలియుగలక్ష్మమ్మలకు దాఁగ
కాటికాగ్రహముకుఁ జేయి సాచునపుడు
కావి కనిపించుకో నీతిగాదు నీకు ॥శ్రతు॥ 39

సీ॥ మొనసి గుబ్బము పల్లమును రౌతుతోఁగూడ
వ్రేటాబు తునియగా వ్రేయరాదొ
కినిసి నేజాతుపాకీలకోరికేదె
ములు చక్కఁపడఁగాను మొత్తరాదొ
డాసి బొందళముఖండాపిరంగిజోడు
దొనలు తుత్తుమురుగాఁ దునుమరాదొ
రేసి బాణావంకిణీపిలెపాగము
స్త్రీదులు చక్కఁగాఁ జెండరాదొ

తే॥ కొండచేసెద వేల యాకోఁదగుండె
తురకదగిడీలఁ జంపుట యరుదె నీకు
రాక్షసాంతకబిరుద ధారాళధృతికి ॥శ్రతు॥ 40

సీ॥ ఆస్తిక్యబుద్ధి నధ్యాహరించితి దేను
కౌద్ధత్యఖండనయోద్ధవనుచు
విశ్వసించితి మహావీరధీరమ్మన్య
చైద్యభేదనకళాశాలి వనుచు
నెనరుంచితివి దశాననధురంధరపలాం
ధఃకంతలుంఠనోద్భటుఁడ వనుచు
మనను విల్చితి ఘోరమారీచమాయావి
మాయావిదారణోన్మాని వనుచు

తే॥ బిరుదు లటు పెట్టి కోమటిపిటికి వగుచు
మొలకటా రిచ్చి తురకలఁ గనియవయితి
బంటు గావేవిమును గత్తిఁబట్టనేల ॥శ్రతు॥ 41

సీ॥ గాముచందవు నజ్జ గర్దమువానికా
దక్కెవి కర్ణాటచంద్రవదన
మకరికోఱలనోటిమార్జాలముఖునకా
రాచిల్కపల్కుల రాజకన్య
ఘోరదృష్టులఁ బిడుగులు రాల్చువానికా
గబ్బికోమటిగబ్బిగుబ్బలాఁడి
ప్రళయాగ్నిరీతి మంటలఁగ్రక్కువానికా
పచ్చిబంగరువంటి బలిజెకులజ
తే॥ చెండి చెఱవట్టినపు డేమిచెప్ప వతులు
పడినపాటులు గుక్కెలుపడవు రోఁత
గాదె యీవార్త మీ సముఖమునఁ బలుక ॥శత్రు॥ 42

సీ॥ సాధుబాధాకరుల్ చండాలబీజముల్
చండకోపనులు పిశాచముఖులు
బ్రాహ్మణద్రోహులు పతితు లన్యధనాప
హారులు మద్యపానాభిరతులు
గార్దభసన్నిభోత్కంఠులు కర్ణక
ఠోరహుంకారభాషారభటులు
బూచిగడ్డంబుల బోడలు గంచుక
గ్రంథులు విడువని కష్టఫణులు
తే॥ తురక లటువంటి దుర్మదాంధులకు మెచ్చి
యిత్తివో వెఱచి త్తివో వస్తువెల్ల
దెలియ నానతియిమ్ము సందియముదీఱ ॥శత్రు॥ 43

సీ॥ వద్దయ్య రత్నాలపెద్దకిరీటంబు
ముదుకుగుళ్లాయి పెట్టుదువుగాని
యేలయ్య మొసలివాలాభవాపోగులు
నొకపాటితమ్మట లుంతుగాని

మానవయ్య యనర్ఘమౌక్తికహారముల్
వనమాలపేరులు పైతుగాని
తగదయ్య చికిలివిద్దాకుందనపు దట్టి
గోఁచిగోనము చేసికొందుగాని

తే॥ చేటెఱుంగని కూనపై నీటుపెట్టి
దేమిటికి సొమ్ముగల్గిన నెమ్మిసేయ
రాదె మీఁదటఁ దురతలు గ్రమ్ముకొనఁగ ॥శత్రు॥ 44

సీ॥ డాలైన మణికిరీటము పెట్టుకొంటివి
బిరుదుగల్గిన దొరబిడ్డవలెనె
మేలైన సింగాణిఁ గేలఁ బూనితివి లో
కములోన దొడ్డ విల్కానివలెనె
తళుకైన వజ్రాంగి ధరియించుకొంటివి
ధీరతగల దునేదారివలెనె
మురువుగా నొక బాకు మొలఁజెక్కుకొంటివి
ఘనతకెక్కిన పోటుగానివలెనె

తే॥ యింపు మీఱంగ సొగసు వహించినాఁడ
గిల్లుకొన్నను లేదు నీవల్ల యింత
కూరధర్మంబు నీపనఁ జూచినాను ॥శత్రు॥ 45

సీ॥ మలలపై పెద్దహోబళము సింగారెడ్డి
మంగళగిరికోట మలయరెడ్డి
పొలుపొందు మారకాపురము చెన్నారెడ్డి
రంజిల్లు నుదయాద్రి రామిరెడ్డి
వెలయు తిర్వాకూరు వీరరాఘవరెడ్డి
వన్నెవాసుల కంచివరదరెడ్డి
నీటు కెక్కిన గండికోట మాధవరెడ్డి
తగు తాడిపత్రి చింతాలరెడ్డి

తే॥ వేయు కాఁపుదనంబు చూచినను నీకుఁ
గోర్కి పుట్టెనె దిరుమలకొండరెడ్డి
మగతనము మాని కాఁపైన నగవుగాదె ॥ శ్రీ ॥ 46

సీ॥ వలువను మోఁకను బిగ్గంబు మునికోల
కాఁడియు మోఁడియుఁ గట్టుఁగలప
యేమియు లేక యే రెద్దు గల్గిన కాళ
హస్తీశునకు నెక్కుడైన యట్టి
పసిగాఁపు నందు నబాబుచే రెడ్డిత
నానకు విడెమందినావు నీవు
బలభద్రమూర్తివై హలము పూనినమాత్ర
పై రెట్లు పండున పన్ను వెట్టి
తే॥ కున్నఁ బోనీరు తురకలు విన్నఁ బట్టి
కట్టివేసేరు చాలించు కాఁపుదనము
కటికి బంట్రౌతు కిది యపఖ్యాతిగాదె ॥ శ్రీ ॥ 47

సీ॥ ఏకా మ్రనాథుండు లోకభీకరమైన
హాలాహలము గ్రోలిసోలినాఁడు
కాళహస్తీశుండు కప్పెరఁగొని భిక్ష
మెత్తుకో నింటింట కేఁగినాఁడు
అల చిదంబరుఁడు దిగంబరవేషము
పూని యదృశ్యమై పోయినాఁడు
భ్రమరాంబికాభర్త భస్మమురున బుల్కి
పంచబంగాళమై పాఱినాఁడు
తే॥ వీరు నీకూర్మిభటులైన వీరవరులు
కొఁపుదప్పిరి నీవును పోవలేవు
చిన్న కెవ్వార లిఁక మొనవేయువారు ॥ శ్రీ ॥ 48

సీ॥ మామిడిక్రింది సోమరిపోతు శ్రీభాష్య
కారుల కేల మస్కృయల గొడవ
అలమేలుమంగసొమ్ముల పెట్టియలుకాచు
కావియుండు చేబాలు హనుమనికిని
శీవిని బంకమంటివి విధుల్పవరించి
తిరుగ్గాటికరిగెను గురువవంచి
చెంచుమిటారితోఁ బంచబాణక్రీడ
తేలఁగుచున్నాఁడు నృసింహమూర్తి
తే॥ నీకు నిట కోప మింతయు లేకపోయె
బోయెఁగా కేమి తొండమాన్ప్రభుపాలుఁ
దున్న నంతకుఁ దురకల మన్నిగొనఁదె ॥శ్రు॥ 49

సీ॥ ఆలవట్టంబు లాందోళికల్ దోలిక
గొడుగులు పడగ లెక్కడికిఁబోయె
బంగారుభేరి యేపాపాత్ముఁడు హరించె
నచ్యుతకృష్ణరామందొనంగు
రత్నహారమ్ము పోనాదింక మావుల
మలకుఁ దోలించుము మట్టుపెట్టి
పిండిగొట్టెడురోదలుండి గల్వదిలము
కొప్పెర శోధింపఁగూడదిపుడు
తే॥ తాళ్లకాలువ దాఁటి పొంగళ్లతైల
నిలిచి తురకలదండు నిర్నిద్రమగుచుఁ
గొండగుహలు ప్రతిధ్వని గ్రుమ్మరింప ॥శ్రు॥ 50

సీ॥ కలఁగి మున్నీటిలోపల మడివడితివో
నజ్జు వజ్జైతివో నగముక్రింద
విలుకుపట్టెనో మహీతలభారమున మెద
పుల్లపిల్లితో దైత్యు గోళ్లఁజించి

కాలిచేరులు గొంటివో లోకముల్గ్రొచ్చి
మరులు పుట్టించెనో మాతృహత్య
యాలికై వగచి పైత్యము తల కెక్కెనో
మద్యపానమున మైమఱచినావొ
తే॥ మామవలెఁ బిక్కవేమయ్య మావునెక్కి
దాడిచని మొత్తరాదె ప్రోద్దామభీమ
యవనభటకోటి దక్కఁజాలైన దనుక ॥శత్రు॥ 51

సీ॥ కటకేంద్రుకూఁతురి కౌఁగిటిలోఁ జిక్కెఁ
తెల్లపిల్లస్వామిచేతఁగాదు
కృష్ణమాచార్యసంకీర్తనంబులఁ జొక్కె
సింహాద్రియప్పయచేతఁగాదు
కవ్వంపుఁగొండసంఘర్షణోద్ధతి దక్కె
శ్రీకూర్మనాథుని చేతఁగాదు
సాంఖ్యతొండవిఠాలజడికెంతయును స్రుక్కెఁ
జెన్నకుర్లేశునిచేతఁగాదు
తే॥ పవనజవన విరాఘాటయవనపోట
హరణజయధాటి మీచేత నౌనె మేటి
వొదు వొకసన్న జూడు మేలా పరాకు ॥శత్రు॥ 52

సీ॥ పాపవినాశంబు పంకసంకర మయ్యె
నాకాశగంగ మిన్నంటికొనియె
తొక్కఁజొచ్చె భుజంగపుంగవుతీర్థంబు
తుంబురుకోనతీర్థంబు గలఁగె
గాలవతీర్థంబు కీలాలములు గ్రక్కెఁ
జక్రతీర్థము కొండచఱివి దుమికె
పాండవతీర్థంబు భంగసంగతమయ్యెఁ
గోగర్భతీర్థంబు కుంటువడియె

తే॥ గడమ తీర్థంబు లెల్లను గంగ నిపుడు
తురకవరకలు స్వామిపుష్కరిణిఁ ద్రచ్చి
ములగడుగువేళ నీకు రోషంబు లేదె ॥ కత్రు ॥ 53

సీ॥ ఎంబి నల్లాశబ్దములు పఠింపఁగ లేరు
చెవిపట్టుగ సలాము చేయలేరు
కంఖాణకోటికిఁ గవణ మెత్తఁగలేరు
మొనసి తీరామూట మోవలేరు
కమ్మవిరంగికాగంధ మానగలేరు
పరవధూటుల బాధపఱుపలేరు
కడు వనహ్యంతమైన గంజాయి దినలేరు
హాలారసంబు విట్టానలేరు

తే॥ ఎట్లు తురకలఁ గొల్చి సహింప నేర్తు
రాంధ్రదేశాధిపతులు నీయంత రసిక
శేఖరువిఁ గొల్చువారి రక్షింప వందె ॥ కత్రు ॥ 54

సీ॥ నేలటూరిగ్రామవిర్ఘాతపాతంబు
శాళ్లపాకాబ్ధిమంథానధరము
మన్నారిపవవధు కృష్ణగాంతకతుండ
మాటుకూరి హలాహలోగ్రమూర్తి
ఓరముపాటి కంఠీరవశరభంబు
పెమటాలపేఁట కృపీటజాత
కందంబు కోడూరి కందశకోలంబు
మన్నెటిగంధసామజమృగేంద్ర

తే॥ మగుచుఁ గురుపయి మామిడూ రాక్రమించి
.... .... .... .... .... .... .... .... ....
.... .... .... .... .... .... .... .... ॥ కత్రు ॥ 55

సీ॥ సైంహికేయువిక్రొన్త్వ్య చపులావినందువఁ
గడు పకీర్తము చెంది కదలలేదొ
రావణి దళిమి పాపము గట్టుకొంటిఁగా
మొక్కలం బవి వెక్కముందు దెలదొ
బాణాసురసహస్రబాహుదండ శ్రేణిఁ
తెంచి మొక్కలుపోయి సిగ్గుపడెనొ
గజరాజప్రాణరక్షణము చేసినయట్టి
యాత్రపాటునఁ గంప మలమికొనెనొ

తే॥ కాక రాకాసిమి త్రిచక్రము తురష్క
చక్రము హరించు ఁడెహెచ్చు స్వామి కేల
పూవినప్పుడె కరకరి పూవవలదె ॥శ్రీ॥ 56

సీ॥ చెనపి పౌరుష మేమిసేతురో యని దిన్ప
మొలవేల్పు సాధ్వసమ్మున మువింగెఁ
దమఁ బెకలింతురోయని మడికాను గు
బ్బలిగాన దక్షిణాచలము జడిసెఁ
జెఱవట్టుకొనఁ దలంతురొ యంచుఁ గనకాద్రి
దుర్గామహాదేవి తొట్రుపడియెఁ
గంకణములఁగత్తుకం పోర్వరాదంచు
ఘూర్ణిల్లుచుండెను గుజ్జువేల్పు

తే॥ గోలకొండతురుష్కులు కాళహస్తి
నాక్రమించినకతి మగ్రునంతవాఁడు
వాకిటను గోడపెట్టుక వణఁకెనేమొ ॥శ్రీ॥ 57

సీ॥ తొట్టిముచ్చులకుఁ గేల్మోగిచిరి బ్రాహ్మణు
లర్చావతారంబు లదవిఁ గలపెఁ
దగువషట్ స్వాహాస్వధాశబ్దములు దుల్లె
మంత్రతంత్రముల సామర్థ్య ముడిగె

సకలవర్ణాశ్రమాచారము ల్వెడిపోయె
మగనాండ్రఁ దురకలదిగుళు లడఁచె
గుళ్ళంపుగత్తుల ఘూర్ణిల్లెఁ జెఱువులు
గుగ్గిళ్ళకంపున గుళ్లుపగిలె
తే॥ గాఢ రూఢసంరంభణోత్కంఠ దళిత
పశ్చిమద్వారులై గంటెభాగవతులు
పగిలి పాఱఁగఁ జొచ్చిరి పలుదెసలకు ॥ శత్రు ॥ 58

సీ॥ అలమేలుమంగతో జలకేళి సవరింప
క్షీరాంబునిధికి వేంచేసినావా
పొలవక వర్ధికాసుల దండుకొను తలం
పున గోలకొండకుఁ బోయినావా
పద్మసంజాతహృత్పద్మగంధముల మ
త్తిలి తేఁటివందాన సొలసినావా
మొనతొమ్మ గాఁడి పీపునవెళ్లఁ బుడమి పె
న్మత్కుణపాలిండ్లఁ జిక్కినావా
తే॥ కాక భువనైకవీరపుంగవుఁడ వయ్యు
విట్లుపేక్షింతురే జగదేకభయద
ముష్కరతురుష్కదుష్టసమూహములను ॥ శత్రు ॥ 59

సీ॥ కుంభకర్ణాది రక్షోభటావళులఁ జెం
డాడిన బలిమి యెం దణఁగిపోయె
మాల్యవన్మాలిసుమాల్యాదిదైత్యులఁ
దూలించుబలిమి యేమూల కరిగె
శకటతృణావర్త బకధేనుకాదులఁ
దీరినశౌర్య మే యూరి కుఱికె
మధుకైటభాది దుర్మార్గవర్తులతల
ల్గొట్టిన ధాక యే గొంది డాంగె

తే॥ నేఁడుగా కిఁక నెన్నఁడు నీ ప్రచండ
ఖండనోద్దండదోర్దండపాటవంబు
చెండవద్దా తురుష్కులకండ లురల ॥శత్రు॥ 60

సీ॥ అంబుధిదరి సైకతంబున గ్రుంకిపో
యెను సేతుబంధరామేశ్వరుండు
కడు ఫలాహారియై జడ లల్లుకొని తపో
వృత్తిఁ గైకొనె జంబుకేశ్వరుండు
భస్మాసురోద్దండపటుబాహుశక్తిక
దృశ్యుఁడయ్యెఁ జిదంబరేశ్వరుండు
భీకరాటవులలో నేకాంతవృత్తితో
నడఁగియుండెను మల్లికార్జునుండు

తే॥ మధురచొక్కయ్య భోగము ల్మరగినాఁడు
రంగనాథుండు నిద్రించె రాత్రిపవలు
కొండ దిగి రావు తురకలఁ జెండలేపె ॥శత్రు॥ 61

సీ॥ బలువిడి బిడ్డలఁ బాఱవైచినవారు
మగలను నెడబాసి పొగులువారు
పొదలు కొప్పులు వీడి పొదలుదూఱెడివారు
తొడవులు వడిపోయి యడలువారు
త్రొక్కఁ ద్రొక్కుళ్ళ దుందుడుకు చెందినవారు
దిక్కు మొగంబయి తెరలువారు
చట్టాలఁ గానక కొట్టుమిట్టాడువా
రద్రిగహ్వరముల కరుగువారు

తే॥ వగచుఁ దౌరుష్కదాటి ఘోట్టారభటికి
వలసవెళ్ళిరి యతిమానవతులు మొదల
వినఁగదే యాఁడుమొఱ విన్నపమఁడ నీవు ॥శత్రు॥ 62

సీ॥ గగనాంబుజం బయ్యె నగరవియెడు పేరు
బా దనునామంబు వార్త కెక్కె
గొట్రాలు చూలయ్యెఁ గోవెలపేరు మ
సీ దనుపల్కు ప్రసిద్ధమయ్యె
లంకెమందయ్యెఁ గేళాకూళిపేరు తు
ఖ్ఖా ననుమాట విఖ్యాత మయ్యెఁ
గుందేటికొమ్మయ్యెఁ గుఱ్ఱముపేరు ఘో
డా యనుసంజ్ఞ వాలాయమయ్యె
తే॥ ఆంధ్రభూమి తురకలమయ మయిన యట్టి
కారణంబువ దేవరవార లిపుడు
వింటిరో లేదొ వీనులవిందుగాఁగ ॥ శ్రీ ॥ 63

సీ॥ అటగరామురజతరాభీలఖరశీకా
మసృణ రక్తపుఁబెల్లమంటఁ జొరలి
భీకరకువలయాపీడోగ్ర భద్రదం
తావళం బనెడు గోతాము ద్రొవ్వి
చాణూరముష్టికాశ్చర్య కృద్దీర్ఘ వి
ఘాతమస్తకపు సంగడము లెత్తి
రాణించు పెక్కువిన్నాణము ల్మెఱయు జాం
బవ దుత్కటంపు గంబానఁ బెనఁగి
తే॥ కలహ మెచ్చోటఁ గలదంచు గావె వేపి
కావి పమాయించు జగజెట్టి వనఁగఁ బరగు
నీవు ప్రతిమల్లుర హరించు టేమిదొడ్డు ॥ శ్రీ ॥ 64

సీ॥ పల్లికొండస్వామి పద్మనాభుండు య
థోక్తకారియుఁ దిర్వళూరి వీర
రాఘవదేవుఁడు రంగనాథుఁడు వట
పత్త్రిశాయియు శార్ఙ్గపాణి మొదలు

గాఁగఁ దేవళ్ల కనుగూర్కి మీయన్న
తిల్లగోవిందుని తెఱఁగుఁజూచి
రాముని నవళించి రేమని తెల్పుదు
ఖండనమ్మున తుల్కి పండఁబడిన
తే॥ కపటనిద్రామతవులచేఁ గార్యమగునె
వారికొండాట చాలించి వచ్చివాఁడ
దాడివె తురుష్కుల దండుమీఁద ॥ శ్రీ ॥ ౬౫

సీ॥ కర్తారుమంత్రసంగతి నెట్లు పఠియింతు
గాయత్రి గగ్గులకాఁడు చేసి
మకిలికుళ్లాలనేమకము నెట్లు ధరింతు
బాజనోటికి వక్కబ్రద్దలేక
యకట లలాటశూన్యము పాప మెట్లుమా
వగ నేర్తు మదుటను నామమిడక
విను జగజ్జనకుని వినుతిసేయుటమాని
పెనుగొండబాబు నేమని భజింతు
తే॥ నేమిరా నామొఱాలింప వించుకైన
రాతికైనను దయరాదె రామరామ
యెంత దయలేని తండ్రివి కృష్ణకృష్ణ ॥ శ్రీ ॥ ౬౬

సీ॥ ఓర్తువా దేవుల కులికి గొంతులుగోయ
నావులఁ గాచినయయ్యవీవు
తాళుదువా వధూత్కారములఁ జెఱవట్ట
ద్రౌపదిఁ గాచినతండ్రి వీవు
సైతువా బ్రాహ్మణజనుల నిర్బంధింప
విప్రులఁగాచిన విభుఁడ వీవు
ధరియింతువా గ్రామదైవాల ఖండింప
సురలఁ గాచినదయాపరుఁడ వీవు

తే॥ అకటప్రత్యక్షసిద్ధాంతులై యశాస్త్ర
కలన వర్తించుతురకలఁ గెలువరాదె
నీవు శాస్త్రపరిజ్ఞాననిపుణమతివి ॥ శత్రు ॥ 67

సీ॥ అద్ధిలో మిట్టమీనై పుటం బెగసిన
గట్టుక్రిందటఁ జలపట్టియున్న
ఘర్షరించుచు వాఁడికోఱలు నూఱిన
నిప్పులు గ్రక్కుచు నుప్పతిలిన
విష్ఠతో మింటికి నేలకుఁ బెరిగినఁ
జలమూని ప్రజ్ఞలు పలుకుకొనిన
గొప్పవిల్లెక్కుడుగొని విజృంభించినఁ
జిచ్చైనఁగొని ధాకఁదుచ్చుకొనినఁ
తే॥ జికిలివాలమ్ముగతి నెదల్చింతు ననినఁ
గలుగుదురె నీటు గుఱ్ఱపుఁగలికిరౌతు
లైన వెఱతురుగాని పఠానిరటులు ॥ శత్రు ॥ 68

సీ॥ కామాక్షిముక్కు చెక్కలువోయె నవి సిద్ధ
లింగఁడు విడిచెఁ గళేబరంబు
కావేటిరంగఁడు కడపవెళ్లఁ దనంత
పద్మనాభుఁడు పరిభ్రమణ మందె
అష్టమహాసిద్ధు లడవులపాలైరి
చెన్నకేశస్వామి పెన్నఁగ్రుంకెఁ
గుక్కతేజిదువాళిఁగాని భైరవుఁడు పాఱె
గొండగోపాలుఁడు గుహలఁ దూఱె
తే॥ సిద్ధవటము తురుష్కులు చెందునప్పు
డొంటిమిట్టరఘూద్వహుఁ డొకఁడు నిలిచె
రాచపొల్లెలగల్లు ధరాతలమున ॥ శత్రు ॥ 69

సీ॥ యవనాధమునకు మున్నాటిలో వెన్నిచ్చి
పఱపెత్తె రాజగోపాలమూర్తి
దొడ్డమాణిక్యంబు పోవునో యని కంచి
వరదప్ప భయమున వణఁకసాఁగెఁ
జిఱుతకూఁకటివాఁడు చెంగల్వరాయఁడు
ఘటికాచలస్వామి గట్టుదిగఁడు
భూమిక్రిందట నీగె శ్రీముష్ణదేవుఁడు
తిరుకోవలూరయ్య విఱిగిపోయెఁ

తే॥ జండవిజయాపురీమహోద్దండమనుజ
రాక్షసబలంబు దాక్షిణాత్యక్షితిందర్పి
భూమి బుక్కలంబుగ మ్రింగఁ బూనినపుడు ॥శత్రు॥ 70

సీ॥ కపిలేశ్వరుం డేల కరకరి చూపఁడో
మనకలు గానఁబోలు నొసలికన్ను
గోపాలుఁడేల పైకొని విజృంభింపఁడో
సుడివడెఁగాఁబోలుఁ జుట్టుఁగత్తి
రఘువీరుఁడేల విక్రమశక్తిఁ జూపఁడో
పిడితప్పెఁ గాఁబోలుఁ బెద్దవిల్లు
సంజీవపతి యేల శౌర్యంబు నెఱపఁడో
ముడసి పోవఁగఁబోలు మొసలితోఁక

తే॥ విఘ్నరోధవిరామాటవిరుపమాన
విప్రహాయథవద్భుతోన్నిద్రధాటి
పాటిలేదయ్యెనె తురుష్కకోటి గనయ ॥శత్రు॥ 71

సీ॥ వృషభాచలఖ్యాతి విలసిల్లు నీకొండ
పరిపంథితృణములఁ దాపుకొనదె
గరుడాచలస్ఫూర్తి గనుపట్టు నీకొండ
యరిభుజంగముల బిట్టడఁచుకొనదె

శేషశైలవిరూఢిఁ జెలువొందు నీకొంద
విజయవిశేషము ల్వేఱరు టరుదె
యంజనగిరిలీల హవణించు నీకొంద
విమతులప్రాణముల్ గమిచికొనదె
తే॥ యిట్టు బలుకొండ దుర్గమై యెనగుచుండ
చండతౌరుష్కమండలిఁ జెందరాదె
యెంతమాత్రము నీధాటి కెదురుగలదె ॥ శత్రు ॥ 72

సీ॥ మంథానశైలవిర్మథ్యమానాబ్ధి వి
ర్ఘోషసంరంభంబుఁ గుంటుపఱిచి
ప్రళయవేలావివిర్భరధరాచకిత ది
గ్గజబృంహితములఁ జికాకుపఱిచి
యమృతాపహరణసంభ్రమగరుత్మద్గరు
ఝ్ఝంక్రియాహుంకృతుల్ చౌకపఱిచి
జాలంధరేశభంజనకంఠ బిలగిల
ద్ధీంకారకలనంబు గ్రిందుపఱిచి
తే॥ వఱలు భవదీయముఖగంధవాహపూర్య
మాణదరగర్భదళన బంభంవినాద
గరిమ తురకల గుండెలు గలఁచు టరుదె ॥ శత్రు ॥ 73

సీ॥ పానకం బానసేపట్టె మా మంగళ
గిరి సామి కూఱటతెఱపిలేదు
లచ్చితోఁ దచ్చన ముచ్చటాడనె పట్టెఁ
దఱిగా దహోబలాధ్యక్షహరికి
మీఱి ప్రసాదంబు లారగింపనె పట్టె
నూహ చాలదు పురుషోత్తమునకు
నాత్మయోగానందుఁడగుచునుండనె పట్టె
ధర్మపురీగుహాస్థానపతికి

తే॥ వారు మణ్ణాతిఁ జేసికొన్నారు మున్నె
తురకదేశాన దాక్షిణాత్యుఁడవు గాన
వొంటిగాఁడవు నీ వెట్టు లోర్వఁగలవు ॥ శ్రీ ॥ 74

సీ॥ క్రాంతిఁ జెందితివేమొ చక్రతీర్థాది క
        ల్లోలినీజలకేళిఁ దేలియాడి
యలసితి వేమొ యనంతయాళ్వార్ల స
        మ్యక్త్వటాకమునకు మట్టిమోసి
యోపలేవైతివేమో మహాబ్రహ్మోత్స
        వారామసీమావిహారవృత్తి
శ్రమముఁ జెందితివేమొ జనుల సంక్రాంతంబు
        గరుడగంబము చెంత వరములిచ్చి
తే॥ కాక లేకున్నఁ దిరుపతిదాఁక దాక
చూపి దాదిను మైత్ర్యంబుఁ జూచి మేచి
యెదురు నడవక యుండు వె యింత తడవు ॥ శ్రీ ॥ 75

సీ॥ కావలిగ్రామ నిర్ఘాతపాతమ్ము గం
        డవరావనీరుట్కా ధారధార
కోవూరితృణకణదావపావక కేళి
        దువ్వూరిమశకోగ్రధూమరేఖ
నెల్లూరుమదవదనేక పోద్భటసింహ
        పాలూరుపట్టనప్రళయవార్త
పెళ్లకూరిం దాఖిలంవాత్రికోటి
        రావూరిహరిణాంకరాహుదంష్ట్ర
తే॥ యై ప్రతిగ్రామున కభివ్యాప్తిఁజెంది
భూతసంతతియయావనోద్భూతధాటి
ఘోటికోద్ధూతధూళి దిక్కోటిఁబొదివె ॥ శ్రీ ॥ 76

సీ॥ అరిసిహంమాళాలు అయ్యెఁగా వివిధపు
ణ్యాగణ్యదివ్యదేవాలయములు
లక్కరీకరిఘటాలావంబు లయ్యెఁగా
మావితకేళికోద్యానతరులు
సరదారువిశ్రమస్థానంబు లయ్యెఁగా
సద్ద్విజశ్రేణిపూజాగృహములు
కాసరీమూత్రసంకలితంబు లయ్యెఁగా
యతిపవిత్రాంబుపద్మాకరములు
తే॥ కటకటా యెట్లు లోర్చు నుత్కటకఠోర
వీరసురధాణయుద్ధోగ్రారభట్య
పాకధాటికి నెల్లూరిపట్టనంబు ॥ శ్రతు ॥ 77

సీ॥ తరలాక్షివిరుదంబె తాటింపు గాదుగా
పడదీసికొను జేరుబందువాటు
సకియసిబ్బెపుగుబ్బచనుపోటు గాదుగా
గొప్ప నేజాగుబ్బకుప్పెపోటు
వలకారిగుమ్మచెక్కిలినొక్కు గాదుగా
జిఱకొట్టుగుల్లాపుతెఱటువ్రేటు
మొలకముద్దియపంటి మొనగంటి గాదుగా
మాఱుబానగరీబునోరుకాటు
తే॥ కటకటా యెట్లు ధరియింపఁగాఁ దరంబు
మెఱయు కర్ణాటరసికశేఖరుల కింక
నేగివచ్చిన నీవు రక్షింపకున్న ॥ శ్రతు ॥ 78

సీ॥ కోలాహలంబుగాఁ కొండఁజుట్టుక విన్ను
దుద్ధితే నీమొనలద్దుపడునె
హరుముత్తుగా వచ్చి కెరలి నీ చేకత్తి
తీసికొన్నను నీకు దిక్కుగలదె

నెగడి యుద్ఘాటించి నీసొమ్ము దోఁచుకోఁ
జేరితే నినుఁగాచువారు గలరె
ధాటితో గుడిఁ జొచ్చి దాసి సీ విం మెల్లఁ
జెక్కితే నీమొఱ యెక్కఁగలదె

తే॥ యయ్యయో స్వామి దాక్షిణాత్యార్తజనము
నీకటాక్షంబు లేకున్న నిర్వహింప
గలదె నానాటి మ్లేచ్ఛబాధలకు నోర్చి ॥శ్రీ॥ 79

సీ॥ రేపల్లెలోఁ జాల రేవగల్ వెన్నలు
దొంగిలి మ్రింగిన దుండగంబు
మగనాండ్రనఁ గొల్లమగువలసిగ్గులు
కొల్లలాడినయట్టి కోడిగంబు
చనుఁబ్రాలఁద్రావఁ గానఁ జన్నీయ వచ్చిన
పూతనఁ జంపిన పాతకంబు
నన్నచే ముసలిగా యవక నాఁగటికొయ్య
మోవఁజేసిన కండకావరంబు

తే॥ మఱపినాఁడనే నీతొంటిమర్మ మెల్ల
నేకి కాఁకుల కిచ్చెదఁ గాక యేల
మోపనిత్తును తురకల మొత్తకున్న ॥శ్రీ॥ 80

సీ॥ దశమి యేకాదశి ద్వాదశుల్ వడిపోయెఁ
గడు రజాపంచముల్ ఘనతకెక్కె
విష్ణుశివస్థాన విభవముల్ చెడిపోయె
బాబయ్య కానుకల్ ప్రబల మాయె
శమసీయగురుపీఠకంబు లుత్పాటించె
పీరుఁ ఫకీర్లుఁ బ్రజ్ఞలినుమడించె
వేదశాస్త్రాది సద్విద్యలు కఱవయ్యె
మహిమల్లశాస్త్రముల్మహిమ హెచ్చె

తే॥ నకట కలికాలకల్మషహరవిశేష
శేషశయనేంద్ర వందిత శేషభాష
తురకలకు నిచ్చితివా నీదు దోర్బలంబు ॥శత్రు॥ 81

సీ॥ త్రుప్పువట్టెనొ మహాద్భుతభీకరగ్రాహ
కంఠలుంఠనచక్రకఠినధార
చికిలిపోయెనొ పూర్వదేవ జీవవినాశ
ఖండనోద్ధత గదాదండపటిమ
దారిదప్పెనొ మహోదారకైటభమూర్ధ
దళనవిఖ్యాతనందకకృపాణి
పేఁటెత్తెనో నిశాఘాటదుర్మార్గభే
దనశార్ఙ్గపటుధనుర్హస్తకంబు

తే॥ కొట్టి గోరించరాదె రక్షోభటాళి
కరణి దండెత్తు రణదశకానుదశము
చక్కుచక్కులు గాఁగఁ దత్సాధనములు ॥శత్రు॥ 82

సీ॥ అంబుచరక్రోడహరికుబ్జరామత్ర
యాంగజజిత్తురంగాధిరోహ
కాకృతు ల్గలనీవు లోఁకచే వీపుచేఁ
బంటిచే గోటిచేఁ బదముచేఁ గు
ఠారంబుచేఁ బ్రకాండంబుచే హలముచేఁ
బరిరంభణముచేఁ గృపాణిచేత
చిమ్మి మొత్తి దళించి చించి త్రుంగఁగఁద్రొక్కి
చెక్కి తూఁటిడి దున్ని నొక్కి వ్రేసి

తే॥ కోవు రవి యార్పుతున్న గగ్గోలుగాఁగ
కొండ పెకలింపక పురంబు కొల్లగొనక
చిమ్ము గెలువకపోదురే నెఱ వజీర్లు ॥శత్రు॥ 83

సీ॥ చెందపాఁగిరిగదా శ్రీవైష్ణవులఁ బట్టి
పిల్లవట్టువజట్లు ముట్టవేసి
మొత్తపాఁగిరిగదా మూలికినాటయ్యల
పిట్టలమీఁదనే కట్టలెత్తి
కొట్టపాఁగిరిగదా గొల్లవేటిమహోగ్ర
హారభూమరకోటి నంటఁగట్టి
తిట్టపాఁగిరిగదా తెరిమాకిచోదంబు
పాటించి ద్రావిడప్రజలనెల్ల
తే॥ యెంత పాపంబు జమల వింతింతలైన
వెతలఁ బెట్టంగ నొక్కింత వెఱపు లేక
యరఁగియున్నావు బిలమందె వెదలిరాక ॥శ్రీ॥ 84

సీ॥ శ్రీహరి నముకోఁడు చెంగేరు దక్కిఁబుల్
అదరక మృత్యుజాహల్లి నమము
పెరుమాళ్ల నముకోఁడు తురకలు మొత్తేరు
పేర్మి ఖొదా పేరు పెట్టుకొనుము
విష్ణుండ నముకోఁడు వేసేరు పారసీల్
కర్తారుపేరు వేగమ వహించు
కృష్ణుండ నముకోఁడు గెంటేరు దానకీల్
పూమ బాబయ్య పేరైనఁగావి
తే॥ దేవ నీసొమ్ము గట్టిగాఁ దిన్నకలిని
గానఁ జెప్పితి నిఁక నాకుఁ గడమ లేదు
బెదర కటుచూచి మున్నె తప్పించుకొనుము ॥శ్రీ॥ 85

సీ॥ వహిఁజేవపై యున్న వడి మ్రింగఁజూచేరు
బావేఁటిపై యున్నఁ దప్పదటులు
తగ మృగేంద్రుఁడపైన దెగఁబడవేసేరు
బావదపై యున్న బ్రదుకవీరు

మఠకమోపరివైన విడువక యున్నారు
  రాజవైనను నీకుఁ దేజమీరు
నగ దిగంబరివైన నగదు సేయకపోరు,
  గజ్జమవైన నెక్కఁగపోరు
తే॥ ఇప్ప చాలించి పందివై యున్న నిన్నుఁ
జేరముట్టరు దగ్గఱఁ జేరనెఱతు
రెందు కీఁకఁ బంద నగుదువో పంది నగుదో ॥శ్రు॥ ౮౬

సీ॥ కరికోల్ల మొసలికర్కర కుల్కి చేయెత్తి
  మొత్తో మొత్తో యాదిమూల మెవఁడు
వాఁడు వన్నె తెరివాఁడు వానికి జోహా
  రంచుఁ బల్కెడి మొఱ యాలకించి
తాఁగాను నేఁగాను దనపట్టిలోదు పాఁ
  పనియాన చెడ్డవట్టనుచు బ్రహ్మ
రుద్రాదులుండ నార్తులపాలితంత్రివి
  పరతంత్రుఁడవు పరాత్పరుఁడ వీవు
తే॥ కాన విడరాని రమ నట్టి కౌఁగలింత
యును విడిచి గుమ్ముపర్వెత్తు కొనుచు వచ్చి
కాచితివి యంచు మది నిన్ను గణుతిసేతు ॥శ్రు॥ ౮౭

సీ॥ మొండిగంజాతిండి లండిపోతులమీఁదఁ
  గవితఁజెప్పఁడు గజాగాదిగాని
పచ్చినెత్తురు ద్రావు పాశ్చాత్యులను నమ్మి
  కొలఁకఁడు తోగుల కొడుకు గాని
తలుచుగా గోవుల తలగ్రోయు ద్రోహుల
  మొద్దఁ బాదండెద్దు మొద్దుగాని
పరమసాధ్వులఁ జెఱల్వెట్టుగులాముల
  కిడఁడు నేస్తము తొత్తుకొడుకుగాని

తే॥ రవికులైక మించినట్టి కర్ణాటకంబు
తురకలెల్ల హరింతు రీమూలగాన
ముందుకొఱుతుల నమ్మ యేమో గదయ్య ॥ శ్రు ॥ 88

సీ॥ చక్రహస్తుఁడనను విక్రమంబే కాని
పట్టి తురుష్కులఁ గొట్టలేవు
లచ్చి యిల్లాలను లావణ్యమే కాని
వద్దికా నొక్కటి వదలలేవు
మేటిదేవుండను మాట మాత్రమె కాని
వేయాఱు లర్థంబు కీయలేవు
కనకాంబరుండనే ఘనత మాత్రమె కాని
సాపాటు చేరుళ్ళపాద మయ్యె
తే॥ తోమనీయవు పళ్లెము ల్దొడ్డదొరవు
ఇట్లు గడియించి తురకల కీయఁదలఁచి
యున్న విమ నమ్మదురె శత్రు లుర్విలోన ॥ శ్రు ॥ 89

సీ॥ కోటపెట్టించుకో కొండచుట్టును నీవు
కావికపైకంబు కర్చుచేసి
కొత్తళంబులు గట్టు కొన్నిరూకలు పెట్టి
హెచ్చుఫిరంగీల నెత్తికట్టు
పైదండుగా నంపు పదివేల్రకోఁతుల
నెలుఁగుగొల్లను బంపు మెక్కటుండ
కొంతగుట్టముగూర్చి కోనేరిదరి నుంచు
రాణువ నుంచుకో నాణెమెఱఁగి
తే॥ లోఁబైకూర్చుకొన్నట్టి రొక్కమెల్ల
హీనమతులకుఁ గాజుక లీయవలదు
ఆప్తుఁడగు నాదు మనవిదే యాలకింపు ॥ శ్రు ॥ 90

సీ॥ మరవదికంటె మీసరమైన యోగ్యత
హొరుమాంజిమణికంటె మెఱయు ప్రియము
గంబూరకంటె వెగ్గలమౌ గుబాళింపు
పన్నీరుకంటె నుప్పతిలు చలువ
తళివెన్నకంటె చిత్రమైనమార్దవ
మపరంజికంటె హెచ్చైన తళుకు
చిలిచక్కెరకంటెఁ జెలఁగు మాధుర్యంబు
పద్మినికంటెఁ దొప్పదిన యొప్పు
తే॥ గల భవన్నామనిగమాంత గంధలహరిఁ
జికిలి చేసిన మజ్జిహ్వచేత నరుల
నెంచకుంటి విందాఁక నింకేమిసేతు ॥శ్రు॥ 91

సీ॥ ఘనుఁడు కావేటిరంగని యారగింపును
గంచిలో వరదప్ప గరుడసేవ
పెనుగొండ రామభద్రుని వైభవస్ఫూర్తి
తగు గండికోట మాధవుని ఠీవి
యుదయాద్రి రఘువీరుడుండెడి చందంబు
కడప వేంకటరాయఘనుని మహిమ
కాళహస్తీశ్వరు కలిత ప్రసిద్ధులు
మల్లికార్జునుచెక్కుటెల్ల మరిగె
తే॥ జట్టి యేఁకరుపాళ్యాల నట్టనడుమ
నీకుఁ జెల్లిర విభవము ల్నేఁటిదాఁక
సీమదేవళ్ళవరి నీవు చేరుకోక ॥శ్రు॥ 92

సీ॥ ఏకొండ నుండేవు నీకొండరాళ్లెల్లఁ
బెకలించి గోరీలు వెట్టునపుడు
ఏపూలు ముడిచేవు నీ పూలతోఁటెల్ల
విదళించి గంజాయి విత్తునపుడు

ఏ మారగించేవు నీ మహానైవేద్య
మెంచి పక్కిళ్ళఁ బంచునపుడు
ఏపొమ్ము పెట్టేవు నీపొమ్ము లెల్లను
రౌతు గావాంతు రామనపుడు

తే॥ పిదరాతుల నొక కొంత పెద్ద చేసి
యిటుల నేమఱియుందురే యెవ్వరెఱిఁగి
శ్రమముగఁ బారసీకులఁ జెందరాదె ॥ శ్రీ ॥ 83

సీ॥ సంతిరాయని సరిగఁ జూడఁగరాదు
ఉదరి సన్నిధివీథి నమియరాదు
తరిమళ్లెవారి గోపురము దాఁటఁగరాదు
బుగ్గలోపలఁ గాళ్లు పులుమరాదు
నెఱి జియ్యరుమఠాలు నిక్కి చూడఁగరాదు
కలియుగలక్ష్మిని గలియరాదు
కానుక రొక్కంబు గణుతికపోరాదు
సాలవాకిట రంతు సలుపరాదు

తే॥ ఇప్ప డిటువంటి మర్యాదలెల్లఁ దప్పె
గండు మీఱియుఁ దురకలు గట్టు చుట్టు
కొవిరి గదవయ్య తిరుపతి కొల్లగొనుచు ॥ శ్రీ ॥ 84

సీ॥ తళిగెలు దోఁచుక తప్పెట్లుగాఁ జేసి
తాళముల్ చెమటపాఁతలుగఁ జేసి
వెయిగాళ్లమంటపవీథి లాయముచేసి
కోవెల బాబయ్య గోరిచేసి
గర్భగృహంబులు గలశుంపిగాఁ జేసి
విగ్రహంబులఁ బట్టి విఱిచివైచి
తిరువాభరణపిండ్లు తీసి బోడా చేసి
మతపదియును దారుమారుఁజేసి

తే॥ వంటలను గొట్టి జియగార్ల నలికిపైచి
చుట్టు తిరుమాళిగలు దాలఁ జూఱపుచ్చి
కొల్లలాడెడి తురకలఁ గొట్టవలెదె ॥ శ్రు ॥ 95

సీ॥ విమల గోవింద గోవిందశబ్దము కాదు
శాహు నేశా బాహు నేశా సంకులంబు
కోణంగిదాసళ్ల కుప్పిగంతులు గావు
మధుసీధుపానదోర్మదపునటన
ఘనవాద్య మేళముల్ గావు గుండియలెల్ల
పగిలించు పెద్దబూరగలనాదు
దీప్తవజ్రాలంద దీపకళిక గాదు
జళిపించు పెద్దకత్తులమెఱుంగు

తే॥ ఇట్టి భయములు గల్పించు నట్టి మ్లేచ్ఛ
భటులఁ దునుమక యాలస్యపడుచు నీవు
సైఁచుకొన్నావు నీ కిది నమ్మగంబె ॥ శ్రు ॥ 96

సీ॥ మేలైన యుత్తమాశ్వాలకు నెల్లను
కూల కుట్టానంగఁ జూపితెవి
కోరుకొండ లనంగ భువిని భద్రగజంబు
లన్నియుఁ బడ మాయ పన్నితేవి
యార్చి రౌతులమదం బంతయు వణఁగించి
తొట్టిన గోరీలు పెట్టితేవి
పచ్చబద్దలతోడ బల్లిదంపువజీర్ల
పీఁపులు పెట్లంగ ద్రేపితేవి

తే॥ కోపుచెడి పాఱరే గోలకొండ ఢిల్లి
యాగర విజాపురీ మొదలైన తురక
గుంపు సాహేబు సల్లాము ఖూబనుచును ॥ శ్రు ॥ 97

సీ॥ పితికివాఁడనుచు దబ్బఱమాటలాడితిఁ
గా మహావీరపుంగవుని నిన్ను
అతినిర్దయస్వాంతుఁ డంటిఁగా కర్త్ర
క్షణవిచక్షణ సులక్షణుని నిన్ను
బలహీనుఁ డంటిఁగా బహుముఖబ్రహ్మాండ
పరమాణురోమకూపకుని నిన్ను
తామసుండంటిఁగా ధగధగద్దగిత వి
ద్యోతిర్లతాన్వయంజ్యోతి నిన్ను

తే॥ ఏను లోకోపకారార్థ మేపుమీఱి
తిరకల హరించు మని నిన్ను దూఱుకొంటి
నా సహస్రాపరాధముల్ సైను తండ్రి
శత్రుసంహార! వేంకటాచలవిహార!

శ్రీ

# శ్రీ వేంకటేశ్వరలఘుకృతులు

## వేంకటరమణశతకము

* * *

క॥ శ్రీకమలా హృత్పద్మది
వాకర యదువృష్ణివంశవార్ధివిలస
ద్రాకావిశాకర కుజన
భీకర వారిరుహచరణ వేంకటరమణా। 1

క॥ కందములఁ బద్యశతకము
నందముగాఁ గూర్చి నీదునామంబున కే
విందొనగఁగోరితివి యర
విందేక్షణ గైకొనుమ్మిక వేంకటరమణా। 2

క॥ గోరాడ్గో గోపాలక
గోరాజసుగోధరేంద్ర గోపతివినుతా।
గోరాజీవద్విడ్గో
పీరాగోర్జితమనోజ। వేంకటరమణా। 3

క॥ అనురక్తా సద్భక్తా
వనపటుసక్తా యతులితపావనయుక్తా
ఘనవేదాంతోక్తా నా
వినుతుల్ గైకొనుము సఘృణ వేంకటరమణా। 4

క॥ తరుణారుణమృదుపల్లవ
చరణా యంబుదఘృణితను చారు స్ఫురణా
వరమునిజనసంస్మరణా
విరళాంతఃకరణభరణ వేంకటరమణా। 5

క॥ కరుణాకరన వరుణాలయ
కిరణామరమణికిరీట కీలిత వరమా
పురమృదుచరణా కాంచన
విరచితపరిధానధరణ వేంకటరమణా। 6

క॥ రంగా గతిదృగ్జిత సా
రంగా సుందర విలాసరచితానంగా
రంగదలకభంగచమద
భృంగా సురధాంగధరణ వేంకటరమణా! 7

క॥ ఈశా మాహృత్పద్మది
నేశా ఘనతర కరోద్యదితసంకాశా
ఆశాపాశవినాశ వి
వేశా లోకేశభరణ వేంకటరమణా। 8

క॥ భద్రా వ్యత్రీకృత వర
భద్రా కరుణాసముద్ర పరిహృతభువనో
పద్రవకరణక్షుద్రా
విద్రవదానందకరణ వేంకటరమణా। 9

క॥ సారా పారావార గ
భీరా హైయంగవీన మృదుచోరా ను
స్మేరాననవరణారా
వీరా వారిరుహచరణ వేంకటరమణా: 10

క॥ ధీరా గోలోకాంత వి
హారా వక్షారహీరహారా ఘనస
త్కారా ముని మందారా
వీరా యతిమృదులచరణ వేంకటరమణా! 11

కం॥ ఇష్టాఖండిత లోకా
రిష్టా యమపమకృపాగరిష్ఠా దైవో
త్కృష్టా భక్తజన మనో
భీష్టా ప్రద్యుమ్నతదరణ వేంకటరమణా। 12

కం॥ రామా రావణదమనవి
రామా లక్ష్మీకుచయుగరాజిత వక్ష
స్స్థేమా ముఖజిత సోమా
భీమా ఖరవర్గహరణ వేంకటరమణా। 13

కం॥ శ్యామా తులసీవనీన ను
దామా ఘనసజ్జన సముదయకామా స
ద్ధామా సంగరపటురిపు
భీమా నుతభూరికరుణ వేంకటరమణా। 14

కం॥ ఇంద్రా యశోజిత శర
చ్చంద్రా నయవితరణాది సద్గుణసాంద్రా
యింద్రియ వి స్తంద్రా కల
శేంద్రారిష్టద్రుతహరణ। వేంకటరమణా! 15

కం॥ జలజేక్షణ యదుభూషణ
బలిశోషణ పాపహరణ పాండవకరుణా
తులసీదామాభరణా
వెలయుము నాపాలసుగుణ। వేంకటరమణా! 16

కం॥ మృద్భక్షణ నారాయణ
సద్భక్తార్తింద్విహరణ పారదవరణా
సద్భవనపావన మధుమర
ద్విద్యానుజబలధురీణ! వేంకటరమణా। 17

క॥ ఉద్యత్తర కరకోటిను
ఖద్యోతన విభకిరీట ఖండితశకటా
ప్రద్యుమ్నజనక సంయమి
వేద్యా మృదుకమలచరణ। వేంకటరమణా। 18

క॥ అద్భుత యభ్యుదయాకర
సద్గుణబలశౌర్య ధుర్యసత్యౌదార్యా!
మద్భావస్థిర వరబల
ఖద్యామణి తనుసుకిరణ! వేంకటరమణా। 19

క॥ దుష్కరదుర్భర దుర్గమ
పుష్కల దుష్కర్మవహ్నిపుంజముచేతగా
శుష్కీభూతమదీక్ష
విష్కరముగా బ్రోవుకరుణ వేంకటరమణా। 20

క॥ ఖండన ఖండిత హర కో
దండా సురనాథవిమత ధార్మిక కరుణో
ద్దండ బలామణ దండిగ
వెండియు వినుగొల్తు సుగుణ। వేంకటరమణా। 21

క॥ బృందారకరాజా శవ
సందేహ వమస్తభువనసన్నుతచరణా।
సుందరపోషిత వర గో
విందా మద్భాగ్యసుగుణ। వేంకటరమణా। 22

క॥ ఆద్యంతరహిత పూరుష
విద్యాధర సిద్ధసాధ్య వినుతచరిత్రా
సద్యఃఫలదాయక ఘన
విద్యాపారీణసుగుణ। వేంకటరమణా। 23

కం॥ శుక్రేతరాత్ర ఘృణిగణ
విక్రాంత విమలదేహ విపులకటాక్ష
విక్రమిత సకలదిక్తట
విక్రమద్యూతకృత్త్రిపూర్ణ! వేంకటరమణా! 24

కం॥ మధుర మధుసన్నిభా ధర
విధువదన మదేభయాన వివిధసురూపా
కుధరధర ధీర మాధవ
విధిజనక సదాభిభరణ! వేంకటరమణా! 25

కం॥ సాధుజనబాధవిధనా
గోధన యదునాథ ధనద గోధరశయనా
బాధిత వైరివితానా
వేధఃపిత పాపహరణ! వేంకటరమణా! 26

కం॥ అతుల బలపరాక్రమ
వక్షోధృతకౌస్తుభాంక వనజాక్ష భవ
త్పదవర రక్షణాంశము
వీక్షించ వదేమి సకృప! వేంకటరమణా! 27

కం॥ రక్షాదక్ష విచక్షణ
పక్షీంద్రారూఢ నీకు పక్షంబైనన్
కుక్షిఫెల నోపలేక య
పేక్షించితి నీదు కరుణ వేంకటరమణా! 28

కం॥ కుక్షిస్థాఖిలలోకా
పక్షీంద్రపతాక దానవపక్ష విపక్షా
భిక్షాచర బలిశిక్షా
విక్షేపము లుడుపు సకృప! వేంకటరమణా! 29

కం॥ రక్షక శిక్షక దక్షక
విక్షేపము లుడిపి ప్రోవ వేడుకతోడా
దాక్షిణ్య మేర్పడంగా
వీక్షింపుము కమలచరణ। వేంకటరమణా। 30

కం॥ సాక్షివి సకల సులక్షణ
కుక్షివి కరుణాకటాక్షగుణదయపక్ష
రక్షింపు మనఁగ నెందుకు
వీక్షింపవు నన్నుఁ గరుణ వేంకటరమణా। 31

కం॥ శంబరహరమద ఖండన
జంభారినుతాఽమిత్ర జలజసునేత్రా।
కుంభజవైరిమతావన
బింబాధర భూరికరుణ। వేంకటరమణా। 32

కం॥ కుంభదవష్టంభ భుజా
జృంభణభిత్కంప కుంభిభేదితయవనా।
రంభోరు పదంభోరుహ
బింబాధరవదన మదన వేంకటరమణా। 33

కం॥ కుంభీంద్రవరద కుంభజ
సంభావిత సకలభృత సంభృవగరావ
కుంభిని కుంభామరహర
బింబోష్ఠ మదిష్టభరణ వేంకటరమణా। 34

కం॥ మిత్రకుల రాజన్నుతప
మిత్రసుతాగ్రజసుమిత్ర వృషవాస్త్రత్రాఽ
మిత్ర సమాజలతాసుమ
చిత్రా మద్వరణ సుగుణ వేంకటరమణా। 35

క॥ సద్యుతి మృగమదతిలకా
విద్యుద్ద్యుతి రుక్మచేల విమలవిపీలా
సద్యుక్తిముగ్ధచరితా
విద్యాధర వినుత చరణ। వేంకటరమణా। 36

క॥ ఘోరతరకలుష సాయక
పూరితదేహుండగు నన్ను పూర్వకృపన్ మే
లారసిచూడు మహా యా
ధీరపదపవిత్రచరణ! వేంకటరమణా। 37

క॥ అతి ఖరనక్రగ్రహ కర
గతి కరిరాజవరుం డొందుగతి మతిలేకన్
ధృతిచెడి ని న్వేడఁడె వడి
వెత లుడిపినదొరవు సుగుణ। వేంకటరమణా। 38

క॥ లసదసమానగుణాఢ్యా
బిసరుహదళనయన వైరిభీకర సుకరా।
ప్రసరింపఁజేయు నాపై
విశదంబుగ నీదుకరుణ వేంకటరమణా। 39

క॥ ద్విజరాజవాహనధ్వజ
ద్విజరాజోపరిశయాన ద్విజరాడ్వదనా।
ద్విజవైరిదళన సద్భుజ
విజిత సమస్తభువనగణ వేంకటరమణా। 40

క॥ దుర్జనులను నిర్జింపుచు
నూర్జింపుచు విబుధకోటి కొనరుయశంబే
యార్జించి వించి మించిన
విర్జానద్యుపరిశవన। వేంకటరమణా! 41

క॥ ఖరపుచ్ఛక్షేపహత
స్ఫురదాగమనిగమపుంజ సోమకపాట
చ్చర తక్కువెక్కు తొక్కిడి
విరళపురుష వేషధరణ! వేంకటరమణా! 42

క॥ విస్ఫుర విపులకఠోర సు
పృష్ఠోపరిభాగవిధృత భూభృచ్ఛ్రేష్ఠా
కష్టమ నన్ బ్రోవఁగ మద
భీష్టప్రదకమఠ విభుఁడ వేంకటరమణా! 43

క॥ హాటకనేత్రాసురగిరి
పాటన పటుపవిసమాన పాండురదంష్ట్రో
ద్ఘాటిత భూమికిటీ నా
పేటునఁగాచికొనుము కృపన్! వేంకటరమణా! 44

క॥ దుడదుడ డింభకుఁ బ్రోవను
వెడదపుఁ గంబముఁ బగిల్చి భీకరగతిచే
కడువెడలిన నరసింహుఁడ
విడువక నన్ బ్రోవు సుగుణ! వేంకటరమణా! 45

క॥ బలి బలసంపన్నత కవి
చెలిమిని బొలియింప విచ్చఁజెంది సువిష్ణా
ఇలఁ జిట్టెడు బాపఁడవై
వెలసిన భిక్షువరణ వేంకటరమణా! 46

క॥ అదరమున జమదగ్నికి
మోదమెసఁగఁ బుట్టి బహుళభుజదండముపై
మూడిన చటులకుఠార వి
భేదిత భూభారభరణ వేంకటరమణా! 47

క॥ రాముఁడవై త్రిజగద్రిపు
భీముఁడవై రఘుకులాబ్ధి విధుఁడ వవిలన
శ్రీముఁడవై వెలసినదౌర
వేమరు నగఁ బాడు కరుణ వేంకటరమణా। 48

క॥ హలివై యరివిదళన పటు
బలివై ఘనపీలచేలివై ధిక్కలివై
యిలభారహరణ వలివై
వెలసిన రామాఖ్యధరణ। వేంకటరమణా। 49

క॥ అపరిమితబలపరాక్రమ
త్రిపురామరవరుల మదము త్రిప్పుటకొఱకై
కపటపుఋషివై వెలసిన
విపుల విబుద్ధవతరణ। వేంకటరమణా। 50

క॥ ధాటిగల దాటు నటనల
ఘోటకగమనుండ వగుచు ఘోరాటవులన్
మేటి కృపాణకరుఁడవై
వేఁటాడిన కలికివిభుఁడ। వేంకటరమణా! 51

క॥ స్ఫురదరవిందములోచన
మరకతమాణిక్యహార మణిమయమకుటా।
వరలక్ష్మీకుచకుంకుమ
విరచిత వక్షాంకధరణ। వేంకటరమణా। 52

క॥ ఖర కర వరకుల తిలకుఁడు
సురవరుల కనులకుఁదగుచు సురమునికోట్లన్
జెలిచిన ఖరదనుజ శిరము
తెరికిన ఘనవిశరణ గుణ! వేంకటరమణా। 53

క॥ పనివెది పరి మొఱలిడగను
కనరక సురవరుల కరుణఁగాచిన ఘనుఁడా!
యనుమాన దోషకారుఁడ
వినుమని నన్నేలు కరుణ వేంకటరమణా! 54

క॥ పాదముల నూపురంబులు
మోదముగా సందడింప మురిపెముమీఱఁగా
ఖేదము బడుసను పడిగను
వేదజనక రమ్ము కరుణ వేంకటరమణా! 55

క॥ మకుటకటకచిరపటుమణి
వికరోద్దీప్తకాంతి వింతగ వెలుగన్
లోకపావనము నెదుటను
వికసింపుము కమలధరా వేంకటరమణా! 56

క॥ యదుకుల దుగ్ధపయోనిధి
మృదుచంద్ర విరించిహేతు మృత్యుకనదా
పదముల నీ పదవనజము
వెదకఁగ మదిగోర్తు ఘనుఁడ! వేంకటరమణా! 57

క॥ మధురతర వాక్ప్రిదారా
విధిసురముకవరనరతుర వేదవిదర నీ
కథలెప్పుడు కర్ణములఁగ
విధిగా వినఁజేయు ఘనుఁడ వేంకటరమణా! 58

క॥ అనుదినము మునివరేణ్యులు
ఘనరాగముగడుర మదిని నతులిత భక్తిఁ
గన వేఁడెదు నీ రూపము
విన మతిఁగనఁజేయు విభుఁడ వేంకటరమణా! 59

క॥ పరమై కౌస్తుభమణి కా
కరమై సిరి కిరవగుచును గనుపట్టెడు నీ
యురము తులసిదళ పావన
విరివిగఁ గావఁ జేయు కరుణ వేంకటరమణా। 60

క॥ వరమై సూరిజన మనో
హరమై నెవ్వరికి నతిదురాపంబౌ నీ
చరణార్చన మొనరింపఁగ
విరళముగా గలుపు సుగుణ వేంకటరమణా। 61

క॥ వరణీయాద్యారూపము
శర మరుదుగఁ జూపి సకలకలుషఘ్నుఁడవై
ధరనెంకొన్న స్థలమునకు
బిరబిర వచ్చెదవు కరుణ వేంకటరమణా। 62

క॥ వాదా దయలేదారా
రాదా నా త్రోవ విపుడు రాద్ధాంతముగా
మాదార బుధాధార సు
వేదారి ప్రాణహరణ వేంకటరమణా। 63

క॥ దాతవు నిర్ణేతవు విధి
తాతవు సంత్రాత వెపుడుఁ దలఁపవహో నా
వ్రాఁతా నన్ దలఁచిన మది
భీతా దుర్దమణహరణ వేంకటరమణా! 64

క॥ ఉదరమున సకలజగములు
కుదురుగ నుంచుకొని యేలు గుణశీలుఁడ నీ
పదములు నమ్మిన నీచుని
వెద పడువఁగా భరమ సుగుణ వేంకటరమణా। 65

క॥ గిరియెత్తుటో కరిఁగాచుటో
ధరాధరాహరణుఁడౌటో ధారుణిఁగొఱఁగా
ధరియించుటో నను నేలుట
వెర పేటికి ద్రోవు కరుణ వేంకటరమణా। 66

క॥ మఱి మఱి నే మొఱలిడగను
నరి నరి వెఱవకు మటంచు నర్షవమంతేఁ
గరుణగల పలుకు బలుకవు
బిరుదా ఏకిట్టి యుపృణ వేంకటరమణా। 67

క॥ ఏ పదములు మది దలఁచిన
యాపదలటు దొలఁగఁద్రోచి యతులిత మతియై
ఏపదమునందు నందురు
వేపర ననుఁగాడు కరుణ వేంకటరమణా। 68

క॥ జలజాక్ష నీదు పదములఁ
బలుమఱు మదిఁదలఁచి మెలఁగఁ బటుభవజాలం
బుల్త్రోవ నంటి వేగమె
వెలిగా కిటు లందవేమె వేంకటరమణా! 69

క॥ పతితులఁ బావనులనగా
వితతంబుగ జేతు వనుచు వేసిన బిరుదే
గతిఁజొచ్చె ననుచు మొఱలిడ
వెతలుడు రావేమి కరుణ వేంకటరమణా! 70

క॥ ఘనఘనపారస్మేరా
నన ఘనతమకాంతిపార కవికరవు మనం
బున, గనరాదా నామొఱ
వినరాదా దనుజహరణ వేంకటరమణా! 71

క॥ ఘనవిభవా ఏ మేనను
కనకమయాంబరపుఁ గాంతి గడలు కొనంగా
వనదోపరి చపలల సర
ఏని దోఁచఁగా జూపు కరుణ వేంకటరమణా! 72

క॥ అరిపాటనపటువిక్రమి
యరి కరకమలంబునందు నమరగ లక్ష్మీ
వర విచ్చేయుము వడిగను
వెరపుడుపను లోకశరణ! వేంకటరమణా! 73

క॥ కృష్ణా కృష్ణా యనుచును
కృష్ణ యనఁగఁ దృష్టిదీరఁ గీర్తిపరుఁడవై
వృష్ణివరు వేగ నేలిన
విష్ణుండవు నీవ సుగుణ వేంకటరమణా! 74

క॥ పదివడిగఁ బ్రోవు మన్నను
జడ నేమిటి కయ్య పూర్వజడగతి యిపుడే
కడుఁదోచిన దైనా విను
విడుచుటలే దమిత కరుణ వేంకటరమణా! 75

క॥ సుడిఁబడి కడువడి మొరలిడ
నొడఁబడి యడుగిడవు కడకు నుడువవు దయచేఁ
జెడునడవడిగల కొడుకును
విడుతురె తలిదండ్రు లఘృణ వేంకటరమణా! 76

క॥ తడవేల నన్నుఁ బ్రోవను
బడి బడి పదములకు మ్రొక్కి పటుదైన్యముచే
వడిత నవి విన్నవించఁగ
వెడలవ యదలుడువఁ గరుణ వేంకటరమణా! 77

క॥ ఇడుమలు నాపై నదరఁగఁ
కెడిలిని కడతేర్పు మనుచుఁ జేతులమిందఁగా
కడుమ్రొక్కి వేఁడుకొంటిని
విడనాడకు మఖిలశరణ వేంకటరమణా। 78

క॥ మెండుగ దండము లిడి నీ
యందె మదిని గోరి కోరి యండజశయనా
యుండియు నీదాసుఁడు కడు
బెండుపడెఁ బ్రోవు కరుణ వేంకటరమణా। 79

క॥ కందువలా గాకుండే
పందెములా నాయెడలను పటుభవజాలం
బెందుకు విడఁజూడవు గో
విందా దీనార్తిహరణ వేంకటరమణా। 80

క॥ భారమ నను దయఁజూడను
వేరొల్లక విన్నె మదిని వేఁడినతరమా
మారాడక యిటులుండుట
వీరాగ్రణి శస్తమగుణ వేంకటరమణా! 81

క॥ దురవస్థలచేఁ గుందుచు
హరి హరియని మొఱలిడంగ నరయని విధ మే
మరయఁగ గమనించెద మది
నెరవెవ్వరు నాకు సుగుణ వేంకటరమణా। 82

క॥ గట్టిగ నాతలంపోదే
వట్టిది గాదిక నమ్మ వసుధేశ హరీ
పట్టితి నీ పదవనజము
విట్టాడకఁ బ్రోవు కరుణ వేంకటరమణా! 83

క॥ తిట్టిన మతి దీవించిన
పెట్టిన లేదన్న విసికి పేరెము లిడినన్
ఒట్టెపుమీ విను విడిచిన
బెట్టుగ నన్ జూడు కరుణ వేంకటరమణా। 84

క॥ తెట్టెలు గట్టుక యున్నవి
యెట్టివొ మత్పాపచయము లిసుమంతైనన్
పట్టూడక వెతలిడ నీ
విట్టట్టుగఁ జూడకు ఘృణ వేంకటరమణా। 85

క॥ జా లెందుకు లే దయయో
బాలేందు సమానఫాల పావన లీలా
మేలొందుదు నని నమ్మితి
వే లడుగను జూడు కరుణ వేంకటరమణా। 86

క॥ జపతపములు నే నెఱుఁగను
యపరాధౌఘములెకాని యరయను సుకృతం
బెపుడో నను దయఁ జూచుట
విపులముగాఁ దెలుపు కరుణ వేంకటరమణా। 87

క॥ వేదండతుండవిభకర
కోదండ విఖండితారి కుండలిశయనా
నీ దండ నమ్మినాఁడను
భేదం బిఁక వదలు సుగుణ వేంకటరమణా। 88

క॥ దూరితి నని మది నుంచకు
ఘోరంబగు దురితచయము గురుగతినదరెన్
వారింప నోప నన్నిఁకఁ
జేరక్కునఁ జేర్చు కరుణ వేంకటరమణా। 89

క॥ పారెకు పారెకు వినుమని
ఘోరముగా మొఱ లిడంగ గోపముపేర్మిన్
వారిజలోచన తగునా
వీరాగ్రణిమోదకరణ వేంకటరమణా। 90

క॥ దూరమ భారమ క్రూరమ
దా రెఱుఁగన యేల రావు దరిగానక నే
నారూఢిగ వినువేఁడితి
వేఱుగఁ జూడకుము సుగుణ వేంకటరమణా! 91

క॥ పతితాగ్రేసరుఁడను నే
నతులితసుగుణాఢ్యుఁడందు రందఱు నిన్నున్
జతకూడె మఠయులకు విఁక
వెతలిడ కిటు కరుణఁజూడు వేంకటరమణా। 92

క॥ సరసుఁడవు శాంతశమదమ
పరిపూర్ణగుణాకరుఁడవు పరుఁడైన నినున్
శరణంబు గోర నేలెడి
బిరుదు సుమీ మఱవకు ఘృణ వేంకటరమణా। 93

క॥ ప్రోచెద నని మది దలఁచిన
నీచవు మత్పాపచయము నీ చెవిదండన్
గాచికొని సాదిచెప్పవొ
వేచుట కతమేమి సుగుణ వేంకటరమణా। 94

క॥ కోపమ మత్పాపమ దయ
లోపమ నంటావ పడఁగ లోకాధ్యక్ష
కోపక నాముందర నను
వేపుట కే మతిల శరణ వేంకటరమణా। 95

క॥ పలుకవు దయఁ జిలుకవు మది
దలఁకవు చలమేల నింతమదేహా లో
నలుకలను మాని సన్నిధి
వెలయుము భూధారధరణ వేంకటరమణా! 96

క॥ వాచితి నీ సద్దయ కే
గాచితి నీ ద్వారమందు కరుణాకర నా
రాచిన గీచిన నూచిన
వేచిన ని వ్విడువ సుగుణ వేంకటరమణా। 97

క॥ అతులదయామతి వంచను
వితరణగుణశాలి వంచు పీముల వింతగా
సతతంబు విందు విను నా
వెత లుడి పిటు చూపు కరుణ వేంకటరమణా। 98

క॥ కనరా మనవిని వినరా
కనరావే వేఁడుకొన్నఁ గరు మొఱలిడఁగా
కనికర మిది వినరావే
వినయ విశాలార్ద్రకరుణ వేంకటరమణా! 99

క॥ జవి దాతవు జీవన భా
వననేతవు ఘోరపతిత పావనగుణ దా
మనయత్రాతవు నీవే
వినుటకు నేలుటకు కరుణ వేంకటరమణా। 100

క॥ విలుపవు దయఁ గొలుపవు మది
దలఁపవు దరి దెలుపవేమి దలఁతు నహో ఇల్
జాలుమా కలుముల కిలు మా
విలసిత బ్రహ్మాండ భరణ వేంకటరమణా। 101

క॥ నీచుని దరిఁజేరుటకు న
రోచకమా యాచకుఁ డిట్టు రోఁజగా గనన
ర్యాచకమా యచలకృపా
నీచికలను దోచు సుగుణ వేంకటరమణా! 102

క॥ చూచీ చూడని యట్లుగ
నీచుని న న్విడచితివి నెటులోదు నిఁకగా
గాచినఁ బ్రోచిన మతి దయ
నీచిన నీవేమ సుగుణ వేంకటరమణా। 103

క॥ కరమ్మాగ్రహమా యిఁకఁ గని
కరమా లోపంబదేమికారణ మోహో
మొఱవిన గమకించవు నగా
విరివిగ నేలుమిఁకఁ గరుణ వేంకటరమణా। 104

క॥ చల మేమీ చంచలయగు
చెలిచెలిమిని గన్నఫంమె చీమంతన్నా
దలఁపవు వలతవు కలుగవు
వెలిఁజేయక కాదు కరుణ వేంకటరమణా! 105

క॥ పాపత్వంబ దేహము
తాపింపుచున్నదయ్యా దావశరణ్యా
కోపించక వరి వెరయుము
వేవక నగా బ్రోవు కరుణ వేంకటరమణా। 106

క॥ కంటికి నిదు రంటక మది
వంటవాధలకుఁ జాల కుందంగా రే
కుంటిన్ గుంటింబె మొఱ
వింటివా మఱిలేదా కరుణ వేంకటరమణా! 107

కII సరసములా నన్నేచుట
మఱి వీకుఁగా నరసము లవి మత్ర్పాణావ
త్కరమైయున్నవి మానుమ
విరతముగా నేలు కరుణ వేంకటరమణా! 108

## తారావళి

కII అక్కడ యిక్కడ నెక్కడ
నొక్కడనే యెక్కుడగుచు నూదిన నీరూ
పక్కజముఁ జూపిన సద్దయ
పిక్కటిలఁగ బ్రోవు సుగుణ వేంకటరమణా! 109

కII భవబంధనమోచన మతి
జవగతి నొనరించి నాకు జముబాధ లెడఁగా
దవులనిరీతిని జూడుమి
వివరముగా నార్తిహరణ వేంకటరమణా! 110

కII కృతకృత్యునిఁ జేయుమి మ
త్కృత దోషములెల్లఁబాపి కేవలదయచే
సతతంబు నేలు మతులిత
వితరణగుణ యఖిలశరణ వేంకటరమణా! 111

కII రోగమహాద్భుత పటుతర
సాగర మగ్నుండ నగుచు సారె మొఱలిడఁగా
బాగుగ సమదరిఁజేర్పను
వేగిరపడి రావు సుగుణ వేంకటరమణా॥ 112

కII మృగమదతిలకసుఫాలా
మృగరాజ సుమధ్యచిత్ర మృదుతరగాత్రా
పగతువిక్రియ వగఁ జూడక
పెగలింపుము బాధ సుగుణ వేంకటరమణా! 113

క॥ ఆనందకందసుందర
మానందనవైరివినుత మధుకరనేత్రా
నే నొందుబాధ నీ కెటు
పీనందునఁ దీరదు సుగుణ వేంకటరమణా। 114

క॥ పురుషోత్తమ వరదేవా
కరుణాకర కార్యకరణ కామితఫలదా
స్ఫురదరిదరకర భవహర
విరివిగ వన్నేలు కరుణ వేంకటరమణా। 115

క॥ పురుహూతనందనార్చిత
వరచరణాశ్రితవిధాన వారిజనయనా
కలవా నీమది దయ యిదె
వెరవా నఁగావ సుగుణ వేంకటరమణా। 116

క॥ ఆదిమదైవము నీవని
మోదముతో మ్రొక్కెనాఁడ మోక్షదిప నా
ఖేదము లుడుపను వడిగను
వేదోద్ధర గదలు కరుణ వేంకటరమణా। 117

క॥ మందరధర సుందరతర
యిందుముఖానందకంద యెందుకు మది న
న్నొందుకొని కరుణఁ జూడవు
బృందారక వైరిహరణ వేంకటరమణా! 118

క॥ పుణ్యకృతంబుల నెఱుఁగను
గణ్యత ననుఁజూడ రెవరు కమలాక్ష సకా
రుణ్యము మది గీల్కొనఁగా
వేణ్యము విడి యేలు కరుణ వేంకటరమణా! 119

క॥ ఉత్తరగర్భగు బాలకు
మత్తమగతిఁ బ్రోచినట్టి యుత్తమగుణ నీ
చిత్తము నాపై రాదా
విత్తవ్యథహరణ శరణ వేంకటరమణా। 120

క॥ హరహరి సురవరవినుతా
కరివరద కటాక్షవీక్ష కారుణ్యపరా
మురహర మ్రొక్కితి నాదెస
విరవిరఁ జూపు మిఁకఁ గరుణ వేంకటరమణా। 121

క॥ చిత్తజజనక జనార్దన
యుత్తమజనచిత్తసదన యూర్జిత కరుణా
క్రొత్త పతితుల నేలుట
వృత్తిగద నీకుసుగుణ వేంకటరమణా। 122

క॥ స్వాతిఁ వర్షకణావి
ర్భూతిన్నతి గోరు శుక్తిపుంజము క్రియ నీ
భూతదయాశత్వము మది
ప్రీతిగఁ గోరితిని సుగుణ వేంకటరమణా। 123

క॥ వికచప్రభచామీకర
వికచాంబుజ హీరమహిత విజయాంకము
మకుటము రంజిల నెదుటను
వికసింపుము భవవితరణ వేంకటరమణా। 124

క॥ అనురాగము మది గదురఁగ
వినతుఁడనై మ్రొక్కులిడుచు వేఁడఁగ భువనా
వన యేల కరుణతోఁడను
విని రావదేమేలనుగుణ వేంకటరమణా। 125

క॥ జ్యేష్ఠుఁడవు దైవసమితికి
శ్రేష్ఠుండవు సకలమందు సేవకుని వడిన్
శ్రేష్ఠముగ నేల ఁటు పర
వేష్టింపుము కష్టహరణ వేంకటరమణా। 126

క॥ మూలము లాదలకున్ ధన
జాలంబని యెంచఁగినాఁడ చటులత నది ని
ర్మూలంబు చేసి యేలుమి
ఏలిఁకలే దమిత కరుణ వేంకటరమణా! 127

క॥ పూర్వకృత మే మనందును
నోర్విద్భను కోటులేదు నోరిమి క్రమకుం
సర్వేశ్వర మూర్విపాలక
వేర్వేదను దీర్పు కరుణ వేంకటరమణా! 128

క॥ ఉత్తర మేమని చెప్పుదు
మత్తమకృతు లెపుడుఁ జేయ వుత్తారకా
వృత్తి కెటు వత్తు వనచో
చిత్తర మడఁగించు కరుణ వేంకటరమణా। 129

క॥ శ్రవణములు నీ కథల్ విన
పవనీధర చేయు మెవ్వరు నార్తివిహరణా
భవమోచన మొనరింపను
వివిదాయుధ రమ్ము సుగుణ వేంకటరమణా। 130

క॥ ధనిష్ఠాపరతన్ విను
వినమంచిరి నీదుమూర్తి వివశుఁడ నగుచుం
గనమంచిరి శమియింపుము
వినతావన దైన్యహరణ వేంకటరమణా। 131

క॥ శతమఘమత నతహరముఖ
నతజన హృత్పద్మదివననాథోత్తమ నీ
మతి కరుగ దేమి పాపమొ
వితతాద్భుత రూపధరణ వేంకటరమణా। 182

క॥ పూర్వాభద్రకృతంబుల
నిర్వాహము నెత్తిమీఁద నెంకొనియుండెఁగా
దుర్వార ఘోర కార్యపు
వేర్వెత్తును జిదుము కరుణ వేంకటరమణా! 183

క॥ ఉత్తరభద్రము కొఱకై
చిత్తము నీపైని జేర్చి చింతనసేయఁగా
దత్తరపడుచును సద్గుణ
వేత్తా రావేమి కరుణ వేంకటరమణా। 184

క॥ వ్రేపల్లెనుండు గొల్లల
వాపిరితనమెల్లఁ దీర వడివేలిన నీ
రూపము చూపింపు మిఁకఁగా
వేపకు ననుఁబ్రోవు మగుణ వేంకటరమణా! 185

క॥ శ్రీమద్వేళ్ళాన్వయభవ
భామయ్యకుమార ధర్మవరపురి వదుఁదగా
ధీమణి శోభనగిరి గురు
ప్రేమ పదాశ్రితుఁడ మగుణ వేంకటరమణా। 186

# శ్రీ వేంకటేశ్వరలఘుకృతులు

## వేంకటేశ్వరశతకము

* * *

క॥ శ్రీమానినీమనోహర
ధామీకరదివ్యవసన సనకాదిముని
స్తోమనుతనామ సద్గుణ
ధామా శ్రీవేంకటేశ దైత్యవినాశా। 1

క॥ తామరసాయతలోచన
సామజవరదాన నిపుణ సకంధర ఘన
శ్యామల కోమల విగ్రహ
ధామా శ్రీవేంకటేశ దైత్యవినాశా। 2

క॥ స్వామి హరి వినతాసుత
గామీ సత్యావధూటికా వదనకళా
ధామ చకోరాయిత హృ
ద్ధామా శ్రీవేంకటేశ శేషగిరీశా। 3

క॥ భీమామణాత పరమ
ప్రేమాస్పదమిత్ర మిత్రవిధునేత్ర వరం
ధామా ధృతతులసీదళ
దామా శ్రీవేంకటేశ దైత్యవినాశా। 4

క॥ హేమాక్షదానవాంతక
కామాదివికారరహిత కామితఫలదా
కామజనకారణరిపు
భీమా శ్రీవేంకటేశ భీతివినాశా। 5

క॥ భూమి నృపదీయం బగు
నామముఁ బఠియించునట్టి నరుఁడు చిరాయు
శ్శ్రీమహితుఁడు పావనుఁ డగు
వేమరు శ్రీవేంకటేశ వృజిన వినాశా! 6

క॥ దేవా తావకమంత్రము
సేవక కలుషవనదాహ శిఖికీల విభా
త్యావహము మోక్షలక్ష్మీ
సేవధియౌ వేంకటేశ శేషగిరీశా। 7

క॥ దేవాదిదేవ నిర్మల
భావులు నీ నామమున భక్తిమెయిన్ సం
భావించి ముక్తిఁ గాంచిరి
శేషంబుగ వేంకటేశ కిల్బిషనాశా। 8

క॥ కందర్పజనక బలభి
ద్వందితపాదారవింద వరద ముకుందా
మందరభూధరధర గో
విందా శ్రీవేంకటేశ వృజినవినాశా। 9

క॥ వేదాధివేద్య యాదిని
యాదోనిధిలోన నుండు నగణితశౌర్యున్
వేదహరుని సోమకునిన్
భేదింపవె వేంకటేశ! శేషగిరీశా। 10

క॥ కరవిధిఁ గూర్మాకృతివై
తిరిగట్టును వీపునందుఁ దాలిచి దయతో
సురలకు నమృత మొసంగవె
విరివిగ శ్రీవేంకటేశ। వృజినవినాశా। 11

క॥ కిటివై దంష్ట్రాగ్రంబున
శరనిధిమగ్నమగు భూమిచక్రము పువరు
ద్ధరణ మొనరించి తీవే
పరమపురుష వేంకటేశ! భవభయనాశా! 12

క॥ కంబమునఁ బుట్టి దైత్యుని
కంఠనఖాగ్రములఁ జీరి యమునిపురికి వే
గంపె యవిచి జగముం కర
యం బొనగవె వేంకటేశ! యఘహరణనాశా! 13

క॥ ఆల వామనరూపంబున
బలసాహస విక్రమాది వరగుణశాలిన్
బలి నడుగంటఁ ద్రొక్కవె
జలజాక్ష వేంకటేశ! శత్రువినాశా! 14

క॥ ముయ్యేడుమార్లు రాజులఁ
గయ్యమునం బరశుధార ఖండించి భువిన్
నెయ్యమున భూసురాళి
కియ్యవె శ్రీవేంకటేశ! యింద్రాదీశా! 15

క॥ భూమిజ నం క్రివ్యందన
భూమిపతిచేయు చెఱుగు పొర వఁగింపన్
రామావతార మొందిన
సామి శ్రీవేంకటేశ! శత్రువినాశా! 16

క॥ తాటక నొక్క శిరముం
పాటవమున ధరణిమీదఁ బడఁజేయవె నీ
ధాటిఁ గ్రొవ్వుం బొగడ ని
గాటమ్ము వేంకటేశ! శత్రువినాశా! 17

కం॥ బాహాబలయుతుఁడైన ను
త్సాహం బలిమూర్ఖశేఖరు నణఁగార్చ మహా
పాతాళమునకుఁ బంపి వి
రిహా శ్రీవేంకటేశ ఉపేంద్రాఖ్యా। 18

కం॥ సీతాపరిణయమునకై
యా తపసిని గూడి మిథిల కరిగెదు వేగా
రాతిని నాతిని జేయవె
ఖ్యాతిగ శ్రీవేంకటేశ కలుషవిదారా! 19

కం॥ మారహరుని చాపావన
మారూఢిగ విఱిచి మాత కనుమోదము చే
కూరగ జానకిఁ గైకొను
ధీరుఁడవౌ వేంకటేశ దితిజవిదారా। 20

కం॥ అలనాఁడగ స్త్యముఖముని
కులచంద్రులచే సవర్ణగాని వనభూమిన్
గలయఁ గనుఁగొని పావన
ముఁ జేయవె వేంకటేశ భువనాధారా। 21

కం॥ ఖరదోదరినాశక ము
ద్ధరకృత్రిగా గోపికను మురిపించి వాడగా
ఖరదూషణులఁ ద్రుంచిన
వరగౌర్యా వేంకటేశ ధనదయదారా। 22

కం॥ శ్రీధర కరుణాసాగర
మాధవ ముకుంద హరి వరద మధుసూదన వృ
ద్ధ్యాధరధరణసమర్థ వి
రాధదమన వేంకటేశ రఘువీరా। 23

క॥ వాలికి సుగ్రీవునకు
ద్వేషపుఁ బగసాగఁ దమ్ము దెస దయ వాలిన్
దూలించితి సుగ్రీవుని
నేలించితి వేంకటేశ యింద్రాధిపా। 24

క॥ చింతాభారాలస యగు
వింతకి విభుకంఠార్త వెఱఁగింప హనూ
మంతు న్బంపవె సద్గుణ
వంతుఁడ శ్రీవేంకటేశ వైరివిదారా। 25

క॥ బలవిప్రముఖుల బహు
బలు లగు వానరుల గూడి పర్వతవితతిన్
జలనిధి బంధించితి వి
జయమునకే వేంకటేశ పావనివారా। 26

క॥ శంక యొకింతయు లేక వి
రంచిశ బలవిక్రమముల నలరారిన యా
లంకాధిపునిఁ ద్రుంచవె
శంకరనుత వేంకటేశ శత్రువిదారా। 27

క॥ శరదభ్రశుభ్రదేహ
స్ఫురణ దిశల నిండ సమరభూమిఁ బ్రలంబా
సురునిం దెగటార్చిన హల
ధరమూర్తి వేంకటేశ దైత్యవిదారా। 28

క॥ వరవాసుదేవలీల
ధరణీధర మఱఁదుల ననుఁ జూచితి విలసై
శరణాగతరక్షణ త
త్పరమతివై వేంకటేశ దైత్యవిదారా। 29

క॥ రోఁత యొకించుక లేక వి
శీతమతిన్ జన్నుఁబాలు పీల్చి విశాలిన్
బూతనను జంపవే శిశు
మూర్తివి, శ్రీవేంకటేశ కలుషవినాశా! 30

క॥ ముద్దులబాలుఁడవగు నీ
గద్దరితన మరసి రోటఁగట్టినఁ జెటి నా
మద్దులఁ గూల్చవె సర్వ వి
పద్దళనా వేంకటేశ భవభయనాశా! 31

క॥ హింసావిహారపరతరి
రంసాపరతంత్రహృదయ రణకర్కశునిన్
గంసుని జంపితి వైర నృ
శంసుని శ్రీవేంకటేశ శత్రువినాశా! 32

క॥ గోవిభుఁడు శిలావృష్టి
న్వావిరిఁ గురియఁగ మహాద్రి వడిఁ దాల్చి కడున్
గోవులఁ గావవె శ్రీవసు
దేవాత్మజ వేంకటేశ దితిజవినాశా! 33

క॥ గోపవధూజనములతో
నేప్రొద్దును గలసి మెలసి యిచ్ఛారతులన్
రేపల్లెవాడ నుండు ద
యాపర శ్రీవేంకటేశ యఘచయనాశా! 34

క॥ కాళీయభుజగరాజఫ
ణాళిన్ గౌతుకముతోడ నమరులు వొగడన్
లీలానటన మొనర్చిన
బాలుఁడవౌ శ్రీవేంకటేశ భవభయనాశా! 35

క॥ నారీమణి రుక్మిణికై
ఘోర రణమొనర్చి రాజకోటులతోఁ దగ
శూరత మెఱయఁగ గ్యాలకు
ధీర మణఁచు వేంకటేశ భీతివినాశా! 36

క॥ దారయు బిడ్డలు మిక్కిలి
దారిద్ర్యముచేఁ గృశించుతఱి విప్రుఁడు విం
జేరఁగ సిరుల నొసఁగితి
వౌరా శ్రీవేంకటేశ యఘచయనాశా! 37

క॥ సురసిద్ధసాధ్య కిన్నర
గరుడాదులు విక్రమంబు గణుతింప మురా
సురయుతముగ నరకనిశా
చరుఁ జంపవె వేంకటేశ శత్రువినాశా। 38

క॥ పాండుసుతుని క్రతువున భూ
మండలపతు లెల్లఁజూడ మదగర్వితుని౯
దండార్హుని శిశుపాలుని
ఖండింపవె వేంకటేశ కలుషవినాశా। 39

క॥ సంప్రధన కర్మశూరతఁ
దెంపరియౌ భీముచేత ధృష్టు నహంతా
సంపన్నుఁ జరాసంధునిఁ
జంపింపవె వేంకటేశ శత్రువినాశా। 40

క॥ దండితరిపు సైన్యంబగు
పాండవమధ్యమున కెలమిఁ బ్రాణసఖుఁడవై
ఖాండవము దహింపవె ముదము
జండప్రభ వేంకటేశ శత్రువినాశా। 41

క॥ గురుభీష్మాదుల చెంగటఁ
బరిషన్మధ్యంబునందుఁ బాంచాలికి వ
స్త్రరహితకును నంబరములు
గరుణింపవె వేంకటేశ కలుషవినాశా। 42

క॥ బంధురనిజవిశ్వాకృతి
గాంధారీ వల్లభునకుఁ గాన్పింపఁగ గ
ర్వాంధులు భయపడ దృష్టులు
సంధింపవె వేంకటేశ శత్రువినాశా! 43

క॥ కౌరవసేనాసముదయ
పారావారంబుఁ జొచ్చి బడబాగ్నిక్రియం
గారించు పృథాసుతునకు
సారథివౌ వేంకటేశ శత్రువినాశా। 44

క॥ దురమున గురులం బెద్దలఁ
బరికింపుచు శోకమోహభరితాత్ముఁడౌ
నరునకుఁ దత్త్వముఁ దెలిపిన
పరమపురుష వేంకటేశ భవభయనాశా। 45

క॥ ఇద్ధప్రకాశమగు నీ
బుద్ధాకృతి జనములకును బాహ్యముగాదే
శ్రద్ధాభక్తియుతంబుగ
విద్ధరణి న్వేంకటేశ యింద్రాదీశా। 46

క॥ తురగారూఢుఁడ వగుచును
గరవాలము చేతఁ బూని గల్క్యవతార
స్ఫురణన్ దురుష్కసేనన్
బరిమార్పవె వేంకటేశ భవభయనాశా। 47

క॥ దురితభవబంధచయ సం
హరణంబులు తరుణకిసల యాత్యరుణంబుల్
విరతము భజియించెద నీ
చరణంబులు వేంకటేశ శత్రువినాశా! 48

క॥ నీతో సమానదైవము
భూతలమునఁగాదు సకలభువనములందు
ద్ద్యోతింపఁ నుడు వేద
ఖ్యాతముగా వేంకటేశ కలుషవినాశా। 49

క॥ గురుఁడవు తల్లివి దండ్రివి
పరదైవం బీవె గాక పరులెవ్వరు నా
మొఱ విని కావఁగ సర్వే
శ్వర రావా వేంకటేశ శత్రువినాశా। 50

క॥ జగములను సృష్టిసేయఁగఁ
దగురీతిని బ్రోవ నడఁప దక్షుఁడ వీవే
నిగమాంత వేద్యరూపా
జగదీశా వేంకటేశ శత్రువినాశా। 51

క॥ నిగమములయందు గుప్తము
సుగమమె నీయెఱుక కడువిశుద్ధులు విబుధుల్
స్వగతముగ నెఱిఁగి తెలిపిరి
ఖగవాహన వేంకటేశ కలుషవినాశా। 52

క॥ దురితంబులు నీదగు సం
స్మరణంబునఁ దూలు నగ్ని సంస్పర్శముచేఁ
దూరుగాభులవలె వేఁడెద
శరణ మగుము వేంకటేశ శత్రువినాశా। 53

క॥ కరిరాజవరద నీదగు
చరితామృత మెలమిఁ గ్రోలి శాశ్వతపదవుల్
పురుహూతాదులు వడసిరి
కరుణింపుము వేంకటేశ కలుషవినాశా। 54

క॥ అణిమాద్యైశ్వర్యంబుల
నమవుపటిచి భక్తవితతి కతిముద మొప్పం
గను వైకుంఠ మొసంగవె
వనజాక్ష వేంకటేశ భవభయనాశా। 55

క॥ జనహితకృతి నార్తావన
ఘనమతి నతిధర్మరతి నకలుషాకృతి నిన్
వినుతించువ్రతివి విబుధులు
వినుతింతురు వేంకటేశ విశ్వాధీశా! 56

క॥ తరులందును గిరులందును
ఝరులందున ధరణి నాకసమునందుఁ జరా
చరములయందును నుందువు
నిరంతరము వేంకటేశ నిఖిలాధీశా। 57

క॥ నీకు న్వెలియగువస్తువు
లోకాలోకమ్ము దాటి లో వెలి నెందుఁ
లేకుండుట సర్వాత్ముఁడ
వై కలవో వేంకటేశ యఖిలాండేశా। 58

క॥ ఈశానబ్రహ్మాదులు
నీశాసనమువనుగాదె నిఖిలైశ్వర్య
శ్రీశాలు లగుచు వెలయుదు
రీశా శ్రీవేంకటేశ యింద్రాదీశా। 59

క॥ క్రూరుఁడ నవిచారుఁడ దు
ర్వారభవాంబుధి బడి దొరలుచున్నాఁడఁగా
దేరిచి దరిఁజేరిచి నను
దారి నడపు వేంకటేశ దైత్యవినాశా! 60

క॥ దీనుండను ముజ్జగముల
దీనదయాపరుఁడ వీవు దిక్కని మదిఁ దెం
పూనిన వేడుక నమ్మితి
శ్రీనిలయా వేంకటేశ శేషగిరీశా। 61

క॥ వారణరక్షణ ప్రియ భయ
హారణ భరితాంతరంగ యనవరతము సే
గోంన కోరిక లొసగ వ
దేరా శ్రీవేంకటేశ యింద్రాదీశా! 62

క॥ ధనసంపద యట్టి యా
వనసంపద మీనతెనె వంటివి వేఁడగా
వెనుకాడెద వీవిగా దర
మున వేఁడెద వేంకటేశ భువనాధీశా। 63

క॥ ధనికుల నెంతయు వేఁడినఁ
దృణమైన లభించ దడవి దొరకొనకున్నె
ఘనముగ ఫలమూలాదుల
వినువేఁడఁగ వేంకటేశ నిఖిలాధీశా! 64

క॥ మునుపటి జన్మమ్ములలో
ననువుగఁ దాఁజేసినట్టి యతిపుణ్యవశం
బునను భవద్భక్తుఁడగు
మనుజుఁడు శ్రీవేంకటేశ మాప్రాణేశా। 65

క॥ ఘనదారేషణ పుత్రే
షణ విత్తేషణ విమోహసంపాదితమౌ
వవటగా గుండెడి పురుషుఁడు
వినుఁ గనునే వేంకటేశ నిఖిలాధీశా। 66

క॥ హరి నీవె హరుఁడ నీవే
సరసిజోద్భవుఁడ నీవె శక్రుఁడ నీవే
ఖరకరుఁడవు శశి నీవే
పురుషోత్తమ వేంకటేశ భువనాధీశా! 67

క॥ ధర నీవె సలిల మీవే
శరయోనివి నీవె యనల సఖుఁడవు నీవే
ఖంవర్త్మ నీవె మురళీ
ధర మాధవ వేంకటేశ దైత్యవినాశా! 68

క॥ నిత్యానిత్యము లీవే
సత్యాసత్యములు నీవె సర్వంసహపైఁ
బ్రత్యక్షదైవ మీవే
నిత్యా శ్రీవేంకటేశ నిఖిలాధీశా! 69

క॥ సాక్షాత్కరించి కరుణా
వీక్షణములఁ జూడ వేర విధినుత లోకా
ధ్యక్షా యుపేక్ష సేయకు
మీక్షణమున వేంకటేశ యింద్రాధీశా। 70

క॥ రక్షింపు మిందిరావా
మాక్షిహృదయాబ్జమిత్ర యక్షీణదయా
రక్షిత మునిజన దానవ
శిక్షక శ్రీవేంకటేశ శేషగిరీశా। 71

క॥ అలమేల్మంగాగురుకుచ
కలశద్వయకుంకుమాంకకలితోరస్కా-
విలసన్మకుటశిరస్కా-
జలజాక్ష వేంకటేశ శత్రువినాశా। 72

క॥ కడుభక్తి తోడ వేఁడిన
విడనాడుట మేరగాదు విశ్వేశ్వర నన్
విడువకుమీ నీవేగతి
జలధిశయన వేంకటేశ శత్రువినాశా। 73

క॥ సిరిగలవాఁడ నటంచును
నిరవిగ నీ వెపుడు విఱ్ఱవీఁగెద వరయన్
దరిలేనివాని కొసఁగని
సిరి యేటికి వేంకటేశ శేషగిరీశా। 74

క॥ సిరి గల్గువారిచిత్తం
బరుణోత్పలభాతిమందు బర్హంబగు నీ
యురమున సిరియుండిన మది
గరఁగదు శ్రీవేంకటేశ కలుషవినాశా। 75

క॥ శ్రుతిదూర మైనతోఁగని
తతిచే గర్వితుఁడ నగుచు ధరణీస్థలి ని
చ్చ్యుతిఁ గాంచితి నే నరయఁగ
నతినింద్యుఁడ వేంకటేశ యఘచయనాశా। 76

క॥ నీదారయు నీకొమరుఁడు
నీదగువాహనము లోకనింద్యగుణములన్
వా దార్జించినవారలు
గాదా శ్రీవేంకటేశ కలుషవినాశా। 77

కం॥ నీయాల తలిచ్చంచల
మాయయుఁ దా విలిచియున్న మనుజుని ఘనునిఁ
జేయును, బోయిన నిచుని
జేయును, శ్రీవేంకటేశ శేషగిరీశా! 78

కం॥ నీతనయుండగు మదనుం
దాతగుణశశాంకమౌళి కపకారకుఁడై
భూతిగఁ జేయఁబడె విప
రీతముగా వేంకటేశ ప్రచయనాశా! 79

కం॥ నీవాహన మగు ఖగపతి
సేవావళి కన్నమైన దివ్యామృతముఁ
వావిరి దొంగిలెఁదే మును
కేవలముగ వేంకటేశ కల్మషనాశా! 80

కం॥ నీ నాభికమలోద్భవుఁ
డైన విధాతృఁడు గుణాఢ్యు నధికుని నాయు
ర్హీనునిగఁ జేయఁడే మఱి
దీనునిగను వేంకటేశ దితిజవినాశా! 81

కం॥ నీవంటి మాయవానిఁ
భూవలయమునందు నెందుఁ బొడగన మా గౌ
రీవల్లభు మోహితునిం
గావింపవె వేంకటేశ కలుషవినాశా! 82

కం॥ సురలును దైత్యులు గూడుక
శరనిధి మథియించువేళ జనియించిన యా
పరమామృత మమరులకును
గణింపవె వేంకటేశ కలుషవినాశా! 83

క॥ మోహినివై పూర్వము దు
ర్మోహాంధులఁ జేయలేదె మునులను హరువిశా
సాహస మదేమి నీకు ని
రీహా శ్రీవేంకటేశ యింద్రాదీశా! 84

క॥ దాసుని నను విడనాడిన
దాసావనబిరుదు నీకు దబ్బఱ గాదే
శ్రీసతి నిసన్నిధి సం
వాస మొసఁగు వేంకటేశ వనజాధీశా। 85

క॥ దానగుణ మించు కేనియు
గానక ధనవంతుఁడైన కఠలోభిని స
మ్మానించు జడుఁడు నిన్నును
ధ్యానింపఁడు శ్రీవేంకటేశ దైత్యవినాశా। 86

క॥ వర్ధిజీవన మిలఁ బెం
జెద్దతన మటంచు మునులు చెప్పఁగ వినమే
వర్ధికాసులు గొను టది
దొడ్డతనమ వేంకటేశ దురితవినాశా। 87

క॥ ధనవంతుఁడయ్యుఁ బండిత
జనములఁ బోషింపలేని జనుఁడు జఘన్యం
డను నపదూఱుం జెందక
ఘనుఁడగునే వేంకటేశ కలుషవినాశా! 88

క॥ ధనమార్జించినతఱి స
జ్జనులను బుధజనులను సాధుజనులను రక్షిం
చినవాఁడె ధన్యుఁడగు కవి
జనసుత శ్రీవేంకటేశ శత్రువినాశా। 89

క॥ పరులకు నుపకృతిసేయవి
వరుజన్మము తల్లికడుపునకుఁ జేటు సుమీ
పరధర్మము పరహితమే
పురుషోత్తమ వేంకటేశ భువనాధీశా। 90

క॥ పరసతులందోష మెన్నక
పరభామను జూచి తనదుభగినికి సుతకు౯
బరి యనుకొను నరుఁ డుత్తమ
పురుషుఁడు శ్రీవేంకటేశ భువనాధీశా। 91

క॥ అరయఁగ బరోపకారము
పరధర్మము దానియట్లై పరపీడనము౯
బరమాధర్మము ధర్మే
త్తరత నొసగు వేంకటేశ దైత్యవినాశా। 92

క॥ ఎఱఁగెఱఁగి చెడుగుచేసెడు
కొఱగాని దురాత్ము నెట్లొకో సరిదిద్ద౯
జఱుకత్తిచేతఁ గఱ కఱ
నఱుకవలెనొ వేంకటేశ నాకాధీశా। 93

క॥ నీపాదకమలసేవా
వ్యాపారతఁ జెలఁగుచున్నవాని కసాధ్యం
బేపట్లను గలుగదు భువి
లోపల శ్రీవేంకటేశ లోకాధీశా। 94

క॥ సురుచిరలీల౯ జగముల
కిరవగు గర్భంబుగలుగు నీశ్వర నీకుం
ధరణీస్థలి నను బ్రోచుట
భరమా శ్రీవేంకటేశ భవభయనాశా। 95

క॥ అరమరవేయక నన్నుఁ
బరిచరుఁగాఁ జేసికొనుట బహుభంగుల నీ
పరిపూర్ణత్వమునకుఁ దగు
సరణియె శ్రీవేంకటేశ శత్రువినాశా। 96

క॥ జడమతిని దోషిని నా
యెడ నేరములెన్నె దేమి యిల జనకుఁ దొగిఁ
గొడుకుఁ మూర్ఖుని విడుచుట
నడవడియే వేంకటేశ నాగగిరీశా। 97

క॥ పరసద్గుణముల మెచ్చుచుఁ
బరసంపద కిష్టపడుచుఁ బరనిందాదుల్
తొలఁగినవాఁడిమ్మహి న
త్పురుషుఁడనం బరగుగాదె భువనాధీశా। 98

క॥ నీనామశతము పేర్కొనఁ
గా నీపైఁ బద్యశతము గల్పింపంగా
మానస ముప్పొంగెను నీ
ద్యానార్థివి వేంకటేశ ధర్మోద్దేశా। 99

క॥ కింకరకల్పకమా భవ
సంకటహరనామ శేషశైలస్థేమా
అంకిత మిది గొను మోంకా
రాంకూరా వేంకటేశ యఖిలాండేశా। 100

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## వేంకటాచలధామతారావళి

* * *

క॥ శ్రీమహిళామహిమహిళల
తోమము( బోషింపవచ్చితో నే(డైనన్
బ్రేమమున సజలజలద
శ్యామలతనుధామ వేంకటాచలధామా. 1

క॥ రావయ్య మేడుగొండల
దేవు(డవా శరణు శరణు దివిషమతాహం
భావనమనపావనజన
తావనఘననామ వేంకటాచలధామా. 2

క॥ నే నెక్కడ మీ విభవము
దా నెక్కడ నేర్చి పొగడ( దరమా నాకున్
దానవకులకాననకిల
నానవబలధామ వేంకటాచలధామా. 3

క॥ అవధారు దేవ భవదభి
నవకవన మొనర్చ నేర్చు నా కొసగుము దా
నవవనదావీభవదా
హవబాహాస్థైమ వేంకటాచలధామా. 4

క॥ కోరినవరాలరాయు(డ
వౌరా! దుర్నిగ్రహాగ్రహగ్రహితధరా
ధారమహోదారమహో
దారమహోద్దామ వేంకటాచలధామా. 5

క॥ అమ్మమ్మ రాజసం బిటు
రమ్మని మమ్ముఁ జేరదీయ రాదా యసురీ
ధమ్మిల్లా మోదభిదా
హమ్మహవిస్ఫూమ వేంకటాచలధామా. 6

క॥ భవదంఘ్రిద్వయసేవా
ప్రవణులఁ గావింపవా దురాత్ముల మగు మ
మ్మవిరళభవాంబుధిపజగ
దవనమహోద్దామ వేంకటాచలధామా. 7

క॥ తొలుపలుకు గిలుకుపావలు
గులుకుభవత్పదయుగం బకుంఠితభక్తిగా
గొలుతుఁ ద్రిభువనపాలా
హాలదసురవిరామ వేంకటాచలధామా. 8

క॥ శరణాగతాను భావన
బిరుదాంకుఁడ వీవు దదేల పిలిచిన దయతో
నరుదే వరిరంహస్సం
హరణరణస్థేమ వేంకటాచలధామా 9

క॥ ఎపుడును శరణాగత వ
జ్రపంజరపు బిరుదుదాల్పు రాజవుగా మ
మ్మిపుడేల తేలఁ జూచెద
వపరిమితస్థేమ వేంకటాచలధామా. 10

క॥ నీబంటనె మామ్మాటికి
నీబంటనె వేఱొకండనే జగదవన
శ్రీబంధ బంధురాంఘ్రి మ
హాబిరుదోద్దామ వేంకటాచలధామా. 11

క॥ దాసుని యిల్లా లలసిన
యోసామీ కొంచె మనక యుప్పరతట్టల్
మోసితి వట భక్తార్తిని
రానరసోద్దామ వేంకటాచలధామా. 12

క॥ మెచ్చెదవుగాక భక్తుల
కిచ్చెద వీరావిపదవు లిందుమ నందుగా
గచ్చుగఁదిరిగెద వళిల వి
యచ్చరవిస్మిమ వేంకటాచలధామా. 13

క॥ ఒకటానోచనిగొల్ల
లికి బిడ్డల నిత్తువట భళి జగముల వి
వొకఁడవె దైవశిఖామణి
వకలుషగుణధామ వేంకటాచలధామా. 14

క॥ ముజ్జగముల నేలెదు నీ
బొజ్జకుఁ జేరుళ్ల బియ్యపుందళిగ లయో
సజ్జాయె బ్రతుకు సమిదుద
యజ్జయగోష్ఠిమ వేంకటాచలధామా. 15

క॥ ఎల్లప్పుడు నీతోమని
పళ్లెరముల నారగించు బల్ జాణవు చే
సళ్ల వట పోయి వేఁడెద
మల్లదె నీలేమ వేంకటాచలధామా. 16

క॥ ఇల్లిల్లు దిరిగి నీవొక
చెల్లవికానునకు నైనఁ జే సాచెదు హ
ల్లల్లసిరులెల్ల నొసగెదు
నల్లదె నీలేమ వేంకటాచలధామా. 17

క॥ వేసరక వర్ది కామిం
కాసులచే నింత లిబ్బి గట్టెద నిఁక నీ
యానవలెఁ గాదె యడియని
యాసయు నోరామ వేంకటాచలధామా 18

క॥ అడియాల మెఱుఁగ నీ వడు
గడుగుం దండాలపామివా దండము నీ
యడియఁడను నీవె మాకొంద
యఁడ వసురవిరామ వేంకటాచలధామా. 19

క॥ కలకాలము నాపద్రొము
క్కులు సంపద మఱపు లేలొకోయని కొదవల్
దలఁచకు మాశ్రితరక్ష
హలహలికోద్దామ వేంకటాచలధామా 20

క॥ విగ్రాహ్యుఁడ నేనైన న
నుగ్రహవదపాంగములఁ గనుంగొను మతి దు
ర్నిగ్రహమహాగ్రహగ్రస
నాగ్రహహృన్నామ వేంకటాచలధామా. 21

క॥ భూతప్రేతపిశాచ
వ్రాతంబులు దొలఁగవా భవత్పదరేణు
వ్రాతంబు సోకినను జగ
దాతంకవిరామ వేంకటాచలధామా 22

క॥ వేంకటపతి వేంకటపతి
వేంకటపతి యనినఁ దొలఁగవే గ్రహశంకా
తంకంబు లఖిలజగద భ
యంకరశుభనామ వేంకటాచలధామా. 23

క॥ పలుమఱును వెక్కివేసం
బలు పన్నక పీడుసముద్రమున నాదెడు వ
న్నలపెటిపి దాలు చిక్క వసు
మలఘుదయారామ వేంకటాచలధామా. 24

క॥ వెనువెంట వచ్చువారల
ననుపుటకై తడసెదేని యమకింకరులం
జనపాంచజన్య మపు డొ
య్యనవొత్తుము ప్రేమ వేంకటాచలధామా. 25

క॥ మంగళ మలమేల్మంగకు
మంగళ మలమేలుమంగమగనికి నని మీ
మంగళ మేమఱ మెద నను
రాంగణిఁ బ్రోవుమ వేంకటాచలధామా. 26

క॥ శ్రీమదఖిలాండకోటి
స్వామివిగా మాకుఁ గులముసామివిగా యీ
మామీఁది సమత చూపవె
మామయహృన్నామ వేంకటాచలధామా. 27

క॥ ఘటియించె హారముగ నావేం
కటపతి నీపేర నొక చొకాటపుఁ గృతి త
ద్ఘటకాగ్రేసరుఁడవు నీ
వట కపటవిరామ వేంకటాచలధామా. 28

తర్కశిరి వేంకటాద్రిగారి పేరిట (సంస్కృతోదాహరణ) తెలుగు పద్యగతి

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## పంకజాతభవాండేశ శతకము

సీ॥ శ్రీమత్త్వదంఘ్రిరాజీవసేవాసక్తి
నిరతంబు నామది నిలుపవయ్య
శ్రవణేంద్రియముల మీ సచ్చరితామృత
మధుధార లానఁగా మలుపవయ్య
నేత్రద్వయంబు మీ నిరుపమసౌందర్య
విభవ మీక్షింపఁ గావింపవయ్య
సతతంబు జిహ్వ మీపతితపావననామ
కీర్తన సలుప శిక్షింపవయ్య

తే॥ యేను నీకన్న నితర మే మెఱుఁగ నెందు
దాసుఁడఁగ నన్ను నాత్మలోఁ దలఁపవయ్య
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ!

సీ॥ పదపద్మరజముచేఁ బాషాణమైన తా
పసకాంత కలుషంబుఁ బాపినావు
శరణు సొచ్చిన విభీషణు విపక్షముజెం
దవక కృపాదృష్టి మనిచినావు
ఆర్తయై వేఁడినయంతనే పాంచాల
కన్యకమానంబు గాచినావు
మకరిపాల్పడినసామజము కుయ్యిడిన నా
లించి వే దాని రక్షించినావు

తే॥ నన్ను నారీతిఁ బ్రోవు మనాథనాథ
నీకు నే నన్యుఁడనుగాను నిజముగాను
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాందేశ వేంకటేశ। 2

సీ॥ కల్పాంతమున బ్రహ్మ కనుమూసి నిదురింప
సోమకుండను రాక్షసుండు కడఁగి
నిగమము ల్ముచ్చిలి నీటిలోఁ జొచ్చిన
జలచరరూపమై పరభసమున
దైత్యునిఁ బోనీక తరిమి గర్వము చించి
విపులవేదమ్ముల వెలికిఁ దెచ్చి
సత్యలోకంబునఁ జతురాననున కిచ్చి
చెలఁగి లోకములు రక్షించినట్టి

తే॥ లోకరక్షకుఁడవు భువనైకవంద్య
నన్ను రక్షించు టొకప్రయత్నంబె నీకు
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాందేశ వేంకటేశ। 3

సీ॥ అమరులు దైత్యులు నమృతంబుఁ గొనుటకై
మందరనగమును మంథదండ
కమ్ముగాఁ జేసి కొంకక సుధాంబుధివైచి
తవిలి వాసుకిఁ దరిత్రాడు సేసి
యిరుగడ గైకొని గరిమతోఁ దరువంగ
బ్రుంగన శైలంబు గ్రుంగఁ జూచి
కమఠరూపంబునఁ గరమొప్పి శైలంబు
ధరియించినట్టి శ్రీధరుఁడ వీవు

తే॥ నీకు సంరక్షకులు లేరు లోకమునను
నన్నుఁ గృపతోడఁ బ్రోవుము నలిననేత్ర
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాందేశ వేంకటేశ! 4

సీ॥ కశ్యపాత్మజుఁడైన ఖలుఁడు హిరణ్యాక్షుఁ
డాదికాలంబున నతులశక్తి
ధరణి గైకొని రసాతలమునకును బాఱి
మాటెందు లేకుండ మఱియుచుండ
యజ్ఞవరాహమై యవతరించి విశాల
ఘనగదాహతి మస్తకంబు దునిమి
కావగొమ్మున ధరిత్రి గొనివచ్చి నీటిపై
నిలువంగఁ దనబల మ్మలవఱించి

తే॥ విశ్వ మొగి నుద్ధరించిన విభుఁడ వీవు
నీకు నఖిలంబు మ్రొక్కెడ నిగమవేద్య
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ। 6

సీ॥ భ్రాత వధించిన పగఁదలంచి హిరణ్య
కశిపుఁడు ఘోరదుర్గముల కేఁగి
తపమాచరించి విధాతచే వరముల
గొని మహాదుష్టుడై తనుబు విరిగి
తనయునిఁ బ్రహ్లాదు ననుపమచారిత్రు
భాగవతశ్రేష్ఠు బహువిధముల
హింసింప మనుజమృగేంద్రరూపము దాల్చి
కదిసి విపక్ష వక్షము పగుల్చి

తే॥ తునిమి భక్తునిఁ గాచిన ఘనుఁడ వీవు
నిన్ను బ్రహ్మకు నైన వర్ణింపఁదరమె
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ!

సీ॥ బలి యను దైత్యుండు బలమదమునఁ దోలి
నాకంబు గైకొని ప్రాకటముగ
మూఁడులోకంబుల ముదముతో వెలుఁగఁగ
నదితితపంబున కాత్మ మెచ్చి

వామనరూపమై ప్రేమతో నుదయించి
బలిని దానము మూఁడు పదము లడిగి
ముల్లోకములు నిండి మొనసి వైరోచను
బంధించి పాత్రకిఁ బదవి యొసగి

తే॥ సర్వభక్త శరణ్యుఁడ వనఘచరిత
నిన్ను నుతియింప శక్యంబె నీరజాక్ష
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ! 7

సీ॥ భార్గవకులమునఁ బావనుండై నట్టి
జమదగ్ని సుతుఁడవై జననమంది
తండ్రినిఁ జంపినదారుణకర్మునిఁ
గార్తవీర్యార్జునుఁ గదిసి వేయు
చేతులు పరశువుచేఁ ద్రుంచి పొలియించి
రాజవంశములు నిర్వంశములుగఁ
జేసి ధారుణి యెల్ల భూసురులకు దాన
మిచ్చినరాముఁడ వీవ కావె

తే॥ నిను నుతింపంగ వశమె శేషునకు నైన
విమలచారిత్ర సంపుల్లకమలనేత్ర
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ! 8

సీ॥ పౌలస్త్యుడైన రావణుఁడు బ్రహ్మను గూర్చి
తపము గావించి విధాతవలన
వరములు గైకొని సురుల బాధింపంగ
నమరులు మునులు మిమ్మాశ్రయించి
తమపడ్డబన్నముల్ తగ విన్నవించిన
భువనముల్ రక్షించ బుద్ధిఁ దలఁచి

దశరథాత్మజుఁడవై ధారణి జన్మించి
దశకంఠుబలసహితంబుగాగ
తే॥ వసుధఁ గూల్చిన యా రఘువరుఁడ వీవ
యేను నీమహిమం బెన్న నెంతవాఁడ
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ! 9

సీ॥ ధర్మిణి దుష్టవర్తనుల మోవఁగలేక
బ్రహ్మపాలికి నేఁగి బాధపడిన
దృహిణుండు వసుమతీసహితంబుగా మిమ్ముఁ
జేరి ప్రణామముల్ చేసి వసుధ
రక్షింపు మని వేఁడ రాజవంశంబున
వసుదేవసుతుఁడవై వెస జనించి
ఖలులైన ధారుణీశుల నెల్లఁ బరిమార్చి
భూభార ముడిపిన పుణ్యమతివి
తే॥ రాముఁడవు నీవె కావె పురాణపురుష
విష్ణు వర్ణింప శక్యమే విర్మలాత్మ
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ! 10

సీ॥ త్రిపురదైత్యులు ధారణీసాధువంముచే
సురల కసాధ్యులై యురుబలమున
మూఁడులోకములకుఁ గీడాచరింపుచు
జరియింప నీక్షించి హరుని రథికు
గావించి సారథిగాఁ బద్మజు నమర్చి
నీవు బాణంబవై నేర్పు మెరసి
రాక్షసస్త్రీ పతివ్రతము భంగము సేయ
తలఁపున బౌద్ధావతారమెత్తి

తే॥ పౌరకాంతలనియమముల్ పాపి పురము
లొకటిగాఁ గూర్చి కాల్చిన యోధవీవు
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ! 11

సీ॥ కలియుగాంతంబున ఖలులు రాజ్యముసేయ
సకలధర్మములు నష్టంబు లగుచు
పాపభూయిష్ఠమై బ్రాహ్మణుల్ వ్రాత్యులు
రాజులు తస్కరప్రాయు లగుచు
వర్తింప శ్రుతులను వరనదీజలము లు
త్పన్నంబులై మహాక్షామడాంబ
రంబుల ధరణీతలంబు తల్లడమందఁ
గల్కిరూపము దాల్చి ఖడ్గధారఁ

తే॥ పాపకర్ముల నెల్లను రూపుమాపి
ధర్మమవనిఁ బ్రతిష్ఠించి తనరె దీవు
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాత భవాండేశ వేంకటేశ। 12

సీ॥ జగతి పాదము లాకసము నాభి విశ్వాస
మనిలుండు రవిచంద్రు లక్షియుగము
దిశలు కర్ణంబులు దివి శిరం బనలుండు
వదనంబు జలములు పాణియుగము
జంగమస్థావరసహితమై యున్న యీ
విశ్వంబు నీకుక్షి విమలచరిత
ఆద్యంతరహితుఁడ వనదృశుండ వనంతుఁ
డవు నచ్యుతుండవు భవవిదూర

తే॥ విశ్వమంతయు నీమూర్తి వేఱలేదు
నిన్ను శరణంబు వేఁడెద నిష్కళంక
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ। 13

సీ॥ నీ పదాంబుజములు నిత్యంబు పూజ గా
వింప నికరముల పెం పదేల
ప్రేమతో నీచరిత్రామృత మనుదినం
బానంగలేని యవ్వీను లేల
నీదివ్యనామంబు నిరతంబు పఠనంబు
సేయంగలేని యీజిహ్వ యేల
నీయుత్సవములకుఁ బాయనిభక్తితో
నడవకయున్న యియ్యడుగు లేల
తే॥ నిన్నుఁ గనువేడ్కఁ జూడనికన్ను లేల
యిన్నియును జిత్రరూపంబు లెన్ని చూడ
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ। 14

సీ॥ నీపదాంభోజముల్ నిశ్చలహృదయుఁడై
యతిభక్తిఁ బూజ సేయంగవలయు
పావనంబైన మీ పాదపద్మములకు
ముదమొప్ప నిలఁబాగి మ్రొక్కవలయు
పాపహరంబు మీపాదాబ్జతీర్థంబు
లేపార జిహ్వయం దిడగవలయు
నీపదాబ్జార్చిత నిర్మలతర తుల
సీదళం బెలమి భక్షింపవలయు
తే॥ వినతుఁడై మిమ్ము శరణంబు వేఁడవలయు
కలుషములఁబాసి మిముఁజేరి వెలయవలయు
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ। 15

సీ॥ నీచరిత్రంబులు నిరతంబు వినువాఁడు
వసుధాధిపత్యంబు వాంఛపడఁడు
నీపాదకమలసేవాపరుం డగువాఁడు
స్వర్గభోగంబులవరకుఁ జనఁడు

నీదివ్యమంత్రమే నిష్ఠగాఁ గలవాఁడు
చక్రవర్తిత్వంబు సరకుగొనఁడు
నీమూర్తి నాత్మలో నేర్పునఁ గనువాఁడు
బ్రహ్మలోకసుఖంబు భ్రాంతిపడఁడు
తే॥ కల్పవృక్షంబు ముంగిట గలుగువాఁడు
అడవి నున్నట్టిఫలముల కాసపడునె
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాందేశ వేంకటేశ। 16

సీ॥ కరుణారసాపాంగ ఘననిభశ్యామాంగ
పతగరాజతురంగ ధృతరథాంగ
పావనచారిత్ర పద్మజస్తుతిపాత్ర
శంకరసన్మిత్ర జలజనేత్ర
పతితపావననామ జితదానవస్తోమ
పాలితసుత్రామ భవవిరామ
జలనిధిగంభీర సద్భక్తమందార
నిరుపమాకార వర్ణితవిహార
తే॥ సంతతోల్లాస సజ్జనస్వాంత వాస
సర్వలోకేశ మునిజనసన్నిదేశ
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాందేశ వేంకటేశ। 17

సీ॥ అన్య మెఱుంగక యహరహంబును భవ
త్కైంకర్యమునఁ బ్రొద్దు గడపవలయు
వితరవాంఛలు మాని సతతంబు నీకథా
సుధ కర్ణపుటముల జుఱ్ఱవలయు
నీవె దైవంబని నెఱనమ్మి సకలార్థ
సంపత్తి నీకు నర్పింపవలయు

ధర్మార్థకామము ల్దలఁపక నీదివ్య
పదమున కయినంబు వెదకవలయు

తే॥ నీకృపకుఁ బాత్రభూతుఁడై నెగడవలయు
నిన్నుఁ జేరంగఁ గోరుప్రపన్నుఁ డెపుడు
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ। 18

సీ॥ పరమేష్ఠిమతిపాత్ర నిరుపమచారిత్ర
శశిదివాకరనేత్ర శ్యామగాత్ర
సురమునీశ్వరగేయ పరనూపురామ్నాయ
దళితదైతేయ పద్మాసహాయ
కాకుత్స్థకులదీప ఖండితహరచాప
విశ్వస్వరూప రవిప్రతాప
సర్వలోకాధార సద్గుణాలంకార
శ్రుతిగుహాసంచార నుతవిహార

తే॥ సంతతోత్సాహ విజితదుర్జనసమూహ
సమరముఖదేవతాభీమ సార్వభౌమ
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ। 19

సీ॥ క్షీరాబ్ధిమధ్య వీచీడోలికాలోల
పన్నగాధీశతల్పంబునందు
పద్మావసుంధరాభామామణులు ప్రొద
పంకేరుహంబుల పరిచరింప
కామకోటిప్రభాతాపమానానూన
కోటీరకాంతులు కొమరు మిగుల
శ్రుతిచతుష్టయము సంస్తుతు లోలిఁ జేయింప
యోగనిద్రారతి నొప్పుమిగులఁ

తే॥ బవ్వళించిన నీమూర్తిఁ బ్రతిదినంబు
భావమునఁ జేర్చి మ్రొక్కెద దేవదేవ
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాందేశ వేంకటేశ! 20

సీ॥ మహితజాంబూనదమణికిరీటద్యుతుల్
రవికిరణంబులఁ గ్రమ్మరింప
నవరత్నమయదివ్యనక్రకుండలకాంతి
గండభాగంబుల మెండుకొనఁగ
కంఠభాగవిలగ్న కౌస్తుభమాణిక్య
దీధితుల్ దిక్కులఁ దేజరిల్ల
రమణీయమౌక్తిక రత్నహారవినూత్న
తరళద్యుతు ల్వక్షస్థలమునిండ

తే॥ యురమునం దలమేల్మంగ మురుపుసూప
నిలిచియున్నట్టినీమూర్తిఁ గొలుతునెపుడు
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాందేశ వేంకటేశ! 21

సీ॥ పన్నగాధిపతల్ప పావనసంకల్ప
భవతూలకృతశిల్ప బహుపరాకుఁ
శాతకుంభదుకూల సవమలగుణజాల
పద్మాలయాలోల బహుపరాకు
నిగమాగమస్తోత్ర నిరుపమచారిత్ర
పద్మజస్తుతిపాత్ర బహుపరాకు
ధారాధరశ్యామ దళితాసురస్తోమ
పార్వతీనుతనామ బహుపరాకు

తే॥ దేవదేవ పరాకు మీసేవకుఁడను
నీవె దిక్కనియున్నాఁడ నిష్కళంక
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాందేశ వేంకటేశ! 22

సీ॥ నవమోహనాకార నతజనమందార
సర్వలోకాధార శరణుశరణు
కాంచనాచలధీర కందర్పసుకుమార
జలనిధిగంభీర శరణుశరణు
ధవలశైలపవిత్ర పరహితచారిత్ర
సురగణాహితమైత్ర శరణుశరణు
కరుణారసాపాంగ ఖగనాయకతురంగ
కరధృతోగ్రరథాంగ శరణుశరణు

తే॥ నీకు శరణని వేఁడెద లోకనాథ
కరుణఁ జూడుము నన్ను నోసురశరణ్య
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ। 23

సీ॥ శరణాగతత్రాణబిరుదు నీదై యుండ
నన్యుల శరణని యనఁగ నేల
భక్తులపాలికల్పద్రుమం బీవయై
విహరింప నన్యుల వేఁడనేల
పాపఘ్ని గంగ మీపాదపద్మంబున
వెలసిల్ల తీర్థముల్ వెదకనేల
పరగ లోకములకుఁ బ్రభువ నీవై యుండ
నిలమానవులఁ జేరికొలువనేల

తే॥ నిన్నె నెఱనమ్మియున్నట్టి నేర్పులకు
కొదవ లేమైనఁ గలదె సంపదలెకాక
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ! 24

సీ॥ బ్రహ్మకల్పంబున బ్రహ్మాండమంతయుఁ
బొలుపేది నీయందుఁ గలయుటయును
జలనిధు లన్నియు గలసి యేకార్ణవం
బై కడలెత్తి మిన్నంది మ్రోయ
బాలుండవై వటపత్రపుటంబునఁ
బవళించి యుండగ బ్రకృతి నిన్నుఁ
బ్రార్థింప నీనాభి పంకజంబునఁ జతు
రాననుఁ బుట్టించి యతనివలన

తే॥ విశ్వమెల్ల సృజించినవిభుఁడ వీవు
నీకు సరివేల్పు లెవ్వరు లోకములను
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ! 26

సీ॥ కంజాక్ష నీపాదకమల తీర్థమునకు
సకలతీర్థంబులు సాటిగావు
కమలేశ నీనిత్యకైంకర్య మహిమకు
సకలయజ్ఞమ్ములు సాటిగావు
సదయాత్మ నీమూర్తి హృదయమం దిడుటకు
సకలతపంబులు సాటిగావు
కేశవ నీనామకీర్తనంబు కిల
సకలధర్మంబులు సాటిగావు

తే॥ నిన్ను సేవించుమానవు లెన్నటికిని
భవము నొందరు నీదివ్యపదముచేరి
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ! 26

సీ॥ నీనాభికమలంబులో నుద్భవించి లో
కంబులు సృజియించెఁ గమలభవుఁడు
గంగ నీ పాదపంకజమున జనియించి
వసుమతి యెల్లఁ బావనముఁ జేసె
నామ్నాయములు నీముఖాంభోజమున సంభ
వించి విశ్వంబున వినుతికెక్కె
భవుఁడు నీనామజపప్రభావంబున
గళమునందు వహించెఁ గాలకూట
తే॥ మనవు నీ పాదపంకేరుహాశ్రితులకు
సకలలోకంబులందు నసాధ్య మెద్ది
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ! 27

సీ॥ నీయాజ్ఞ తలఁదాల్చి నిరత మాదిత్యుండు
మేరుప్రదక్షిణం బారఁ జేయు
నీయాజ్ఞ యెదనిల్పి నీరధుల్ చెలియలి
కట్టదాఁట వెఱఁచు గాకయుఁడు
నీయాజ్ఞ నవిళంబు వాయుదేవుం డొక్క
చోట నిల్వక యెల్లచోఁ జరించు
నీయాజ్ఞ నాత్మలోఁ బాయక మృత్యువు
పాటివచ్చుచునుండు భయమువోద
తే॥ విశ్వమెల్లను నీయాజ్ఞ వెలయు నెపుడు
విశ్వమయుఁడవు నీవు యోగీశ్వరేశ
శేషశైలాగ్రవాస లక్ష్మీనివాస
పంకజాతభవాండేశ వేంకటేశ। 28

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## వేంకటశైలనాయకశతకము

చ॥ దురితములెల్ల విదల్ప భవదుఃఖములెల్ల హరియింప నీవసుం
ధరకును నీ విలాసము విధానముగాఁ గనుపింపఁజేయ సుం
దరమగు నీ స్వరూపము ముదంబునఁ జూపిన స్వామి శౌరి సత్
కరుణను నన్నుఁ గావు మిఁక గట్టిగ వేంకటశైలనాయకా! 1

చ॥ అతులితఘోరదుష్కృతము లన్నిఁటికిం గలి పట్టుఁగొమ్మ స
ద్గతిఁ గనలేని యీ నరులఁ గావఁగ దిక్కెవరింక నంచు లోఁ
గుతుకము మీఱ దర్శనము కుంభినికెల్ల ననుగ్రహించితౌ
సతతము నన్నుఁ గావు మిఁక సద్గుణ వేంకటశైలనాయకా। 2

ఉ॥ పావనమైన మీచరణపద్మయుగంబు నిరంతరంబుగన్
భావమునందు నిల్పుకొని ప్రస్తుతిసేయుచునున్న నాయెడన్
దేవర యింత దాఁకఁ గరుణింపమికిం గత మేమి తెల్పు రా
జీవభవామరాశ్రితవశీకర వేంకటశైలనాయకా। 3

చ॥ శరణని నీకు మ్రొక్కితిని జాలముసేయక నీవు నాయెడన్
పరమకృపన్ వహించి ననుఁబాయక నాకలుషంబు లన్నియున్
దురముగఁ జేసి నీచరణతోయజయుగ్మముఁ జూపినంతటన్
వెరవుగ నిన్నె కొల్తు నిఁక వేడుక వేంకటశైలనాయకా। 4

చ॥ కురుపతి యా సభాస్థలిని గోకలు దోచిన భీతిచేత శ్రీ
హరి ననుఁ గావుమంచు మది నార్తిని వేఁడినయంతలోన మీ
కరుణనె యక్షయంబయిన కాంచనచేలము లద్భుతంబుగా
విరివిగ రావె ద్రౌపదికి వింతగ వేంకటశైలనాయకా। 5

ఉ॥ తోయజనేత్ర భక్తజన తోయజమిత్ర రమాకళత్ర ది
వ్యాయుధపీలగాత్ర మునివర్గపవిత్ర పురారిమిత్ర కొం
తేయసహాయమాత్ర నగధీరవిరించిసుపుత్ర భవ్యనా
రాయణ హేమసూత్ర మునిరాజిత వేంకటశైలనాయకా। 6

చ॥ కలియుగరాజపై ఖలులగర్వ మడంచి యశంబు మీఱఁగా
జలు గొని వర్ధిరూకలను సన్నిధిలోపల విప్పఁజేసి భూ
వలయము నేలి భక్తపరివారము అందఱిఁ బ్రోచుచుంటివో
భళిభళి। నన్ను నీవు పెడఁబాయకు వేంకటశైలనాయకా। 7

ఉ॥ దండము పద్మనాభ మురదానవమర్దన మోహనాంగ కో
దండశరవ్రజాంగద సుదర్శననందకధారి దేవ మా
ర్తాండశతప్రతాప వినతాసుతవాహన మందహాస వే
దండనగారిపాల దురితాంతక వేంకటశైలనాయకా। 8

ఉ॥ సారెకు బొడ్డుమల్లె విరజాజులు మల్లెలు పారిజాత ప
న్నీరుసుగంధపుష్పములు నీటుగలంగరు నిల్వుటంగి క
స్తూరిసువాసనాత్తరు కపూరసుమిశ్రితచందనంబు శృం
గారపు నీశరీరపువిగారముదోఁప ధరించి యుండఁ బ
ల్మారును నీకు మ్రొక్కెదను మాధవ వేంకటశైలనాయకా। 9

చ॥ ఖరకరకోటితేజ ఘనకాయ శశాంకముఖప్రభాంకభా
సుర దివిజార్చితాంఘ్రియుగశోభితరత్న కిరీటకుండలా
భరణ విశాలవక్ష భవబంధ విమోచన మోక్షదాయకా
స్మరశతకోటిరూప మునిసన్నుత వేంకటశైలనాయకా। 10

చ॥ వసుమతి వింతదాఁక బలు వర్షములన్ జననంబులందితిన్
విసువుజనించె సంసరణ నీరధివింకెటు దాఁటనేర్తుమా
నసమున నీవె తోఁచితివి నమ్మితి నిన్ గడతేర్చుమయ్య వన్
[illegible]రుహనేత్రభక్తులకుఁ బెన్నిధి వేంకటశైలనాయకా। 11

ఉ॥ ఆనకు మేరలేదు కలుషాత్ముల నెల్లను వేఁడనేమి మీ
దాసుఁడ నన్నుఁ బ్రోవుమని దైన్యముఁ బొందితిఁ జూడ నెవ్వఁడుం
గావిలి బ్రోవలేకనిమఁ గావుమటంటిని నీవెదిక్కయా
వాసవమానసాంబుధి దివాకర వేంకటశైలనాయకా। 12

ఉ॥ పన్నగశాయి నిన్నుమతి బ్రస్తుతిసేయక కాని దోషముల్
సన్నముగావు గావకయె కాలముచేసి యనేకభంగుల
భ్యున్నతయోగమార్గములనూనిన మోక్షము మాటటుండఁగాఁ
బన్నిన వారికర్మములఁ బాయవు వేంకటశైలనాయకా। 13

చ॥ తనువులనెత్తియెత్తి బహుదారుణకర్మములెన్నొ చేసియుఁగా
మనసిజమోహపాశముల మగ్నతనొందితి నీపదంబులం
బనువడియున్న దోషములు పాయకయుండునె మిమ్ము వేఁడఁగా
అనలమునంటునే చెదలు నచ్యుత వేంకటశైలనాయకా। 14

చ॥ జగములనున్న చేతనులు కాలముచేతను చేయు తప్పులం
దగునటు చిత్రగుప్తుఁడు ఋతంబుగ లెక్కలువ్రాసి చూపఁగా
డిగఁబడనీక కింకరులు తీవ్రపుఁగోపము సేయ నిన్నుఁ బ
న్నగశయ వేఁడఁగావగునె నాఁటికి వేంకటశైలనాయకా। 15

చ॥ నరహరి రామకృష్ణ భువనత్రయపాలక తోయజాక్ష శ్రీ
ధర యని చిత్తమందున సదా నుతియించినవారిపాదముల్
శిరములనొత్తి యారజముగ్రక్కున నాశిరమందుఁ దాల్తుమీ
రెఱుఁకగవారిచెంతలకు నెన్నటికిం జన వద్దటంచుఁ గిం
కరులకుఁ దెల్పు దండధరు కట్టడి వేంకటశైలనాయకా। 16

శ్రీ

# శ్రీ వేంకటేశ్వరలఘుకృతులు

## వేంకటేశ్వర పంచకము

* * *

సీ॥ అజ్ఞాన మెడలించి సుజ్ఞానమున నుంచి
సద్వృత్తి యొనరించు సామినీదు
పదములు గుతినుంచి భావంబు గదియించి
సేవించి మిమ్ముఁ బూజింతునమ్మ
అతిశాంత మమరించి వ్రతనిష్ఠ బోధించి
ధన్యుఁగాఁ గావించి దయదలంచి
నీదాసుఁడంగనెంచి నేర్పుతో మన్నించి
అతిమోదమొసగించి యాదరించి

తే॥ సంతతోత్సవనిర్మల సదయహృదయ
నేమము లొసంగి మమ్ముఁ రక్షింపుమయ్య
నీరజాతాయత సునేత్ర నీలగాత్ర
విమల సంకాశ జగదీశ వేంకటేశ! 1

సీ॥ మణిమయభూషణ మంజులభాషణ
సజ్జనపోషణ సార్వభౌమ
దుర్జనశోషణ నిర్జరతోషణ
సద్గుణ మునిగణ స్వాంతశరణ
మందరగిరిధర చందన చర్చిత
మందర విగ్రహ శుభదచరిత
నందసునందన వందితసనకస
నందనబృంద గోవింద కృష్ణ

తే॥ యెంతో వినుతింతు మదిమంతు సంతతంబు
మోదమొనరించి నీవు నన్నాదరింపు
నీరజాతాయత సునేత్ర నీలగాత్ర
విమల సంకాశ జగదీశ వేంకటేశ! 2

సీ॥ అహితకౌరవరాజ అగణిత రవితేజ
నతజనసురభూజ నుతబిడౌజ
కాంచననగధీర కారుణ్యరసధార
జలరాశిగంభీర జయవిహార
మాధవగోవింద మధుసూదన ముకుంద
నందకధర ముచుకుంద వరద
కంబుజసన్నుత కదనవిజృంభిత
అమరారివధరత అమితచరిత

తే॥ అందముగ నీవు నాహృదయంబునందు
నిలిచి వేడుక లొనగవే నెమ్మితోడ
నీరజాతాయతసునేత్ర నీలగాత్ర
విమల సంకాశ జగదీశ వేంకటేశ 3

సీ॥ నెఱచందురునిఛాయందు నెరికందుచెన్నొందు
మోమునకస్తూరి మురువుతోడ
అరవిందమకరంద మిరవొందగానందు
నెరతుమ్మెదల గేరుకురులతోడ
తగసొంపుగనుపింపు వగనింపు గణుతింపు
నుదుటైనముత్యాల సరులతోడ
రంగుగామనసుబ్బి పొంగగానామ్రోల
వంగుగా నలమేలు మంగతోడ

తే॥ నిలిచియున్నట్టి నిన్ను వర్ణింతు మదిని
శేషశైలాగ్ర సింహాన చిద్విలాస
నీరజాతాయత సునేత్ర నీలగాత్ర
విమల సంకాశ జగదీశ వేంకటేశ। 4

సీ॥ ఏమాట విన్నను నీమాటగా నాదు
  వీనుల కింపుగా విందునయ్య
ఏమూర్తిగను గొన్న నీమూర్తిగా నాదు
  కనులకు సొంపుగాఁ గాంతునయ్య
నే నెదురుచిగొన్న నీప్రసాదపురుచి
  పగిది నాజిహ్వకు పట్టునయ్య
ఏకాంతి పరికింప నీకాంతిగా నాదు
  మదికి నానందంబు మనుపునయ్య
తే॥ ఇట్లు నీదయచేత నే నేదివేడ
వేడ్కఁ దలకొత్తగా సంభవించెనయ్య
నీరజాతాయత సునేత్ర నీలగాత్ర
విమల సంకాశ జగదీశ వేంకటేశ! ౫

సీ॥ అతిభక్తితోడ నేనైదు నీసంబులు
  చెప్పినాఁడను సుమ్మి చిత్తగించి
కొంచెపుఁ బద్యంబు లంచును మదిలోనఁ
  గొంచక నీవు కైకొనుమి యిపుడు
అప్ప మాబంగారుకుప్ప మీకరుణకు
  నొప్పుగాఁ గొంచెముగొప్ప కలదె
భక్తవత్సలుఁడన్న ప్రతిన నీదే యండ్రు
  కృపమించి యేలుట కీర్తిసుమ్మి
తే॥ ముద్దుపట్టిగఁ జేపట్టి ముద మొసంగి
శుభము లిమ్మిగ దయచేయు సత్ప్రసన్న
నీరజాతాయత సునేత్ర నీలగాత్ర
విమల సంకాశ జగదీశ వేంకటేశ! 6

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## శ్రీ వేంకటాచలేశ శతకము

సీ॥ శ్రీవధూహృదయరాజీవ సప్తతురంగ
రంగద్వినీల నీరదదృగంగ
గంగానదీ స్వచ్ఛకలితకీర్తితరంగ
రంగమందిరవిహారగుణసంగ
సంగతహిత సాధ్వసధ్వంసిపీఠీమాంగ
మాంగల్యగోపభామా భుజంగ
జంగమాచలలోకిసాదరకరణాంగ
యంగజార్తప్రీహృతాంతరంగ
తే॥ రంగ యుష్మత్ప్రసాదవిభ్రమ మెసంగ
సంగతి నొనర్తు నీస్తుతిశతక మంగ
మంగళారతి యొనరించి మమ్ముఁ బ్రోవు
మఖిలలోకేశ శ్రీ వేంకటాచలేశ। 1

సీ॥ దోషసందోహబంధురతూలికానికా
యహరణాఖిల కాలానిలములు
దారిద్ర్యతతిసముద్భటతమిస్రసహస్ర
ఖద్యోతసుద్యుతిగౌరవములు
చటులఘోరవ్యాధిపటలీకఠోరదు
ర్ధరదర్దురావలి ద్విరసనములు
దీనార్థివాంఛాప్రదానచింతామణి
కామధుగ్ధేనుదుగ్ధజలధులు
తే॥ నవ్యకైవల్యమార్గ సందర్శనములు
తావి యుష్మత్పదాబ్జ సంసేవనములు
గణుతిసేయ నెవ్వరిచేతఁ గాదు తండ్రి
యఖిలలోకేశ శ్రీ వేంకటాచలేశ। 2

సీ॥ రక్షింపవే శ్రీకరగ్రాహవిహతుఁడౌ
 కరివల్లభుని దయాగౌరవమున
పాలింపవే దిశాపతులెల్ల మేలు మే
 లని మెచ్చ గతిచేలు నక్కుచేలు
కరుణింపవే హేమకశిపుఁ ద్రుంచి త
 దాత్మజుఁ బ్రహ్లాదుఁ డనెడివాని
మన్నింపవే జగన్మాన్య దుర్వాసుని
 నవలించి హతకోపు నంబరీషు

తే॥ నన్ను మనుపుము పూర్వజన్మకృతపాప
చయ సమార్జిత ఘోరదుష్కర దరిద్ర
చటులరోగాపమృత్యుదోషముల వాపి
యఖిల లోకేశ శ్రీవేంకటాచలేశ! 3

సీ॥ తలక్రిందుగా వ్రేలి తపమాచరించినఁ
 గలుగునే సిరి నోముఫలము దక్క
నవనిలోఁగల విద్దె లన్నియు నేర్చినఁ
 గలుగునే సిరి నోముఫలము దక్క
దేవత లందఱ భావించి కొలిచినఁ
 గలుగునే సిరి నోముఫలము దక్క
బహుమంత్రములు నేర్చి మహియెల్లఁ దిరిగిన
 గలుగునే సిరి నోముఫలము దక్క

తే॥ నూరకేలబ్బు నెటువంటివారికైన
దాల యుష్మత్కటాక్ష వీక్షవిశేష
గౌరవస్ఫూర్తి గల్గినఁ గల్గుఁగాక
అఖిలలోకేశ శ్రీవేంకటాచలేశ! 4

---

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## వేంకటాచలపతి శతకము

* * *

ఉ॥ శ్రీయలమేలుమంగ కుచసీమల నుంచినకుంకుమాంకను
శ్రీయురమందు నేత్రములఁ జెక్కుల విభ్రమముల్ ఘటింపఁగాఁ
బాయక శేషశైలమునఁ బాల్పడ నిల్చిన తండ్రి కావవే
ధీయుత వేంకటాచలపతీ కలశాంబుధి కన్యకాపతీ। 1

ఉ॥ కంటిని శంఖచక్రములు కంటిని మీపులుకాపుతీర్థ వి
ష్కంటక వాసనాదులు గంటిని మీచరణాంబుజాతముల్
తొంటి విరోధపాపములఁ దూలుచు మీమధురప్రసాదముల్
తింటిని వేంకటాచలపతీ కలశాంబుధి కన్యకాపతీ। 2

ఉ॥ నీవు త్రిలోకకర్తవని నేశలపీటమువేసిశేల్తు న
ర్వావని నీవెకాని మఱిదైవములేదని మద్దుదూతు న
ర్వావళిఁ బట్టి యంఘ్రితలమంటుదుఁబాడుదు బంటుశక్తులఁ
దేవర వేంకటాచలపతీ కలశాంబుధి కన్యకాపతీ! 3

ఉ॥ నీపదభక్తి నాహృదయనిర్మలపీఠిక నిల్పి నాతపం
బేవు వహించె నాసుకృత మేర్పడె నేఁడుగదయ్య తండ్రి హృ
త్పాపసముద్ర ముద్దవిధి దాటుట మీకరుణాకటాక్షపు
దేపను వేంకటాచలపతీ కలశాంబుధి కన్యకాపతీ। 4

చ॥ విద్దవుటావ్యరఁ గమున విల్పి ప్రబోధపుఁ గాపెగట్టి యే
ప్రొద్దును వెంటఁదంబురము బూనిచి సాత్త్వికనాట్యగాత్రపుం
బుద్ధులు చెప్పి నాహృదయపుత్రిక మీకును మేలుపాడఁగా
దిద్దితి వేంకటాచలపతీ కలశాంబుధి కన్యకాపతీ। 5

చ॥ గురుపదసాధనంబు లివిగో శపదంకము లుందుఁ జూడవో
సిరి దళకౌస్తుభమ్మయవి శ్రీ తులసీవనమాలికావళుల్
మరిపెపుశంఖచక్రములు ముద్రలు మీతిరుచూర్ణరేఖలుగా
దిరుమణి వేంకటాచలపతీ కలశాంబుధి కన్యకాపతీ। 6

ఉ॥ అక్షముఁడైన నేఁ గెదురాడినదుర్గముఁడైన తంత్రివం
రక్షణలేక బిడ్డఁడు సురక్షితుఁడై మనునే జగత్త్రయా
ధ్యక్షుఁడ నీవు దాసజనదక్షసురక్షణదక్షిణాక్షమా
దీక్షిత వేంకటాచలపతీ కలశాంబుధి కన్యకాపతీ। 7

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## మేల్నాటి వేంకటేశ శతకము

సీ॥ దైవంబు వెదకుచుఁ దత్తరింపఁగ నేల
వర్ణింప గురుఁడు దైవంబుగాఁడె
దైవంబు వెదకుచుఁ దత్తరింపఁగ నేల
వరుఁ డెన్నఁదనకు దైవంబు గాఁడె
దైవంబు వెదకుచుఁ దత్తరింపఁగ నేల
వలనొప్పఁ దండ్రిదైవంబు గాఁడె
దైవంబు వెదకుచుఁదత్తరింపఁగ నేల
వరుస నేలికయె దైవంబు గాఁడె

గీ॥ శిష్యులకు స్త్రీలకును సుత సేవకులకు
తెలిసి చూచినఁ దత్త్వార్థదీప మిదియె
భక్తజన పారిజాతమై పరగువేల్పు
విజయలక్ష్మీశ మేల్నాటి వేంకటేశ! 1

సీ॥ పరమ ఋషిచ్ఛాయ మఱవ కాత్మను జారుఁ
గాంక్షించు జారిణీకాంతరీతి
హావభావము విద్యలై దాఱ జోడించి
పూరించు వవ్వేషధారి రీతి
బురదలోపలఁ బుట్టి పెరిగి యంటొందక
తిరిగెడి కుమ్మరపురుగురీతి
సకలౌషధీసారజాతంబు గూడియుఁ
బ్రత్యేక మగుపాదరసమురీతి

గీ॥ యోగపురుషుండు సంసారయోగివలెనె
చెలఁగి పాపము నేపట్లఁ జేరనీఁడు
భక్తజనపారిజాతమైపరగువేల్పు
విజయలక్ష్మీశ మేల్నాటివేంకటేశ! 2

సీ॥ కర్మపూరితచిత్తకమలధారుణి దున్ని
షడ్వర్గపాషాణచయము శేరి
ఆచార్యబోధనం బనుపాదు సవరించి
గురుకృప యనియెడు నెరువు వించి
మంత్రాంతరపుగుత్త మానిపి కవు లిచ్చి
సుజ్ఞానవర్షంబు సొరిదిగురిసి
సాధనాంతరములు చాలించి పదనైన
దంటైన భక్తిబీజంబు విత్తి

గీ॥ భాగవతధర్మమనువెల్గు పాతి పెంచి
ప్రబలమైనట్టి మోక్షంబు ఫలముగంటి
భక్తజనపారిజాతమై పరగు వేల్పు
విజయలక్ష్మీశ మేల్నాటి వేంకటేశ। 3

సీ॥ ధర్మార్థకామముల్ దరిఁ బెట్టినఁ గాని
మునుపటి షడ్వర్గములు విడువవు
బాహ్యేంద్రియంబులఁ బట్టి కట్టినఁ గాని
సప్తవ్యసనములు లుప్తపడవు
సుఖదుఃఖములు రెంటిఁ జారఁ బుచ్చినఁ గాని
యష్టభోగంబుల యాశవిడదు
సత్ సంగమాదు లాసక్తిఁ బెంచినఁగాని
సకలకర్మంబులు సమసిపోవు

గీ॥ పోయినప్పుడె తనమది బోటియగును
యంతసేయక వైరాగ్య మేల కలుగు
భక్తజనపారిజాతమై పరగువేల్పు
విజయలక్ష్మీశ మేల్నాటి వేంకటేశ। 4

సీ॥ మ్రొక్కినవేళను వెక్కిరించినవేళ
నొక్కటే మనసుగా నున్నవాఁడు
పూలఁజొట్టినవేళ రాల మొట్టినవేళ
నొక్కటే మనసుగా నున్నవాఁడు
కుడుపు వెట్టిన వేళఁ గడుపు గొట్టినవేళ
నొక్కటే మనసుగా నున్నవాఁడు
తల విడుకొనువేళఁ దన్నినవేళను
నొక్కటే మనసుగా నున్నవాఁడు

గీ॥ తరుణులను జూచి మ్రాఁకులసరణులనుచు
యొఱఁగి నడచినవాఁడెపో పరమయోగి
భక్తజనపారిజాతమై పరగువేల్పు
విజయలక్ష్మీశ మేల్నాటి వేంకటేశ! 5

శ్రీ

# శ్రీ వేంకటేశ్వరలఘుకృతులు

## వేంకటనగాధ్యక్ష శతకము

శా॥ ఓహో పిల్చినఁ బల్కవేమి దయ లేదో కాక దిక్స్వాంత సం
దోహశ్రోత్రమహార్భటిన్ వినగరాదో కాక ప్రాఁతప్పులం
దూహల్ సేయుచు వడ్డికాసులకునై యూరూరవర్తించెదో
అహా మేలు మతేమి వేంకటనగాధ్యక్షా జగద్రక్షకా! 1

మ॥ కుడిహస్తంబిటు చూపుచందమిది వైకుంఠం బనేయందమో
జలధివ్రాతపరీత భూ భువన రక్షాదక్షిణంబైన నీ
యడుగుల్ చూడుమనేవొ కాక యొకయొయ్యారంబొ సందేహమై
యడిగె, నానతియిమ్ము వేంకటనగాధ్యక్షా జగద్రక్షకా! 2

మ॥ గతమే వింటిని నీచరిత్రములు లెక్కింపంగ మాయయ్య యా
శ్రితరక్షామణి నీవెకావె మతి వేతే లేదు నీపాదమే
గతి లోకంబుల కాదివంద్యమనమ్ముగ్ర్యగ్రమాయామయో
ద్ధతభూతాళికి రక్ష వేంకటనగాధ్యక్షా జగద్రక్షకా। 3

శా॥ ఆ నీ బంగరుపట్టుదంబువలెవా టా శంఖచక్రాదివం
ధానామానవిలాస మాపువపువొద్యత్ప్రత్వ మాలోకర
క్షానామం బణిమాదిభామర పదాబ్జద్వంద్వ మక్షూరె నే
త్రానందమ్ముగఁ గంటి వేంకటనగాధ్యక్షా జగద్రక్షకా। 4

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## వేంకటశైలనాయక శతకము

---

ఉ॥ కీరము తీర మెచ్చి చెలఁగెన్ పిక మోపికతోడ నేచె న
మ్మారుఁడు క్రూరుఁడయ్యె నవమానము మానముతోవపారె వే
సారక దూరెకన్గొనమఁ జైత్రుఁడు మిత్రతతోడ వచ్చె నే
తీరున నోర్తు నన్ను నెడతీయక వేంకటశైలనాయకా! 1

చ॥ కలువలకోరి కేరి యొదికమ్మఁగఁ గమ్మక ముమ్మరమ్ముగా
వలపులవింటిదంట విరవాజివరాళిని జిమ్మె నెమ్మి కో
కిల లలమూల్ గుముల్ గవఁగ కేకులు కూక లిదంగ దగ్గెన్
తెలుపుఁడ నీవు నన్ను నెడవేయక వేంకటశైలనాయకా। 2

చ॥ అరవిరికోల కేలఁగొని యంతట వింతట జేరి మీరి వే
గరగరి దుయ్య తియ్య విలు గైకొని డీకొని యమ్మరుండు రం
బరిమురి సేయ నాయ మగునా తగునా తెగ పీడనాడ నీ
మెరమెరలేల యేలుకొనుమీ యిఁక వేంకటశైలనాయకా। 3

ఉ॥ లేదలిరాజురేఖ పెరలేక పెఱుంగు నవానుభావ మీ
ర్జాదొర నాదరమ్మువహారమ్మని రమ్మనిమించియుంచు కొఁ
గాదవ కల్లగల్వగొరకన్ జరుకంటగఁ గంటఁగంటకం
టాదటపేనెఁ దాళగలనా యిఁక వేంకటశైలనాయకా! 4

ఉ॥ దాఁటగ లేఁటిమూక జగదాలసముల్ జగదాలు చింతె మే
దాలెకిమీఁదురమ్మునగదాలముసమ్మెగదాలముంచెఁ జై
దాలపులిల్కుహోవి వగదాటగ విప్పగదాలవించె వేఁ
దాలమ నీకు నమ్మువిరనారక వేంకటశైలనాయకా! 5

ఉ॥ రాకల కించుకల్వపిరి రాకల కానవవింటివానిపై
రాకల కల్కుఖానుకవెరాకమలందున దోఁచువట్టి ని
రాకల కోర్వలే వలలరా కలకాలము విల్లు నీకు మే
రాకలహింపవద్దు వివరా యిఁక వేంకటశైలనాయకా। 6

ఉ॥ దీరకుమార మారుఁద వతియవి తియవి తియుసుందు విల్
చేరహిఁ బూవిహొద్దు మొదవెయ్యమవెయ్యము కయ్యమొప్ప వ
ద్యారతటిన్ గళించి హొంపై యొదవయ్యెద వయ్యదంతయున్
దీరయి యున్న నన్ను తతిదేల్చిక వేంకటశైలనాయకా। 7

చ॥ పలపులఁ దేఁడునేఁడి దెరువారపులోరపు వచ్చవచ్చ రా
చిలుక తిరాగురాచికవచేపి జరిన కరాపిదూపి కన్
గొలుకులఁ గెంపుపొంపెసఁగ గొబ్బున చిబ్బర పుబ్బగబ్బి గు
బ్బలవెల వంటఁగుమ్మె నమఁదాయక వేంకటశైలనాయకా! 8

ఉ॥ కమ్మని తమ్మిదోడుమిని గమ్మక నమ్మకరాంతుఁడెమ్మెపై
చిమ్మెయు చిమ్మెయిన్ గదిమియిమ్మెయిగుమ్మెమరమ్మురమ్మువే
రమ్ము కరమ్ము నెమ్మది తిరమ్ముగ నమ్మిన నన్ను నెంచి చి
త్రమ్మున మంచి యేలు చిరతమ్మిఁక వేంకటశైలనాయకా। 9

ఉ॥ నెమ్మికిఁ గిరకారికల నెమ్మికిఁ జిల్కవటావిలోడు దో
డుమ్మికి గందుతుమ్మెదల దొమ్మికి కమ్మన కమ్మదారి నె
త్తమ్మికిఁ దాకకాలము మదమ్మిగురొత్తఁగ నేలి నీవు నన్
రమ్మని గారవించ మకరమ్మిఁక వేంకటశైలనాయకా। 10

ఉ॥ కాటుకకప్పురాయుల చౌకటముగన్ దొనలిక్కటాలచే
నాట మిటారికెందలిరుటాకుకటారి తటారి ధారగా
వాటమవేటుపోటు పరివాఱగు పాటిగ మాటిమాటికే వె
న్నాటగ నోర్వలే మనవు వన్నెల వేంకటశైలనాయకా। 11

ఉ॥ తమ్ములదాయ కా యలిమతమ్ముల మాఱుచుచేరి వర్ణ లతాం
తమ్ములకోరిచే కుశతమ్ములు నాతతయాతనాతకో
తమ్ములు గండుకోయిలరుతమ్ములు మంజులచందనీక గీ
తమ్ములు గ్రమ్మనేపె రతిదన్నిక వేంకటశైలనాయకా। 12

ఉ॥ కాముని రాక రాకల చౌకటపు చందురరేక రేక యో
మామిడి మోకమోకలను మమ్ముల తేనియవాకవాక ల
య్యామని దాకదాక పనురందపువార్వము కేక కేక నన్
గాముల పెట్టు దాగలనా యుక వేంకటశైలనాయకా। 13

శ్రీ

# శ్రీ వేంకటేశ్వరలఘుకృతులు

## శ్రీ వేంకటేశ్వర కల్యాణము

* * *

జయ జయ కరుణాపాంగా। జయ హరిచిత్తాపంగా
జయ వళివిజితతరంగా। జయ జయ యలమేల్మంగా. 1

మంగళ మలమేల్మంగకు। మంగళ మంగళ జననికి
మంగళమే శృంగారపు। బంగారపు తల్లికిది. 2

జయ జయ కోకిలవాణీ। జయ యలికుంతలవేణీ
జయ జయ యంబుజపాణీ। జయ వేంకటపతిరాణీ. 3

జయ జయ యలమేల్మంగా। జయ శ్రీ వేంకటనాథా
జయ జయ మీకళ్యాణము। జయముగఁ బాడెద నెపుడూ. 4

శ్రీకాంతామణి కౌఁగిట। శ్రీకాంతుం డుండగనూ
ఏకాంతమునకు దొరకొని। వాకొనియెను భృగు విట్లు. 5

మువ్వురు వేల్పులలోపల। నెవ్వఁడు ఘనుఁడని తపసి
నొవ్వఁగఁ దన్నిన యప్పుడు। నొచ్చిరి మునులును ఘనులు 6

ఉల్లాసపువే కెలుఁగక। మెల్లన ముని యరిగినను
వెల్లివిరిసి సిరి సిగ్గున। కొల్లాపురముననుండె. 7

హరి యచ్చటి కేతెంచి। హరిణీలోచనఁ గాంచి
పరపపుటాసలఁ దిరుగగ। హరితో సిరి యిట్లనెను 8

అరువమితో శ్రీవేంకట। గిరిపై విహరింపుదమూ
సరగున నట పద్మసరో। వరమునఁ గూడుద మనిన. 9

శ్రీవేంకటగిరి దగ్గఱ। సౌవర్ణముఖీనది దరి
పావన జలముల పద్మస। రోవరమునఁ జేరిననూ. 10

మండిత విభవము తొంగై। మండలమునఁ జెలువొందు
కుండలికయనేఁకుదిఁ దన। నిండిన మదిఁ దలఁపుచును. 11

కమలాలయకును గనకపుఁ। గమలంబులు ప్రియమనుచు
కమలహితుఁడు లోపలి తన। కమలంబులఁ బూజించె. 12

మించిన కార్తికపుఁ దొలి। పంచమి స్థిరవాసరమున
మంచి ముహూర్తంబున వి। శ్వాంచిత నక్షత్రమున. 13

దినకరకోటి ప్రభలతో। కనకపు కమలము నడుమ
ఘనమగు పద్మసరోవర। మున నిందిర జనియించె. 14

అప్పుడు కావిరి విరిసె। నుప్పరి పువ్వులు గురిసె
ఒప్పిదములు కిక్కిఱిసె। చొప్పున ధర్మము మెఱసె. 15

సురలును నసురులు ధరణీ। సురలు నరులు కిన్నరులు
ఉరగులు సిద్ధులు మొదలుగ। దొరలు మతుల నిట్లనిరి. 16

యిందీవరనేత్రంబులు। నిందిందిరచికురములు
యిందుని సరియగు నెమ్మొగ। మిందిరకును గడు నమరె. 17

నాగమువలె నారును బు। న్నాగమువలె పొక్కిలియు
తీగెమెఱుపువలె దేహము। నాగరికకుఁ గడు నమరె. 18

నాములు దవిలెడి నవ్వులు। కోమలమగు విగ్గులును
సోముని కాముని యందము। తామ రసఁగ నెమ్మొగము. 19

మెఱుఁగుల తిలకపు మదురు। మెఱుఁగులతికలకు నెదురు.
అర నెల కించుక ముదురు। తెఱవ యొఱపుగల మదురు. 20

కమ్మని తావుల కలువల। క్రొమ్మెఱుగుల తీగలను
తమ్ముల నమ్ముల మీలఁ ది। రమ్ముల కన్నులు గెలిచె. 21

వనజమ్ములను ఘనమై । కౌనఁగల కలువల మించి
మినమినమను పెనుమినుకుల । కనుఁగొనఁగనుఁగొన నమరె. 22

కళుకుల శ్రీకారంబుల । కళుకుల గెలిచినయట్టి
తళుకుల వజ్రపుఁగమ్మల । తళుకుల కర్ణము లమరె. 23

పాటల తిలచంపకములఁ । గోటున గెలిచినయట్టి
నీటగు ముక్కర పిఱుఁదను । తేటగు నాసిక మమరె. 24

అగరుగఁ బగడపు సొగసులఁ । దెగడుచు నిగనిగ మనుచుఁ
దొగరుల సొగరుఁ జిగురుల । నొగరులనగు నగుమోవి. 25

అలరతిరాయని శంఖము । నలరగ గెలిచినయట్టి
కలకంఠములకు నెక్కువ । గల కంఠము కడుఁజెలఁగె. 26

శ్రీగల నునుపుల మెఱుగుల । సోగల బిసముల మించి
సోగుల బాగుల తీగెల । లాగుల కరములు నమరె. 27

ఒండొంటికి మొనచూపుచు । నిండిన జిగిబిగితోడ
కొండల చెండుల కనకపుఁ । గుండలనగు చనుదోయి. 28

గడగడ వణఁకుచు సింగము । నడుము గడవవెడ గమరె
తొరగని తొడవగు నొడలికి । తొడవగ నతి నెన్నడుము. 29

కరికరముల నసఁటులనూ । కరభంబులఁ గదుమించె
సిరిగల యొఱపుల మెఱుపుల । గరగరికల నునుఁదొడలు. 30

మునుపుల నునుపుల మవసిజు । నమవుదొనల పెనుమొనల
మినుకులకనకపు కాసెల । నునుపుగెలుచు చిఱుఁదొడలూ. 31

ఉమటుల నదుటుల ముదమున । మదమున తొరలెడి కరులా
పదముల పదిలపుఁ గదలిక । సదమదమును తనవదలా. 32

చిలుకో కపురపుఁ బలుకో । యలమించులలో తళుకో
తిలకము వజ్రపుఁ దళుకో । వలరాయని పూచిలుకో. 33

రంగో యమృతపుఁదొంగో। ముంగిట వెన్నెల చుంగో
సింగారముల యరంగో। రింగుఁ యలమేల్మంగో. 34

అవి యందఱు బహువిధముల। వినుతుల గీర్తింపుచును
కనుచూపుల మిన్నెల్లా। మినమినమని మెఱవగనూ. 35

నెత్తమ్ములు చెంగలువలు। కొత్త మధూకంబులును
గుత్తముగాఁ బెనచిన యొక। మొత్తంబగు పూదండ. 36

కరమున ధరయించిన యా। పరముని వరియించుటకూ
వరుఁడెవ్వడొ యని తలపుచు। వరుసలఁ గనుగొనె నపుడూ. 37

వాసవుఁదనలుఁడు శమనుఁడు। ఆసుర వరుణానిలులును
భాసురధనపతి శంకరు। లాసరి నుండగఁజూచి, 38

ఒక్కని నొల్లక చక్కని। చిక్కని రెక్కల రథమూ
యెక్కిన యక్కమలాక్షుఁడు। దిక్కని మదిలోఁ దలఁచె. 39

రాతిని నాతిని జేసెను। చేతోజాతుని గనెను
అతడె పెండ్లికొమారుడు। తాతగు ధాతకు తాతా. 40

అని తనమనమున చనవులు। నునుసిగ్గులు పెనఁగొనగా
కనకపు పువ్వులసరమా। వనజోదరు మెడవేసె. 41

ఎదమీదను గప్పిన। పయ్యెదలోపలి చనుదోయి
పొదలఁ బొదల పెనుబక్కువ। కొదమలగతిఁ బులకించె. 42

అమరులు కొమరులు ప్రమదము। అమరగ తమతమలోనూ
గమకపు తమకము నిండిరి। కమలయుఁ గమలాక్షుఁడునూ. 43

కలువల వైచిన కదు ర। వ్వలయవ్వని నవ్వులను
జలజలమని హరిపై సిరి। సొలపగు చూపులఁ గప్పె. 44

వెలుపలి లోపలి వలపులు। మొలకలు మొలచినరీతి
గిలిగింతల యా సొలపుల। పులకలు మేనుల నిండె. 45

కరఁగిన తలఁపుల నంతర। మరపిన నవుఁబువ్వులను
తొరిగెడు చెమటల మేనులు। హరికివి సిరికివి నమరె. 46

హరికివి గుడికన్నదరె। సిరికి నెడమకన్నదరె
దరిదాఁకిన ప్రేమ మిమ్మ। ద్దరికివి కడు దయివాఱె. 47

విందుగఁ గడు వేడుక గో। విందుని కాయిందిరకు
సందిటిదండల మెఱుఁగులు। సాహోవినదం బిడెను. 48

దిక్కుల చొక్కపు వాసన। మిక్కుటమై యుండఁగనూ
రెక్కల చుక్కల పెక్కుల। పెక్కులు పువ్వులు గురిసె. 49

నిండు కనకముల రథమూ। పెండి లరంగై యున్నా
అండనె యమరగ పెండిలి। దండియొనర్పఁగఁ బూనె. 50

విపులతఁ గనకపుఁ బుటికెల। కపురపు బియ్యము నించి
యపు దిద్దఱపై విద్దఱు। నపురూపంబుగ మనిచిరి. 51

ఆహరుఁడును కమలజుఁడూ। మోహనముగ తెర దెచ్చి
ఆ హరికిని సిరి నడుమను। పోహణగల మణుపూన. 52

పాయక గురుఁడును గరుడుఁడు। నాయకమగు లగ్నమునా
ఆయత్తం బనియును స। ర్వాయత్తంబని యనిరి 53

అంతట వేదము గురుఁడు న। వంతుడు దగఁ జదువగనూ
సంతోషమున ముహూర్తము। చింతింపుచు నుండఁగనూ. 54

విభవము తోడుత వేంకట। విభుకల్యాణంబునకూ
శుభులు శుభుల్లన సురదుం। దుభు లప్పుడు మొరయంగా. 55

తెరఁ గ్రక్కునఁ దొలగించి। యిరువుర యొఱపులు మెఱయా
పరువపు వయసున మనసి। గ్గురియాడఁగఁ జెలువమునా. 56

పల్లవకరమునఁ బట్టిన। బెల్లంబును జీలకరయు
చల్లనితలి మును ముట్టిన। వల్లభు శిరసునఁ బెట్టె. 57

ఇందిరయును వెంకట విభు । డందపు మోములుచూడా
చందురుఁ డద్దముగూడిన । చందంబున గరుఁడెంఁగె. 58

ఆ పరమాత్ముఁడు ముందర । చూపులదవులను మించిన
తీపుల మధుపర్కము తరి । తీపులుగా గావించె. 59

సంగతివేఁగి సముద్రుఁడు । గంగానది జలములతో
శృంగారికి వెంకటపతి । కిం గొని వచ్చెను పాద్యము. 60

సకలాభరణోజ్జ్వలయగు । సుకుమారివి సహిరణ్యో
దకధారల హరికొసగెను । అకలంకుం డారాజు. 61

హరియును బద్మావతియును । ధరనెల్లను రక్షించుచు
తిరుపతి నా పద్మసరో । వరమున నెలకొనియుందురు. 62

హరి యురముననే లక్ష్మియు । సరసనె పద్మావతియును
పరమానందముతో తవ । శరపిధి నోలాడుదురు. 63

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## అలమేలుమంగా స్తవము

సిరి నెఱి నీలపురంగు వెడంగుల। చిన్నరిపొన్నరి పెన్నెఱితురుమును
మెఱువగుపాపట చక్కనచక్కన। మొత్తపుముత్తెపుసరిసిందురమును
నుదయారుణకర బింబప్రతిబిం। బోద్యద్ధగధగితశిరోమణియును
ముదురరచందురు నుదురు చలమునం। బొలచెనోయనజను మాతిరు
పచ్చంరచ్చలబొగడలమొగడర। పజ్జలపజ్జరవజ్రపుమురువును। మణియును
విచ్చలవిడివిడికెంపులమంపుల। విరివినెరవుకొనఃబవిరెలహారువును
మగరా కమ్మల కుక్కలకుక్కల। మంచిన చక్కవిచెక్కుల పెక్కున
పగడపు జగడపు మోవిసుపాణియు। పసిమిమిసిమిగంముక్కరవిక్కను
చంపకసుమపరిహాసిక నాసిక। చక్కందనమూల వింపగుసొంపున
యొరపుగబరపుగదయకుదయంబై। యొలపునొలపుదగుచూపుంకోపుల
మురిపెపుముచ్చటముసిముసినగవుల। మొలచినచిలుకలకలుకలప్రోపుల
కులుకు కలికివాలుందెలి గన్నుల। కొమరులమరుతామరనగు మోమును
అల చిందము చందముగలగళమున। నమరిన మంగళసూత్రపుగోమును
తుదలమొదల సిరిమేలంగు జతనల। దొల్కకక్కకుతికంటు త్రండలు
ఉదిరిపసిఁడి మొగ్గలబిగ్గుల బ। గ్గొందగఁ బొందగు వందిలిదండలు
వలయపుసొంపులరుబరుబరవమూల। వలవలవమగు శ్రీహస్తమ్మును
జక్కవనవదకలదమ్మంగవపై। సొరై తీరై తగుహారమ్ములు
చిక్కఁగఁజక్కఁగ మేనందూపిన। పిస్తగు కస్తురి గందూరంబును
నవవిధులమగల శ్రీవర్ధనక। ర్ధముల నెదుర్కొను మణిభూకీర్తులు
నవరణజలరార్ రైకనలుపుపై। చాందిన చక్కవిపతిమలమూర్తులు
చివ్వతనాళి బిలమ్మున వెడలిన। చీమలబారనఁ దగునూఁగారును
చివ్వకు నాకౌ పీకౌ నవిబలు। సింగముఁ జెనకెడుకౌమందీరును
మెచ్చుల కుచ్చుల నెరిపైనీరపై। మెలఁగిచెలఁగు మణికాంచీదామము

గ్రుచ్చుకొనఁగమానికముగా జెక్కిన । కొలుకులయొడ్యాణపుబలుసీమము
కిసమసవిసుముగా దీవులతీవులఁ । గేరు తీరుపిరుదరుదు నొయారము
మిసుకుమిసుకుమనికదలిన మెరసెడు। మెఱుగుటొయారపుటూరులతీరము
నందంబుహళాహళికాహళియఱ। పఱఁదఱమినజిగిబిగిచిఱుఁదొడలను
కెందామరలగా గని తామరలగా। గెలిచిన మృదుపదముల విలుకదలుస
చిటిపొటిత్రేళ్లగా జిటుకుపొటుకుమనఁ। జిటికెడుమట్టపు మట్టెలభంగులు
పెటుకున జిలిబిలి గలిబిలిగలం టొ । బ్బిలి కాయల విబ్బరపు చెలుంగుల
బదిబది గలుగలు గల్లనమొరసెడి। బంగరు టందియకవసింగారము
నడుగులపైఁబడు బడుగులగాచుట । కయిపెట్టిన గండరపెండారము
శతకోటిరతి ప్రతిభాభాసుర। సౌందర్యపుఁ దిరుమేని విలాసము
సతతానత సంరక్షణదీక్ష । సంరంభసమగ్రసముల్లాసము
కలిగిచెలఁగు శ్రీవేంకటనిలయుని । ఘనవక్షస్స్థల సింహాసనమున
నెలకొనియుల మేల్మంగాదివ్య ని । నిర్మలనామమునందగు ప్రియమున
సకలజగమ్ముల బొజ్జను నిడికొని । సాకిన తల్లి నినునుఁగొనియాడెద
ముకుళితకరకమలుఁడనై నీకుగా । మ్రొక్కెద నీక నాలేములుపీడెద
మాం దీన మనాథం పాహి రమే। మకుటాలంకృతకల్పకకుసుమే
మాం దేవి కృతార్థం కురు పరమే । మంజులచంద్రస్ఫురదురుసుషమే
తుభ్యం మంగళ మధిగతపుణ్యే । తుభ్యం మంగళ మతిలావణ్యే
తుభ్యంమంగళ మార్తశరణ్యే । తుభ్యం మంగళ మఖిజనగణ్యే
శ్రీవరలక్ష్మి జనని నమస్తే। క్షీరాంబుధి సజ్జనని నమస్తే
భావభవాజ్జజ జనని నమస్తే। పాహి మాం జగజ్జనని నమస్తే.

---

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## ప్రసన్న వేంకటేశ్వర మంజరి

* * *

శ్రీరమణీమణి చిత్తప్రియకర । వారిజలోచన వారణభయహర
శంకరసన్నుత సకలామరహిత । పంకజభవపిత భవ్యగుణోన్నత
లోకరక్షణా లోకవిచక్షణ । పాకారిస్తుత భవ్యసులక్షణ
కంబుసుదర్శన ఖడ్గగదాధర । శంబరహరగురు శార్ఙ్గలసత్కర
కనకమయాంబరకౌస్తుభభాసుర । వనజోదర దోర్వహితమహీధర
ఘననీరదసంకాశ సమాశ్రిత । మునిజనపోషిత ముచికుందస్తుత
దేవదేవజగదీశ్వర చిన్మయ । శ్రీవేంకటశిఖరిస్థిత జయజయ
సేవకుఁడగు నేఁ జేయువిన్నపము । నీవే కైకొని కావవె కరుణను
మీచరితంబులు మిగుల స్మరింప న । గోచరములుగద కువలయవల్లభ
ఐనను మీచరణాంబుజములమది । సూవిర చించెదనొప్పగుమంజరి
అవధరిం సర్వాత్మప్రసన్నుఁడ! వవవేంకటనగనాథువిభవములు
వివిధలీలలను వెలసినమహిమలు । వివరించెద నావిజ్ఞతకొలఁదిని
వర్ణగణంబులు వరుసలు తప్పిన । విర్ణయపదములు నేర్పులకెడపిన
తప్పుదారులవితతమై యుండిన । నొప్ప ననుగ్రహ మొనరింపుము దయ
ధరణిమధ్యమున ధగధగితవసు । స్ఫురదురుమణిగణ భూరితటంబుల
సురగరుడోరగ నరఖేచరకి । న్నరచారణులకు నిరవై వెలుఁగుచు
సంపన్నగమన జెలఁగెడు మేరువు । వంపగు దక్షిణ వార్ధిమధ్యమున
పొగడొందెను జంబూద్వీపం బన । నగణితమహిమలనభిరామంబై
అందలి బహునారాయణ పూజా । మందిరములలో మహివిలసితమై
నూటయెనిమిదగు మేటిస్థలమ్ముల । పాటింతురు తిరుపతి నతిశయముగ
శేషాచలమునఁ జెలువు దలిర్చుచు । భాషాపతికిని ఫణిపతికైనను

వర్ణనసేయఁగ వశమే రత్న । స్వర్ణమయంబులు సానువు లమితము
కోనలు వాఁగులు గుహలు వనంబులు । నానానోకహసూనఫలాసవము
లమరద్రుమములు విమలోదకములు । కమలాకరములు గణనాతీతము
లలరుల తేనెల నలరెడు తావులఁ దులకించెడు పూఁదోటలు బహుళము
శశికాంతమ్ముల మిసిమి దనర్చెడు । విశదసౌధముల వీధుల సొబగులు
పచ్చలతోరణ పంక్తులకదపల । మెచ్చగుముత్యపు మెఱుఁగు ముగ్గులును
బంగరురంగు దొరంగెడి గృహముల । శృంగారమ్ములు చెప్పనశక్యము
చాతుర్వర్ణ్యాక్రమములు తప్పక । నీతివహించిన నిఖిల ప్రజలును
నవరత్నంబులు నవధాన్యంబులు । నవయౌవనవతులవు సుందరులును
గురుసంపద్భాసురమగు నాపుర । వరమున మణిగోపురమంటప తో
రణకేతు తటిద్దుర్గావరణము । లెప్పుడు నభయము లేర్పడనిచ్చుచు
కప్పంబులు బహు కానుకలును ప్రజ । లొప్పింపగ సముదోన్నతిఁ జేకొని
అప్పనిక్రియతత్కార్యంబులకును । తప్పకవరములు దయసేయుచును
పొల్పుగునప్పురిఁ బొల్చుజనంబుల । తల్పంబున పద్మాలయతో నా
కల్ప విభూషణకాంతిఁ దెలంగఁగ । కల్పాంతరములుగరిమవహించియు
ఓలిఁగలియుగమునొంది గణనగను । శాలివాహనుని శకవర్షంబులు
ఆరయ వెయ్యిన్నయిదు శతమ్ములు । మీఱిన తొంభై యాఱటులను జన
చందంగు రాక్షసవర్షము రా । నందుమార్గశిరమను మాసము వాఁ
గందశితోత్సవకరమై నడచుచు । నుండగ నొకనాఁడొగిఁ బశ్చిమ భూ
మండలమునఁగల మనుజులకెల్లను । జ్ఞానోదయములు దానగుణమ్ములు
ఘనుతకీర్తులు పుణ్యవ్రతములు । సత్యాచారము నిత్యోదయమును
అత్యధిక శ్రేయమ్ములు హితతాం । పత్యము పుత్రులు బంధుజనంబులు
గలిగి సుఖోన్నతిచెలఁగగవరముల । నిచ్చుటకొఱకై హెచ్చినప్రేమను
లచ్చియు పెనఁగొన వచ్చుజగమ్ముల । కచ్చెరువగు చెల్వాతిశయమందిన
పచ్చవయిరులను బంటలజంటలఁ । గేదారమ్ముల స్వాదూదకముల
శాలిమంజరుల ఛటుకుతోటలను । నేలాతాంబూలి వల్లికలను
చూతచంపకస్తుత పున్నాగ । వ్రాతగోస్తనీ వకుళద్రుమముల

వారికేళంబుల నవకదళీకలను । పూగద్రుమములఁ బొల్పగుపనసల
జంబీరమ్ముల జంబూతరువుల । నింబ తింత్రిణీ నీపాశ్వత్థక
దంబాగరు చందన సాలములను । మహిమతిగల భూరుహగహనంబుల
బహుళంబులునై పరగెడువనములం । మల్లెలమొల్లల మరువంబుల పె
ల్లల్లినజాజుల సల్లలితములగు । కరవీరంబుల విరవాజుల బలు
గురిగింజల పెను గుంపులసొంపుల । పూఁదేనెల వింపొదవెడు తావుల
మలసెడు దక్షిణమరుదంకురముల । విలసిల్లెడు బహువిహగంబు లనే
పుంజంబులచే రంజిల్లెడు ఘన । కుంజంబుల నతికోమలవనముల
కొదమచిల్కలను గుదిగొనుకోకిల । కదుపులరొదలను గడునొప్పారుచు
నీలోత్పలముల నెగడెడు చెరువుల । కాలువలను పెక్కగుదల్మరుఁగుల
పద్మాకరములఁ బద్మాలయకును । సద్మములై తగు పద్మచయమ్ముల
చక్రవాకబక జలకుక్కుటము ల । తి క్రీడల వర్తిలురాయంచల
పొలముల మేయుచువలుఁదపొదుగులను । గులుకుచుఁగుబ్బలఁదలఁచిచేపి
పాల్గురియుచుఁదిరిగెడిగోసందోహము । మురియుపొల్పులనుజరిగెడువృష
లంకెలుదప్పిన నతిజవములచే । జింకలగతి బలుజంకెలు వేయుచు భ్రమ
జంకెనచూపుల జనువత్సంబులు । గలిగిన మందలఁ గడుశోభితమై
వెలసెడు గోపకబృందంబులచే । నంబరచుంబిత మగుకోటలఁగడు
దంబైన యగడ్తలఁ గొత్తళముల । మేడలవాడల మెఱుఁగుటరంగుల
వీదల జాడల వింపగుతావుల । మున్నుపమిద్దెల చూపట్టుచుఁ గడు
నెన్నికకెక్క ననేకపురంబుల । జనపదముల వాసములై యుండెడు
మనుజుల యోషిజ్జన నికరంబుల । రంజిల్లుచు మను రాజ్యంబునకును
పంజరమై జనపాలన సేయుచు । శ్రీరంగేశ స్థిరపట్టణమున
నారూఢిగఁబట్టాభిషిక్తుఁడయి । నీతిధర్మముల నెంపులు దప్పక
చేతోమోదము సేయుచు సజ్జన । జాతంబుల పూజనములు సేయుచు
అరిభూవర మకుటాంచితమణిగణ । కిరణస్ఫురితాంఘ్రియుగోజ్జ్వలుఁడై
సకలైశ్వర్య సుసంపన్నుండగు । చిక్కదేవనృపాలక శేఖరునకు
స్థిరమై వివిధ శ్రీధాన్యమ్ముల । వరధనసంపత్కరమై వెలయుచు

కావేరీప్రాక్కుఱంతరమున। ద్రావిడదేశాద్యమ్మై పరగెడు
వామలూరికివి వరలెడు మత్తర। భూమి నపరిమిత భూజంబులచే
పటుశైలంబుల కటకపుశృంగో। త్కటసామప్రస్తరములఁ బరపై
తులసీవనములఁ దుహినాంశుశిలా। ఫలకోజ్జ్వలమణి పంక్తులదంటై
వనలక్ష్మికి నిరపై చెలువొందెడు। వనము కనుంగొని వదలనిప్రియమున
అచ్చటనెలకొని యఖిలధన్యులకు। మచ్చటలో సఁగఁగ ముదమగ్గలమగు
నంతటఁ దగ్రాంత్యమ్మున హాలిక। సంతతులను గడు సంతసమందుచు
తృణకాష్ఠంబుల దెచ్చుటకొఱకై। గుణములఁగై కొని గుంపులు
చని వనసీమరసంచరించుచోఁ। గనత్కనరుచిఘనమైనెగడఁగ [గూడుక
పలగొను మెఱుపైధళధళ వెలుఁగగ। మలసినజ్యోతిర్మయమై యుండగ
కనఁగొని జనులాకంపమునొందుచు। తనువులమరచిరి తత్పరవశమున
నంతట దెలిసియు నాశ్చర్యంబున। నెంతయు భ్రమితస్వాంతంబుల నా
చెంతల నుండక చేరిపల్లియల। వింతసుద్ది యిది వినుఁడని జనులకు
నెఱిఁగించిన సర్వేశ్వరుఁడగునా। తిరుపతి వాసుఁడు తిరువేంకటపతి
వచ్చి యిప్పుడీవనమున నెలకొనె। నచ్చెరువని జనులందఱు పొగడుచు
నచ్చటి కిచటి ప్రజావళితోఁడగ। మరలివచ్చి యామప్పిదమగుచో
నప్పరమాత్మున కావాహనమని। పూజలొనర్చిరి పొంగెడు వేడుక
రాజిల్లెడు సుమరాజంబులచే। నావార్తలు జగ మంతయు నెగడఁగ
భావంబుల జనపంక్తుల కెల్లను। అత్యాశ్చర్యకరంబై చన నో
నిత్యాత్మ యని నేర్పునఁ బొగడిరి। ఆవేశకుఁడగినట్టి మందిరము
గావించిరి యొడికంబుగ జనములు। తదనంతరమున దనుజాంతక మీ
పదపద్మంబుల భక్తిఁగనుంగొన। వెదకుచు శేషుఁడు విహగాధిపుఁడును
సదమలగుణుఁ డంజనకొమరుండును। సనకసనందనముఖవంశంబుల
ఘనతేజులు పన్నిద్దఱు సూరులు। మానుగ విష్వక్సేనుఁడు మొదలగు
నానాపరిజను లా నారదుఁడును। దేవగణంబులు దిక్పాలకు లా
వనమున కధికజవాతిశయమ్మునఁ। జనుదెంచి మహాసంతోషమ్మున
మ్రొక్కినవారలముదమునఁగనుఁగొని। యక్కడనిల్చితివిదినూతనమగు

తిరుపతియగు నిట వరవైభవములు । చిరతరమగునని చెప్పిన విమ్మట
మతి గరిమమ్ములు నెఱపెడుకొఱకై । వరచిహ్నమ్ముల తెలుఁగెలుఁగిం
పేరుకల్గి కోనేరవ జగముల । నారూఢిగఁ దీర్థంబువు బొడమిన ప్రచు
పొడగనియందఱుబినద్భుతమని । యుడుగక సన్నుతులొనరింపుచునిం
పదరగ స్నానములందఱు సేయుచు । బదలికలెల్లను బాసిరి జనములు
ఆ విభవంబుల నన్నియుఁ గన్గొని । శ్రీవైష్ణవు లర్చించిరి భక్తిని
ఇట్టి మహత్త్వము లెక్కడ నెఱయగఁ । బుట్టిన నర్ధైవభూరిజనౌఘము
కాసులు రూకలు కనకటంకములు । భాసురదివ్యాంబరమణు లొప్పఁగ
కానుక లవి వెగ్గలముగఁ దెచ్చిరి । ఆణిముత్యముల హారంబులతో
సిరితిరి కవివారములందును । మీఱిన పరుషులు మెం దేతేరగ
వచ్చిన జనులకు వరము లొసంగుచు । అచ్చుగ మైజాద్యమ్ములఁ బాపుచు
భూతశంకలను భీతిరుజాళులు । చేతుల ముణుగులు జిహ్వాదోషము
పాతవేఁతులను బటు కుష్ఠ కఫ । వ్యాధిబాధలను హరియింపుచుఁ జి
ద్వోధనచేయుచుఁ బురుషోత్తముఁడై । చిక్కదేవరాజేంద్రుని కలలో
అక్కజముగఁ బ్రత్యక్షంబైనను । మ్రొక్కిలేచి కరములు ముకుళింపుచు
నిక్కమువేంకటపలయుండనుచును । అక్కఱతో ధనమర్పణ లొసఁగుచు
మక్కువ గిరిపై మంటప వితతులు । నిక్కగు గోపుర నిచయంబులు పెం
పెక్కన శిఖరము తేర్పడుతోరణ । కంభములు ఘనాగార ప్రాతము
లంతఃపూరితమైన కోశంబులు । వివిధ చిత్రముల వెంపిన తేరులు
ధవళచ్ఛత్ర పతాకము లమరఁగ । శ్రీకరమై తగుప్రాకారంబు ల
నేకంబులు నిర్మింపఁగవలెనని । నియమించినగతినే తిరుపతుల ను
భయములు సేయగ భక్తులు పూనిరి । తమవుభయములుగ ధనములనిచ్చెద
అమితములగు పను లందరు సేసిరి । వాహనములు చెలువంబుగఁ జేసుక
శ్రీహరికవి మతి తెచ్చిరి దాసులు । అంతట పట్టణ మమిత సుప్రజా
సంతతిచేఁ గడు సంతసమయ్యెను । అంగడివీధుల నమిత వస్తువులు
శృంగారములై చెందెను సిరులను । ధరణీసుర మందిరములు తఱచై
తిరువీథులు సుస్థిరముగ నొప్పెను । ఆటపాటలను పచ్చరసతులకు

మీటనఁజాలెడు మెఱుగుంతోఁబుల । నాగవాస మతి నాగరికంబై
రాగంబున గృహరాజు లొనర్చిరి । ఈవిధమునఁ బరియొసగగ గిరిపైఁ
గావించిన శృంగార గృహంబుల । శుభదివసంబున విభవోన్నతుఁడై
రభసమ్మున తూర్యములు చెలంగగ । అలమేల్మంగా నలినదళాక్షియు
వలగొను పరిజన వర్గమ్ములతో । పరమానందం బలరగ విల్చిన
సరసిజాక్ష మీచరణాబ్జములకు । ఘనతర సాష్టాంగ నమస్కారము
నురుభక్తిని నే నొనరించెదనో । జగతీశ్వర మీదగు తిరుణాళులు
అగణితములు నాకలవియె పొగడను । వివరించెదనే విన్నకన్నయది
అవధారు సమస్తామరవందిత । ఆఱుఋతువులకు నధివందితమగు
చారువసంతము జగమునఁ దొలిచెను । వెడవెడ విసరెడు సుడిమారుతముల
తడయక తరువుల తరచగు పత్రము । లన్నియు రాలఁగ నటతోద్ధ్రుత
మిన్నునలుగడల మెలుపులు మెఱసెను । నిగనిగమని బలునిగ్గులు దేరఁగ
నగమ ప్రతతుల చిగు రిగురించెను । విరహిమృగంబుల వేఁటాడుటకై
మరుఁడొరఁబెరికిన సురియలతెఱఁగునఁ । జాతకిసలయస్తోమము మెర
ఆతీరున సొంపగు పాదపముల । పల్లవులకు మది పల్లటమందఁగ [సెను
పల్లవకోరకపంక్తులు తనరెను । ప్రసవగుచ్ఛములు బటువుకలాటువు
లెసగు ఫలంబులు రసికులకయ్యెను । పికముల మనములు వికసనమందెను
శుకనికరమ్ములు సొంపు దనర్చెను । మధువులు కుత్తుకమంటఁగ్రోలుచును
మధుకరములు ఝుమ్మని విహరించెను । మణిగలపక్షులు మహనీయములై
మెరసెడుఫలముల మెక్కదొణంగెను । చందనమారుతచయములు పరిమళ
మందుచు వనములనల్లన మెలఁగెను । చెఱకువింటిదొర పురిగొని బలములఁ
బరపుచు పాంథులపై దండెత్తెను । ఈవిలసనముల విల్లొప్పెడిచో
నావై కాలంబను నెలవొదవిన । ప్రతికవివారము నతులోత్సవములు
వితతవ్యందనగతి దివసంబుల । వీడుణోడులే దెందును జగముల
చూడవేడుకలు శోభనకరములు । అవి దిశలం బ్రఖ్యాతం బైనను
మనుజవ్రాతము మనలకవచ్చెను । భూమీవరు లుప్పొంగెడి వేడుక
సామజహయరథ చతురంగబల । స్తోమంబులతో సొలయక వచ్చిరి

ఆంధ్రదేశ కర్ణాటద్రవిడ పీ । రంధ్రమ్ముగ నతిరయమున వచ్చెను
ద్రావిడ ఘూర్జరధరణీపతులును । ఏవసుధను మఱి యెన్ని దేశములు
గలిగిన వన్నిటఁగల ప్రజలెల్లను । వింపెల్లెడ కడు వేడుకవచ్చిరి [లును
బ్రాహ్మణజనములు ప్రబలక్షత్రియు । గహ్వరగుణములుకలుగువైశ్య
నాలుగుజాతుల నానానరులును । వాలుగట్టి యవిశ మ్మరుదెంచిరి
తమ్మటంబులును ధవళశంఖములు । కొమ్ములుపిల్లంగోవులు మొరయగ
చిటితాళంబులనటునిటు తట్టుచు । పటుగతినాడెడు బహుదాసరులును
వచ్చివిండి యావరపట్టణమున । విచ్చకువచ్చిన యురవులు గైకొని
ధిమిధిమియని మందిరములవీథుల । కొమరగువనములకొలములకెలనుల
నెక్కడఁజూచినయెడమింతయు లే । కక్కజముగప్రజయంతయునిండెను
జాతరదినములఁజక్కనివీథుల । నూతనతోరణజాతము లొప్పెను
కురుఁజుమేరువులతెరచప్పరములు । అరవటిగలుపురి వగణితమయ్యెను
పట్టాంబరములు పటుకేతనములు । పట్టణమునఁగన్పట్టెను మెఱయుచు
అగరుధూపసాంబ్రాణిగుగ్గిలపు । పొగలెందును ఘుమ్మన వాసించెను
చందనోదకము చల్లిరి వీధుల । పొందుగ ముత్యపు మ్రుగ్గులువెట్టిరి
ఫలకదళికలును బహుక్రముకమ్ములు । సులలితముగచెఱకులునెళవీథుల
ద్వారదేశములఁ దఱచుగఁగట్టిరి । భూరిసంపదల పుట్టిల్లనగను
ఈగతివిభవం బెనగఁగఁ బెళ్ళిను । సాగరమున రవి చయ్యనగ్రుంగెను
నలువయాజ్ఞఁ గాల్నిలువక తిరుగఁగ । వంపినచసుమువియలరవివీడ్కొని
చెలువగు భగపతిసేవ కనుంగొన । వెలిచెనరుణుఁడవనెగడెను గెంపులు
నీరంబుల భగవివహము చేరెను । ఆదెడుభృంగము లరవిందమ్ముల
యుదరంబుల నెమ్మది నిద్రింపుచుఁ । బదిలంబై యొప్పారుచు నుండెను
అంబర మనుచప్పరమున దేవత । దంబము పువ్వులదండలు కట్టియు
పరిమళధూపము పరిపినతెఱఁగున । గురుతారకములు విరులనునిండెను
అదన నమరులకు నమృతంబొసఁగిన । పదములపుణ్యం బొదవెనో కోయన
విశద చంద్రికలశశి యుదయించెను । దిశలెల్లను గడు తేజం బందెను
అప్పుడు పరిచరు లతిసంభ్రమమున । నొప్పుగ భగవిభునొగిఁగైసేయుచు

తారహారములు తగుపదకంబులు। దారుముత్యములు చౌకట్లు రుచి
స్ఫారంబగు కోటీరాంగదములు। గండపెండెరములు కడునొప్పగు పూ
దండలు ఘనపీతాంబరచయములు। మెచ్చగు కస్తురి పచ్చకప్పురం
బచ్చెరు వగు జవ్వాదికదంబము। తెచ్చినమనమున హెచ్చినవేడుక
అచ్చుగఁ దద్భూషాలంకృతుఁడై। కనకాంబర మొదికంబుగఁ గట్టియు
ఘనశంఖసుదర్శనములుపట్టియు। వరకౌస్తుభమణియురమున వెలుఁగఁగ
మణి తులసివిరుల్ సరములు మెరయగ। శతకోట్యర్యమసంకాశమ్మన
పతగాధీశ్వరుపై మోదముతో। అధిరూఢుండై యలమేల్మంగా
మధురవాణి యుర మందునెలుంగఁగ।తిర్వీధికి వేంచేసెడుచో ఘన
తూర్యంబులసందోహము మ్రోయగ। పగలువత్తులును పంజులు దీవ
ట్లగణితములునై యటుముందరఁ జన।గొడుగులుపడగలుకుంచెలుమెండై
యెడయింతయు లేకిరుగడఁ బట్టఁగ। చేతాళంబులు చెంగులు మురళీ
శ్వేతశంఖములు చెల్వకాహళలు। తప్పటలు మర్దళములు వడివడి
రొప్పు వీరణము లొప్పగుతక్కులు। నాద్యంబై యొప్పఁగఁదగుపంచక
వాద్యంబుల రావములు చెలంగఁగ।వీణెతంబురలు వెడవెడమీటుచు
గానమ్ములు భాగవతు లొనర్పగ। భూవినుతమ్మగు ద్రావిడవేదము
శ్రీవైష్ణవులు వచింపుచు నడవగ। మేళముగట్టుచు మెలఁతలు తత్తహ
తాళంబుల గతితప్పక నాడగ। ముందర జనవరముఖ్యులు తఱచై
సందడింప హయసామజములపై। నెక్కి వేడుకల నేతేరఁగ జను
లక్కజముగ నిండారుగ నడవఁగ। బిరుసుబాణములు బిసబిసరవముల
దురుసై నభమునఁ దొట్టుచు మెరయగ। అటుముందట చతురంగబలం
పటుగతినడవగ బహూత్కటమై।యీగతివీధుల నేతెంచెడుచో[బల
ఆగరుడోత్సవమపు డీక్షింపఁగ। క్రందుగ సురముని గణములతో సం
క్రందనుఁడుమదిక్పాలకముఖ్యుల। వనితలతో ప్రసవమ్ములుగురియుచు
చనుదెంచిరి పుష్కరమార్గంబున। తుంబురు నారదు లంబరపథమున
తంబుర వీణాధరులయి పాడిరి। వీడవివేడుక వేలుపుకన్యలు
ఆడుచుపాడుచు నలరుచునుండిరి। పౌరజనమ్ములు బహువిధఫలముల

నారికేడంబుల నైవేద్యములుగ । నర్పించుచుఁ బ్రమదాతిశయమ్ముల
నేర్పడఁజూచుచు నింపున నలరిరి । యిట్టిసంభ్రమం బెసగఁగఁ గన్యపు
పల్లకినెక్కి యప్పట్టణవీధులఁ । జుట్టివచ్చి గిరిసోపానమ్ముల
నెట్టన నెక్కియు నిజభవనస్థలి । గరుడునిదిగి మణిగణరోచులచే
నొరసపై తనరెడు వరమంటపమున । నధివసించి క్రమమల్లనందీర్చుచు
మధురఫలమ్ములు మఱి నానావిధ । చిత్రాన్నమ్ములు చిరువాలుమమే
లతిరసముల దధ్యన్నమ్ములతో । నారగించి భక్తానీకములకు
కోరినవరముల కూరిమి నొసగుచు । నవరత్నోజ్వల భవనాంతరముల
నవకుసుమంబుల నవకమ్మైతగు । మంచమ్మున సమ్మతినిందిరతో
మించినవేడుక మెలఁగుచునుండెదు । శ్రీవేంకటగిరిదేవ నమస్తే
భూవినుత మహాపురుష నమస్తే । మీనశరీరము పూని సోమకుని
దానడంచియును జదువుల ధాతకు । దయచేసిన మాధవుఁడ నమస్తే
శరనిధి మందరగిరి మునిఁగినచో । గురు కమఠాకృతిఁగుధరంబెత్తియు
సురలకు నమృతము పూరగనిచ్చిన । పరమాత్మదయాపరుఁడ నమస్తే
ధరచుట్టుకొనుచు దానవుఁబొలిగొని । కిరిరూపంబున మెరసిలోకముల
నలరించిన దైత్యారి నమస్తే । హరిఁజూపర వో రవి బాలునిపై
చురచురజూచెడు సురవైరిని నర । హరివై కంభమునందు జనించియుఁ
బరిమార్చిన ఘనబలుఁడ నమస్తే । బలి నణఁగించెడు తలఁపున వటువై
యిల మూఁడడుగుల నిమ్మని వేడియు । పుడమియుదివి రెండడుగులఁ
గడుకూర త్రివిక్రముఁడ నమస్తే । ధరణీవరులతి దర్పంబునపైఁగొలిచిన
మరచినవారల మర్దించుటకై । జమదగ్ని మునీశ్వరురాముఁడ వగు
నమిత మహాసత్వార్య నమస్తే । రవికులమున దశరథరాముఁడవై
దివిజవైరిఁబక్తిముఖునిఁ గూల్చిన । మునిజనావనామోద నమస్తే
ధరణీభారము పరిహరించుటకు । నరయఁగ వసుదేవాత్మజుండవై
కంసాది మహాగర్వాంధుల వడి । హింసించిన లోకేశ నమస్తే
త్రిపురరాక్షసస్త్రీల మానములు । నిపుణతఁ జెఱుపగ నీవుబుద్ధవై
హరుచాపమ్మున శరమైనిల్చిన । సురలోకస్తుత సుగుణ నమస్తే

తురగారోహణ మొనరంజేయుచు। మెరయుకల్కివయి తిరిగి జగమ్ముల
నిరవుకొల్పు దేవేశ నమస్తే। పరగ ననంతాంతర రూపమ్ముల
ధరియించి విరాట్పురుషుఁడు నీవై। పరమానందం బలరఁగ సుస్థిర
పరుఁడగు శ్రీ గోపాల నమస్తే। అపరాధసహస్రానీకమ్ముల
నపరబుద్ధియుతుఁడై నేఁ జేసినఁ। గృపతోడుత రక్షింపగవలయును
విపుల బుద్ధియును విమలజ్ఞానము। భవదంఘ్రిద్వయభక్తియునొసగుచు
భువనపావనాంబుజభవవందిత। మఱి మీగుణగరిమంబుల నొప్పెడి
వరమంజరి యెవ్వరు పఠియించిన। వ్రాసిన విన్నను వరసౌఖ్యమ్ములు
దాసీసుత మిత్రామోదమ్ములు। ధనకనక సమస్తైశ్వర్యమ్ములు
ఆయుష్యములు చిరారోగ్యమ్ములు। చారురూపములు సకల విద్యలను
ఘనసద్గుణముల నెనుపొందుదు రిల। నీకృతివసుమతి వినచంద్రాదులు
భూమీధరములు పొలుపగుతారలు। నెన్నివత్సరము లిరవై యుండెదు
నన్ని హాయనము లతి విలసితమై। యుండగ రక్షణ మొనరం జేయుము
పాండవపాలన పరమదయానిధి। తవదాసోహం తవదాసోహం

నవశేషాచలనాథ నమస్తే.

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## శ్రీవేంకటేశ్వరపంచచామరములు

---

శ్రీరమాధిపా కృపాధురీణ సుప్రవీణ సం
సారదూర వాసరేంద్రచంద్రకోటిభాసురా
నీరజాసనాదివంద్య నిర్గుణస్వరూప ఓం
కార నిర్వికార చిత్ప్రకాశ వేంకటేశ్వరా ॥ 1

శ్రీమహేశవందితా విరించిపూజితా సుగో
త్రామరాత్మదామృతప్రదా సదామరస్తుతా
సామవేదగానలోల సాధురక్షకా భవ
న్నామయోగి హృన్నివాస నాథ వేంకటేశ్వరా ॥ 2

పామరుండనై మదించి బ్రహ్మఘాతకుండనై
కాముకుండనై తివిస్మృతాంగనైతి నయ్యయో
తామసంబు మాన్పి నన్ను ధన్యుఁజేయు మీవు నిన్
నామయోగిహృన్నివాస నాథ వేంకటేశ్వరా ॥ 3

శైలమంది శైలగర్భశైల గాలి గర్భమున్
గాలిమంది యింగలంబు గర్భ నింగలంబునన్
నీలువట్టె నీలమంది నేలపుట్టె నిట్టిభూ
తాలమంది పెనుపట్టెఁ దంద్రి వేంకటేశ్వరా ॥ 4

యామకర్మరక్షరాను లిండ్లు కల్లిదండ్రులున్
తనవహోదరుల్ కుమారు లిమ్మనోహరాంగనల్
యానగోత్రబాంధవాప్త లిగజాశ్వముల్ భటుల్
తనమ ప్రభుత్వమింద్రజాలం మీక వేంకటేశ్వరా ॥ 5

ఆశఁ గన్న దల్లిదండ్రు లాండ్రు బిడ్డ లన్యులున్
నాశ మొం దెఱింగి తాము నాశ మొం దెఱింగియున్
ద్రోసి మాయ మోసపుచ్చు త్రోవ మూఢు లయ్యయో
లేశమంత మున్నెఱుంగలేరు వేంకటేశ్వరా ॥ 6

హిరణ్యమందు భూషణాదు లెల్లఁ గల్గురీతి సా
గరంబునందులం బహూర్మికల్ జనించునైవడిన్
పరాపరస్వరూపమైన బ్రహ్మమందు నిమ్మహా
చరాచరంబు లుద్భవిల్లెస్వామి వేంకటేశ్వరా ॥ 7

ఆకసంబునందు గాలి యాకులందు నిండునై
లోక నూవులందు నూనె సూర్యునందుఁ గాంతియున్
మాకులందు నిప్పు లున్నమాడ్కి నీవమస్తమం
దేకమై వెలుంగు నాత్మఁ డీశ వేంకటేశ్వరా ॥ 8

అనంతమందు సంభవించునట్టి భూతరాసులున్
అనంతమున్నఖండరూపమై వసించునైవడిన్
తనంత యీసమస్తకల్పితంబులందు నాత్మయున్
దనంతనే వెలుంగుచుండు ధన్య వేంకటేశ్వరా ॥ 9

ఆకసంబు నీలవర్ణ మట్లయుండునై వడిన్
కాకిచిప్ప వెండియట కానవచ్చునై వడిన్
ఏకమై వెలుంగునాత్మయెల్ల మూఢకోటికిన్
లోక వేఱుతోచుచుండు నమ్మ వేంకటేశ్వరా ॥ 10

కులాచలంబు లన్ని యట్టె క్రుంగినన్ సముద్రముల్
కలంగినన్ ధరాతలంబు కంప మొందుచుండినన్
మెఱుంగువహ్ని చల్లనైన మిన్ను విచ్చివ్రాలినన్
చలింపఁ డాత్మయోగి సుప్రసన్న వేంకటేశ్వరా ॥ 11

వెండికొండ యెత్తినట్టి వీరదానవేంద్రుఁడుం
గండుమీఱి వాలిఁదోఁకఁ గట్టినట్టి వాలియున్
చండబాణ మేసి వాలిఁ జంపినట్టి రాముఁడున్
ఉండిరే ధరాతలంబు నొంద వేంకటేశ్వరా ॥ 12

శవంబదే ప్రపంచ మెల్లఁ గన్గొనేటి యాత్మగా
మనంబునందు నిశ్చయించి మౌనియై చరింపుచున్
వినిర్మలాశ్రమాల్ వలెన్ భువిన్ జరించునట్టి స
జ్జనుండు రాజయోగి నమ్మసామి వేంకటేశ్వరా 13

కన్నకన్నచోట్ల కీర్తి కాకు సేయుడెందమున్
వన్నె వాసి యిచ్చు గురువువాక్యమెన్ని నిల్పుచున్
తన్నెఱింగి విన్నెఱింగి తన్నువిన్నుగా నెఱిం
గున్నవాఁడెసుమ్మ రాజయోగి వేంకటేశ్వరా ॥ 14

ముక్తికాంతయన్న పేరి మోహనాంగి యుండగా
యుక్తినావధూటిఁ గూడి యుండలేక యజ్ఞుఁడై
శక్తిలేనిమాయ యనెడి పాపజాతియంగనా
సక్తుఁడై నరుండు చెడును స్వామి వేంకటేశ్వరా ॥ 15

తనమనస్సె యెంచిచూడఁ దన్నుఁ జంపుశత్రువున్
దనమనస్సె యెంచిచూడఁ దన్నుఁ బ్రోచుమిత్రమున్
తనమనస్సు కోరెనేని తనకు శత్రువే సరి
తనమనస్సు గెల్చెనేని తనకుబంధువే హరి ॥ 16

అక్కరాక వేసి పుల్లనంబు లింత పోసినన్
చక్కరాను పాలుగూడు దాఁబెట్టి మ్రొక్కినన్
ధిక్కరించి వచ్చిపెట్టి ధిక్కరించి కొట్టినన్
ఒక్కబుద్ధి నున్నవాఁడె యోగి వేంకటేశ్వరా ॥ 17

శుభస్వరూపరత్నముల్ విశుద్ధహేమ హారముల్
ప్రభంజనమందు భూమి పర్వతతటులందు గంగయున్
విభావసుందు చంద్రుఁడున్ విచిత్రులైన పోలికన్
అభేదజీవుఁడున్ విచిత్రుఁడయ్యె వేంకటేశ్వరా ॥ 18

అల్లవంక మందుఁ జూడ వజ్రమున్న తైవడిగా
చల్లవజ్రపత్రమందు జలములున్న వైఖరిగా
తెల్లనద్దమందు నీడ తేలుచున్న పోలికగా
ఉల్లమందు జీవుఁడుండు టొప్పు వేంకటేశ్వరా ॥ 19

లోకమందు గబ్బిలంబులుగా శుకంబులున్న భ
ల్లూకముల్ మహోరగంబులున్న గార్దభంబులుగా
మేకలు వృకంబులు న్నెమిళ్లు ముక్తిఁబొందినగా
పోకుమానవుండు ముక్తిఁబొందు వేంకటేశ్వరా ॥ 20

శుక్తి నద్దగించు వెండి శుక్తిగన్న పిమ్మటగా
శుక్తియందె లీనమయ్యె సూటి నంబుజోదరా
ముక్తి నద్దగించుమాయ ముక్తుఁడైనపిమ్మటగా
ముక్తియందె లీనమయ్యె ముద్దు వేంకటేశ్వరా ॥ 21

స్నానముల్ వ్రతంబు లాఱు శాస్త్రముల్ పురాణముల్
దానముల్ శివార్చనల్ కథల్ వ్రతోపవాసముల్
మౌన ముత్సవంబు లాగనూదు లన్ని కర్మకే
కాని బ్రహ్మజ్ఞాని కింపు గావు వేంకటేశ్వరా ॥ 22

కష్టజీవనంబు నెంచి కాంక్షవింతకాల మీ
సృష్టిలోనదుఃఖపడుచుఁ జిక్కినాఁడ నో హరీ
భ్రష్టుఁడైతి నజ్ఞుఁడగా గృపాకటాక్ష ముంచినా
కిష్టమైనమోక్షపదము లిమ్ము వేంకటేశ్వరా ॥ 23

అమేఘమైన నెండమావులం బెఱుంగలేజల
భ్రమన్ జనేటి లేడిఁబోలె బ్రజ్ఞ లేక యజ్ఞుఁడై
సమస్తమాత్మగా నెఱుంగఁ జాల కూరకే జగ
ద్భ్రమన్ జెడున్ నరుండు సుప్రభావ వేంకటేశ్వరా ॥ 24

దారి నేఁగువేళ సౌఖ్యరాయుఁగన్నచో భ్రమన్
జారి సర్పభీతినొందు నందరీతి మాయచే
కోరి కానిదీవుఁదంచుఁ గోఁచవారిపీదనం
సారభీతి నొందునాత్మసామి వేంకటేశ్వరా ॥ 25

నామనంబునందు నీవు నన్నుఁ గాయుచుండగా
నీమహత్వ మేనెఱుంగ నేర కజ్ఞుఁడై భ్రమన్
భూమిలోనఁ బుట్టిపుట్టి పోయి పోయి దూచితిన్
స్వామి నన్నుఁ జూపవే ప్రసన్న వేంకటేశ్వరా ॥ 26

ఉర్విమీఁద వెఱ్ఱిగాను వోలె సంచరించితిన్
పర్వతంబుమీఁదఁ బెద్దపామురీతి నుండితిన్
గర్వి నీదిజంబుగన్న గాని ముక్తిఁ బొందునా
సర్వలోకనాయకా ప్రసన్న వేంకటేశ్వరా ॥ 27

అనిత్యమైనదేహ మందు నాసపుట్టి వెఱ్ఱినై
వసుంధరం జనించి దుఃఖవార్ధిలో మునింగితిన్
ప్రసన్నరూప సద్వివేక భక్తిముక్తిసౌఖ్యముల్
ఒసంగఁగా భవత్కటాక్ష మొప్పు వేంకటేశ్వరా ॥ 28

తనందెయున్న దిఙ్గణంబు తప్పినా జగంబులే
దనెంచి విశ్వమున్ సమస్త మంతరంగదృష్టిచే
ఘనంబు దోప సౌఖ్యరూపుఁగాని చూచునట్టి స
జ్జనుండె రాజయోగ ముఖ్యసామి వేంకటేశ్వరా ॥ 29

మృత్తికందుఁ బుట్టినట్టి మెండుకుండ లన్నియున్
మృత్తిక న్వినాశ మర్వి మీఁదలేని పోలికన్
సత్తమంది తోఁచునట్టి సర్వనామరూపముల్
సత్తుకుఁగా వినాగలేవు సామి వేంకటేశ్వరా ॥ 30

పొల్లులేని ధాన్యరాశి పొట్టువీడ రోఁకటన్
ఎల్లవారు దంచి బియ్య మెత్తుకొన్నలాగునన్
కల్లమాయ దోఁప నిర్వికార మైనబ్రహ్మమున్
ఉల్లమందుఁ గన్నవాఁడె యోగి వేంకటేశ్వరా ॥ 31

ఈ ధనంజయోపమాన లీ వృథాభిమానలున్
ఈ ఘనాతపస్వరూపు లీ రవిప్రతాపులున్
ఈ ధనాభిలాషలున్ మఱి ప్రచండరోషలున్
ఈ ధనంబు లీఘనంబు లింద్రజాలమే హరీ ॥ 32

ఈ మహాప్రకల్పముల్ మఱి ప్రసూనతల్పముల్
ఈ మఖాదికర్మముల్ మఱి సమస్తధర్మముల్
ఈ మహామహత్త్వముల్ మఱి పురందరత్వమున్
ఈ తపంబు లీవ్రతంబు లింద్రజాలమో హరీ ॥ 33

ఎంగిలంగనాధరంబు తెంగి లావుపాలు నిం
కెంగిలన్ని వస్తువుల్ మహీతలాదిభూతముల్
ఎంగి లీసమస్తమున్న యెంగిలం చెఱంగియున్
యెంగి తెంగి రెండు రేద్యులీశ వేంకటేశ్వరా ॥ 34

కూటిమీఁది యాస తొత్తుఁ గూడుకల్గపిమ్మటన్
హాటకంబు మీఁదియాస హాటకంబుగల్గినన్
కోటిమీఁది యాస దీని కాదిదైన బుద్ధికి
న్లోఁటి యాసపెట్టె తోరమేశ వేంకటేశ్వరా ॥ 35

ఇట్టులయ్యె యాత్మ గాలె ప్రాణవాయు వగ్నియే
పెట్టి శీతమయ్యె నీరు విస్తరింపఁ గేశవా
వట్టిమన్నె దేహమెన్న వ్యర్థమైనదేసుమీ
యిట్టిదే దశేంద్రియంబు లీశ వేంకటేశ్వరా ॥ 36

కొట్టకైన పాటలన్ని బొమ్మలాటలేసుమీ
లక్షలేనికాపురంబు లన్ని స్వప్నముల్ సుమీ
పక్షపాత్రబంధుకోటి సంతకూటమే సుమీ
యిజ్జగంబు వేంకటేశ యింద్రజాలమే సుమీ ॥ 37

కన్నకన్న పిల్లలోనఁ గాయ మేమ మంచుటల్
మున్నిమున్ని గల్లబెల్ల కేమ చుట్టవచ్చుటల్
వన్నెవన్నె కాళ్ల కేమ వంగి వంగి మ్రొక్కుటల్
మన్న నేమ గన్న వెనుక నవ్వులాట నోహరీ ॥ 38

మోహనాంగి వంచవచ్చి మ్రోలనిల్వ మాయయున్
ద్రోహ యుంచుఁ గానలేక దొడ్డసౌఖ్య మంచునో
ఊహ నేఁదలంచి నమ్మి యుర్విఁ బద్ధదుఃఖముల్
హాహరీ యదేమిచెప్పుదయ్య వేంకటేశ్వరా ॥ 39

పదరి చెదరి చందరించు ప్రాణవాయువుల్ సదా
కదలమెదలనీక పట్టి కట్టి వేర్పుగల్గినన్
ముదిమి గదిమి వృద్ధుఁడున్న ముద్దువాఁడవై కడున్
పొదలుపదలువెదలు దివ్యయోగి వేంకటేశ్వరా ॥ 40

విప్పుగొప్పకమ్మలన్ వివేకసౌకుమార్యముల్
మెప్పుచొల్పు నాటపాటమెల్పు ప్రేమకార్యముల్
ఒప్పుమోహనాంగి చెల్మినొద్దనుండి వేఁడినన్
ఒప్పుకున్నవాఁడె రాజయోగి వేంకటేశ్వరా ॥ 41

శ్రీశ్రీశ్రీశ్రీశ్రీ

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## శ్రీ వేంకటేశ్వర దండకము

* * *

శ్రీమద్రమాకాంతకాంతోరురత్న ప్రభాభాసమానదివ్యకి-
రీటా జగత్ప్రాణిచింతా ఘనధ్వాంత విధ్వంస సంపూర్ణచంద్రార్కబింబ
ద్యుతిస్నిగ్ధబద్ధోజ్జ్వలత్కుండలా పుండరీకోద్భవాఖండ లేశాదిముఖ్యామ
రానంద సందోహసంధానకృద్ధ్యుమ్న ఘుమధ్వానరాకేందు శోభాభిరమ్యాబ్జ
హస్తా సురద్విట్చిరశ్ఛేదనోదారధారా పరిస్ఫూర్తిసక్రాంగ విచ్ఛేదచక్రా
యుధా దానవవ్రాత నిర్ధూననోద్యద్గదాదండ బద్ధోజ్జ్వలత్ఖండకాండా
సనా యిందిరా వాసవక్షోవిభి క్షేపితాదర్శవత్కాంతమణీ యోజ్జ్వలత్కౌ-
స్తుభాలంకృతా భక్తసస్యావళీభాగ్య వర్షోదితానక్త నీలాభ్రసంభాస
మానాంగసంఛన్న విద్యుత్ప్రవత్కాంచనోదార దివ్యాంబరా నారదా
రాధితానీరజాలేక్షణాసారవేదాంత విస్తార సౌధస్థితాదేవదేవా మహా
దేవవంద్యా జగత్పావనాలోకసంభావ నాగణ్యపుణ్యోదయా ఓదయా
వేశ శ్రీశేషశైలేశ శ్రీవేంకటేశా భవద్దాసదాసానుదాసుండ నోదేవ
నీవేగతిం బ్రోచెదో యెట్లు రక్షించెదో నీదు చిత్తంబు నాభాగ్యమీవే
దయాదృష్టిరావేకృపంగావవే భక్తచింతామణీమీయనంతావరంబులా
మీచరిత్రంబులన్ విన్నవింపగ నేనేర్తునే పన్నగాధీశతల్పా భవద్దివ్య
మాహాత్మ్యముల్ దివ్యమౌనుల్ సురాధీశనాగేశవాగీశులెన్న విత
ర్కింపలేరైన మీదివ్య నామంబులెవ్వేళలా వర్ణనల్ సేయు భూదేవ
ముఖ్య ప్రసాదంబునన్ మీకటాక్షంబునన్ నేర్చినట్లేప్రశంసింతు నాతం
బ్రసన్నుండవై నన్ను మన్నింపవే కన్నతండ్రీసుపర్వాద్రిలీలా విరాజించు
శ్రీవేంకటాగంబునందుండి నిత్యోత్సవశ్రీలు జెన్నొందు మైసూరి శ్రీచిక్క-
దేవ క్షమాపాలుపాలన్ బ్రసన్నుండవై కామితార్థంబులన్ బ్రేమతోవిత్త
వందా మహారాజరాజ్యంబునన్ మేటియౌకోటయైయొప్పలందెప్పరం
బైన యప్పామలూరీ పురప్రాంతసీమా మహోదార మందార

బృందంబులున్ చందనాశ్వత్థమాకందసాలంబులున్ కేతకీ చంపక
వ్రాతభల్లాతకీ చూతపోతంబులున్ దాలతక్కోల హింతాలతాలంబులున్
బూగ పున్నాగ జంబూపలాశంబులున్ వింబ రంభా కపిత్థంబులున్
ద్రాక్ష రుద్రాక్ష ఖర్జూర తాంబూలవల్లీ లవంగంబులున్ నారికేళాది నానా
వనీజాత సంతానముల్ కంతుసేనాపరిభ్రాంతి వారింపుచున్ వింత
పుష్పంబు లావిర్భవంబంది శ్రీకాంతకున్ ధ్వాంతహారంబులై నంత
తంబున్ దగం గాచి విందారఁగాఁ బండి మెండైన తేదోఁపులున్ జక్ర
వాకీ బకస్వచ్ఛహంసావళీ కుక్కుటానేకకోయష్టికీరంబులున్ గేకిపైకాది
నానావిహంగంబులున్ సింహ శార్దూల దంష్ట్రిభ భల్లూక గోకర్ణశాఖా
మృగేంద్రాది నానామృగానీకముల్ తోకలై యుండు పెన్ గోవలన్
గావలన్ హీర గోమేధికస్ఫార వైదూర్య మాణిక్య చంద్రోపలేంద్రాశ్మ
సాంద్రోరు ముక్తాలవద్విద్రుమానీక సత్పుష్పరాగంబులన్ హెచ్చులౌ
పచ్చలన్ మెచ్చులై యొచ్చటన్ జూచినన్ ముచ్చటల్ నించు శైలో
చ్ఛ్రయస్థానముల్ జాతి సేవంతి వాసంతికా మల్లికా వల్లికల్ పెల్లుగా
వల్లి యుల్లంబులన్ జల్ల నేయంగ ళాపిల్లి భాసిల్లు కుంజంబులన్
దుమ్మెదల్ గ్రమ్మఱం గమ్మగాఁ ద్రిమ్మఱన్ ఘుమ్మనం బాడి
బల్మిమ్మరంబైన పూరెమ్మలన్ జిమ్ము చొక్కమ్ములౌ కమ్మఁదేనెల్
ప్రసాదమ్ములై యిమ్ములన్ వింది పెల్లేఱు శైవాల నేపారు పూఁ
దోఁటలన్ పీటుగా నొప్పు నచ్చోటికిన్ మీరు వేంచేయుటం జేసి భవ్య
వ్రతన్ సర్వశేషాచలం బంచు నెంచంగ విఖ్యాతమౌ పట్టణం బయ్యె
నం దందమౌ విందుకాంతాశ్మరశ్మిన్ బ్రకాశమ్ములౌ మంటపవ్రాత
ముల్ మింటితో రాయుచున్ జంటలౌ గొప్ప రాచప్పరాల్ చారు
సౌధంబులున్ బొల్చు శ్రీకాకరంబైన ప్రాకారమధ్యంబునన్ హేమ
ధామంబునన్ నిల్చి భక్తాళికిన్ గామనీయ ప్రదుండై మణిన్ తోళ
నేపాళ బంగాళ కర్ణాట కాంధ్రాది భవ్యప్రదేశ ప్రజల్ అప్పులన్
గొల్వఁగాఁ దెప్పలౌ కానుకల్ గొప్ప ముత్యంబులున్ మాడలున్
రూకలున్ మంచి వస్త్రంబులున్ వద్దికాసుల్ వరార్ద్దుగాఁ గొంచు

నల్దిక్కులం దిక్కుటిల్లంగ సాంద్రంబులౌ సింధురేంద్రంబులన్ స్యంద నాందోళికాసైంధవాశ్వంబులన్ బొందుగా నెక్కి సామోదులై వచ్చు భూపాలకుల్ భూసురక్షత్రవిట్పాదజవ్రాతముల్ గీరు గంధమ్ములన్ జారు చేలంబులన్ గోర మీసంబులన్ జుట్టి తాళంబులన్ బట్టె నామంబులన్ మీసరంబైన వేసంబులన్ వేసటల్ మాని గోవింద గోవింద గోవింద యన్ దాసరుల్ తమ్మటౌఘధ్వనుల్ ధిమ్మి ధిమ్మంచు మ్రోయన్ వెసన్ బెక్కులౌ మ్రొక్కుబళ్ళన్ ముదం బెక్కు పెన్మక్కువన్ వచ్చు వల్జాతి నా నా నరశ్రేణిచే జాతరై యొప్పుచో పారమైనట్టి కోనేరనన్ గీర్తివిస్తారమై యొప్పు కాసారరాజంబునన్ నవ్య కల్లోలఫేనంబులన్ నర్తనం బొప్పు నావర్తముల్ గల్గి బల్బుగ్గలన్ వెగ్గలంబైన యుర్విన్ జనుల్ చూడఁగా దివ్యగంగానదీ తీర్థ ముప్పొంగుచో సేవ్యమౌ విష్టసంసిద్ధిదంబంచు సంప్రీతచేతస్కులై వేద వేదాంగ సంవేదులౌ విప్రులున్ విష్ణుతత్వజ్ఞులౌ వైష్ణవోత్తంసులున్ దీర్ఘరాజంబునన్ బ్రార్థనల్ సేయుచున్ గీర్తనల్ పాడుచున్ స్నానసంధ్యాద్యనుష్ఠానకృత్యంబులం దీర్చి శ్రీవాసుదేవార్చనల్ సేయ శాల్యన్న సూపాజ్యభక్ష్యాది భోజ్యంబులన్ వారలన్ దృప్తులం జేసి రంతన్ దివానాధజాతాఖ్య నౌప్వారు నవ్యాసరోత్తంససాయంతవేళన్ గరుత్మంత వాహోత్సవంబంతఁ జెల్వొంది శృంగారమై హారి కేయూర హారాది భూషావళుల్ దాల్చి పేరాణిముత్యంబు చొకట్లు కర్ణంబులం బెట్టి రంగుల్ దొరంగించు బంగారుచేలంబు చుంగారుగాఁ గట్టి చొక్కమ్ములౌ కమ్మతావుల్ గుబాళించు పూదండ లొక్కుమ్మడిన్ గంఠపీఠంబునన్ వైచి మేలైన కస్తూరి ఫాలమ్మునం దిద్ది రత్న ప్రభా భాసురంబైన కోటీరరాజంబు శీర్షంబునన్ మించు హర్షంబుతో మంచి శ్రీవత్సుఁడై శంఖచక్రంబులం బట్టి పక్షీంద్రుపై నెక్కి యక్షీణరోచుల్ దిగాంతంబులం బర్వ దిగ్విదిక్కన్ సొంపు దీపింప వేంచేయు వేళం వతస్వాధపాళీను పర్వాంగనాళుల్ ముదం బంది మందారసూనంబు లందంద వర్షింపఁగాఁ గోట్లసంఖ్యైన దివ్వెల్ల విశ్రేణికాదీపికల్ గంధశ్యోతు

లిర్వంకలన్ జీకటుల్ మాపి మధ్యాహ్న భావంబు దీపింపజేయంగ భేరీ మృదంగాద్యుదారధ్వనుల్ మ్రోయ ఢమ్మంచు శంఖమ్ము లొప్పార నినాదింప హెగ్గాళియల్ జెగ్గలం బొప్పఁ దీర్ఘైన కర్ణాటవీరుల్ తుటారింప తోరమ్ములౌ కొమ్ము లీరమ్ముగా మ్రోయ ధింధింధిమిధ్వానపై తమ్మటమ్ముల్ పురోగమ్ములై యొమ్మఁ దెన్నాద మొప్పార తప్పెట్లు చే బట్టి తాళంబులం బట్టి కోడంగదావర్లు రాజింపగా నాదఁ జెంతన్ లపన్నాట్యశాలాంగనల్ తాళగానాదులన్ గేళిఁ జూప శ్రీవైష్ణవుల్ చెంగటన్ ద్రావిడామ్నాయముల్ తేప వాచింప వందెల్ మతిన్ గంచు తాళంబులం బట్టి సూరాని నామాంకితుల్ హేలమై నాడుచున్ పీడు జోడొప్పఁగాఁ వారు పైఁ దాళికుల్ గల్గి శ్రీవేంకటేశా సురేంద్రస్తుతా హే పరా కంచు సంబించఁగా గంటికల్ పంక్తి నాయాపముల్ మాని తాడించు నప్పంచవాద్యధ్వనుల్ ఒక్కటా హంబులం దొక్కట స్నంది ఘోషింప భూమండలేశుల్ వెనన్గందు మెండైన శుండాలతండంబు నెద్దేజితో నోజలౌ తేజులన్ రాజసం బొప్పగా నెక్కి యగ్రప్రదేశంబునన్ గుంపులై సొంపుమీఱంగ నేతేర బల్పాలుగాఁ బట్టు పెల్లాలవట్టంబులున్ గుందనచ్ఛత్ర సందోహముల్ చామరవ్రాతముల్ వింది దండవ్వి రాజింప సాంబ్రాణికాధూపసంఘంబు వాపింప కర్ణాటక ద్రావిడాంధ్ర ప్రజాకీర్ణ వర్ణార్ణవోదీర్ణ ఘూర్ణస్వనంబుల్ ప్రపూర్ణంబులై యెల్లెడం బెల్లుగా వింది రంజిల్ల పిట్లొప్పు స ప్పట్టణశ్రేణి లందెల్ల వేంచేసి దేవాలయద్వారదేశంబునన్ నిల్చి నాగారివాహంబు వేగంబునన్ దిగ్గి బంగారు మున్మంటపంబందు వేడ్కన్ తరంగింప నాసీనులై షడ్రసాన్నంబులున్ బంచకజ్జాయముల్ పక్వమైనట్టి నానా ఫలంబుల్ నివేదింప నామోదముం జెంది కర్పూర వీడెంబు లర్పింపఁగా నంది యార్త్రప్రజాపాలనం బొప్పఁగావించి సంతుష్టచిత్తంబునన్ రత్నసౌధంబునన్ నూత్నజాతి ప్రసూనోజ్జ్వలం బైన పర్యంకవర్యంబునం దిందిరం గూడి క్రీడా వినోదంబులన్ వేడుకల్ గాంచు శ్రీ వేంకటేశా భవద్భృత్యుండఁ గావ నా విన్నపింపఁగనైనట్టి యీ

దండకంబందు న్యూనాతిరిక్తాపశబ్దక్రియాహీనముల్ గల్గినన్ దోషముల్ మాన్పి మాపాలి వేల్పైన శ్రీరామచంద్రుండవై నీవె కైకొమ్ము మీకున్ సమర్పింప నే నెవ్వఁడన్ సర్వలోకాత్మకా సర్వభూతాత్మకా సర్వగా శర్వరీనాథ కంజాప్తనేత్రా భవ న్నవ్యచారిత్రముల్ గల్గి చెల్వొందు నీ దండకం బెవ్వరే విన్న వర్ణించినన్ వ్రాసినన్ సంతతా యుష్యముల్ బాల సౌభాగ్యముల్ పుత్రలాభంబులున్ మిత్ర సందోహముల్ రాజపూజ్యంబు లారోగ్యముల్ నిత్యమాంగల్యముల్ నిత్య సంతోషము ల్గల్గియుండం గటాక్షించితో నన్ను రక్షించితో పన్న గారిధ్వజా యుందు తారార్క పర్యంత మీ దండకం బందమై భూతలం బందుఁ జెన్నొందియుండంగఁ బాలింపుమీ యిందిరానాయకా మంద రోద్ధారకా భక్తమందార తుభ్యం నమస్తే నమస్తే నమస్తే॥

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## శ్రీ వేంకటేశ్వర దండకము

శ్రీమద్రమానాథసేవా సమాయాతదేవా సురవ్రాతమాణిక్య
మౌళిచ్ఛటా కాంతిజాల స్ఫుటీభూత నైజాంఘ్రి కంజాతయుగ్మంబు
మ న్మానసాంభోజ కింజల్క పీఠస్థలిన్ నిల్పి శ్రీయుష్మత్ కృపాలబ్ధమా
ర్ద్వీక మాధుర్య వాక్చాతురిన్ జాల వర్ణించెదన్ నీవు వారాశిమధ్యంబు
నందుండి దిఙ్మండలవ్యాప్త చంద్రప్రభా భాసమానుండవై యున్న
దైత్యారి నీ నాభికంజాతుఁ డైనట్టి యా ధాత కౌతూహలం బంద
డెందంబులో నెంచ మత్స్యాకృతిన్ మించి యబ్ధిం బ్రవేశించి యా
వీర దైత్యోగ్రవంశాంబుధిన్ సోమునిన్ సోమునిన్ ద్రుంచి మోదం
బునన్ నాల్గు వేదంబులన్ దెచ్చి వాగ్భర్తకున్ గర్తవై యుండి రక్షిం
పవే నిమ్మటన్ మేటి తామేటివేసంబునన్ మందరాధారమౌ ఘోరమౌ
భారమున్ దాల్చి మేల్ సూకరాకారమున్ బూని వక్రాదులన్ జాల
ఘోరంబునన్ భీకరంబైన వారాశిలోఁ జొచ్చి దుర్వార గర్వోద్ధతుం
డౌ హిరణ్యాక్షు మర్దించి విశ్వంభరాభారమున్ గోర ముంగోల నే
దాల్చి చంచద్గతిన్ మిక్కుటంబైన మే లుక్కకంబంబునన్ దిక్కులన్
వెక్కు కాంతుల్ నితాంతంబుగన్ నింత మద్దండతన్ నారసింహా
కృతిన్ బొందుగాఁ జెంది సంభావనం బుగ్రవేగంబుతో ధీరతన్ గుంభి
కుంభస్థలిన్ జించి చెండాడు చందంబునన్ మత్తదైత్యేంద్రుకుక్షిన్ విదా
రించి ప్రహ్లాదు నాహ్లాదమున్ జేయవే వామనుండై బలిన్ గిట్టి పాదం
బునన్ మెట్టి దట్టించి పాతాళమున్ జేర్పవే జామదగ్న్యుండవై రాజ
లోకంబు ముయ్యేడుమారుల్ కుఠారాగ్రధారాహతిన్ దున్మి తూఁ
టాడవే కోటి కందర్ప లావణ్య ధిక్కారకృద్దివ్య తేజోవిరాజుండవై
భానువంశాగ్రగణ్యుండవై రామచంద్రుండవై దేవసంఘంబులన్ గావ
నా రావణున్ లోకవిద్రావణున్ దండిమత్తేభ సంభోజముల్ ద్రుంచు
ధంగిన్ దురంబందు శీవిన్ విభాళింపఁగా నేసి యుద్గాఢమౌ మత్తకం

బుల్ తెగఁ దున్మి లోకైక విఖ్యాత సీతాముఖోద్భూత సీతా సమేతుండవై వేడ్క సాకేతపట్టంబునన్ జేరి పట్టాభిషిక్తుండవై మీఁది లోకంబులన్ గావవే దేవకీగర్భసంభూతుఁడై చెన్ను కల్యాణ కృష్ణాభిధానంబునన్ రుక్మిణీ సత్యభామాది గోపాంగనా చిత్తకంజాతమిత్రుండవై యుండవే స్నిగ్ధబౌద్ధస్వరూపంబునన్ యాగభాగంబులన్ నీవు వాదార్చి కల్క్యవతారంబునన్ పారసీకాది దౌర్జన్యసంఘంబులన్ ద్రుంచి సద్భక్తసంతాన సంతానభూజోపమానుండవై యొప్పి శ్రీ శేషశైలాగ్రవాసుండవై యొక్కనాఁ డుల్లమం దుల్లసిల్లంగ దేవాంగనానీత గాంగేయ కుంభాంతరన్యస్తదివ్యాంబుపూరంబునన్ రంగుగా మంగళస్నానమున్ జేసి శృంగారమై తళ్కుబంగారుచేలంపుఁ జెంగుల్ చెలంగన్ విజాంగంబునన్ హౌసు గావించి నిర్యత్న నిర్యత్ప్రభాజాల సద్రత్నకోటీరమున్ నీటుగాఁ దాల్చి బాలేందు సంకాశఫాలస్థలీన్యస్త కస్తూరినామంబుచే శస్తమై యంగఁ జెల్వొంది శ్రీకారవర్ణోపమానంబులై యున్న కర్ణంబులన్ స్వర్ణసత్కుండలోద్భూత కాంతిచ్ఛటల్ గండపాళిన్ బ్రసారింపగా భాసురోదారతారాళహారాది సన్మౌక్తికోదార హారమ్ము లాకంధరంబంది పొంపొందఁ గీలించి నిర్వక్రతన్ దైత్యచక్రంబులన్ విక్రమాటోపతన్ బ్రక్కలించేటి చక్రంబు దర్పోత్తమత్తారి దైన్యాతి దైన్యస్థితిం గూర్చు మన్నట్టి పెన్నుంద వై విన్ను చెన్నొందగాఁ జూచు చింతామణీభామ నేమే విలోకించి నేనాను నీ సద్గుణవ్రాతమెన్నంగ మున్మాటి కేచోటులన్ దీటు రానేరదేయంచు తాఁ గట్టిగా కౌగిటం జేర్చి మోవావి పల్ కెంపులన్ దారవశ్యంబు నొందించి చాసీతిబంధంబులన్ జాల రంజిల్లగాఁ జేసి సంతోష సౌఖ్యాబ్ధిలోఁ దేలుచున్ లేచి చింతామణీభామతోఁ గూడ సానందతన్ అందణాధీశుపై నెక్కి ముఖ్యాశ్రితానేక సద్భక్తసందోహముల్ గొల్వ రంజిల్లగా వచ్చి సంద్రాన్వయాంభోధి సంభూత కల్పద్రుమాకల్ప ప్రేమాద్రిరంగేంద్రు సన్మందిరావాసివై చాలఁ బోషింపుచు న్నుండి కల్యాణకృష్ణస్వరూపంబునన్ బొల్చు శ్రీవేంకటేశా రమేశా కృపాదృష్టితోఁ జూచి రక్షింపవే మమ్ము నీ దండకం బర్వి నాచంద్రతారార్కమై యుండు శ్రీశా నమస్తే నమస్తే నమః.

---

శ్రీ

# శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు

## శ్రీ రమా పరిణయము

శ్రీవేంకటేశ్వరుఁ జిత్తమందుంచి
భావించి తరిగొండపతిని బూజించి
శ్రీభారతిని హయగ్రీవునిఁ దలఁచి
ప్రాభవంబున గురుఁ బ్రస్తుతిచేసి
కరమర్థితో రమాకల్యాణసరణి
తెరగొప్ప రచియింతు ద్విపదకావ్యముగ
ఘనమైన తత్కథాక్రమమెట్టిదనిన
వినరయ్య కవులార విద్వాంసులార.

### నారాయణుని దేవతలు ప్రార్థించుట

నారాయణుఁడు జగన్నాథుఁ డచ్యుతుఁడు
క్షీరవారిధియందు శేషతల్పమున
యోగనిద్రారతి నరుశరానంద
సాగరమగ్నుఁడై శయనించి యుండ
అపుడప్పటికి శంభుఁ డజుఁడు దేవతలు
తపములు వచ్చి మోదంబు దీపింప
ముకుళితహస్తులై ముందఱ నిలిచి
యకలంకభక్తి నిట్లనిరి వారెల్ల
దేవ దేవ సమస్త దేవతారాధ్య
సేవింత నీ యోగనిద్ర మేల్కొనవె
పరమాత్మ మమ్మెల్లఁ బాలించుకొఱకు
నిరుపమం బగు యోగనిద్ర మేల్కొనవె

యనుచుఁ బ్రార్థింపఁగా నాదివిష్ణుండు
కను విచ్చి యందఱఁ గలయ వీక్షించి
మందస్మితాస్యుఁడై మహాత్ములార
యెందుకు వచ్చితి రిచ్చోటి కనిన
పరమాత్మ మీదివ్యపాదపద్మములు
సురుచిరభక్తితోఁ జూడ వచ్చితిమి
మమ్ము మన్నించి మా మనవి పాలించి
సమ్మతంబుగ విను సత్యసంకల్ప
నిరత మిట్టి యోగనిద్ర నుండినను
శరణాగతుల నేలు సరణి యెట్లగును
సర్వజ్ఞుఁడవు సర్వశక్తియుక్తుఁడవు
నిర్వాణమయుఁడవు నిర్వికారుఁడవు
కావున నీపాద కమలద్వయంబు
భావించి నిన్నాత్మపతిగాఁ దలంచి
సహజమౌ నీ శుద్ధసాత్త్విక కళయె
మహనీయతపము సమ్మతముగాఁ జేసి
సవిఁ బూని జలరాశిపట్టియై పుట్టి
యొనర నిన్నే కోరుచున్న దిచ్చోట
నీ వామృగాక్షి పాణిగ్రహణంబుఁ
గావింపవే నిత్యకల్యాణ యనిన
నవ్వుచు తరిగొండనరహరి వేడ్క
నివ్వటిల్లఁగ వారినిం జూచి పలికె:

### నారాయణుని యనుగ్రహోక్తి

గరళకంధర పద్మగర్భాదులెల్ల
సరవిని వినుఁ డొక్క సరణిఁ జెప్పెదను
భూలోకమున శేషభూధరమందు

నే లీల దీపింప నిలిచి యచ్చోట
వెంకటేశ్వరుఁడన విఖ్యాతిఁ బొంది
పొంకంబుగా నుందు భూపాలకరణి
మచ్చిక నలమేలుమంగాభిధాన
మిచ్చి సంప్రీతి నా యిందిరాపతిని
నే శీఘ్రముగను పాణిగ్రహణంబుఁ
జేసెదనని పల్కెఁ జిరునవ్వు నవ్వి
గుణులుగా వారి పేర్కొని ముదం బెసగ
పరమాత్ముఁ డందుండి పెనమై వచ్చి

శ్రీహరి వేంకటాద్రికి విచ్చేయుట

శ్రీవరాహస్వామి చేకొనియున్న
శ్రీవేంకటాద్రిపైఁ జేరి వేడుకను
అప్పుడు శ్రీవరాహస్వామి నడిగి
తప్ప కా క్షేత్రంబు దా నాక్రమించి
నలువొప్పఁ దరిగొండ నరసింహుఁ డనఁగ
విలసిల్లుచుండె శ్రీవేంకటేశ్వరుండు

శ్రీహరి, బ్రహ్మాదులను క్షీరాబ్ధికడకుఁ గన్యనడుగఁ బంపుట

అంత నచ్చటికి బ్రహ్మాదులు వచ్చి
సంతోషచిత్తులై చక్రి వీక్షించి
వేదాంతమూర్తిం వినుతింప నగుచు
నాదినారాయణుం డట వారి కనియె
నో పంకజాసన! యో ఫాలనయన!
యో పాకశాసన! యో మౌనులార!
వెలఁగుచు మీరువచ్చినదంద మెల్లఁ
దెలిసెను మీరింకఁ దీవ్రంబుగాను

క్షీరవారిధిఁ జేరి శ్రీరమాపతిని
నేరీతినైన నా కిమ్మని యడిగి
నిరుపమలగ్నంబు నిర్ణయించుకొని
పరగున రమ్మన్న సంతసం బంది
హరియాజ్ఞ వడసి వారరుగుచుండగను
పాలగరుడి దీర్చి పచ్చని మ్రావి
పైరీలతో వెంటపట్టఁగాఁ జూపె
అదిమొదల్ శకునంబు లతిదివ్యములుగ
మది కిష్టముగ నయ్యె మార్గంబునందు
అందుకు సంతోష మధికంబుఁ గాగ
నంద రాక్షీరాబ్ధి కరిగిన లేచి
వారికి నెదురుగా వచ్చి సాగరుఁడు
కూరిమి మీఱఁ దోడ్కొనివచ్చి నగుచు
మారియుచు మణిపీఠములమీఁద నుంచి
యిరవొందఁ బూజించి యిట్లని పలికె.

సముద్రుని సంప్రశ్నము

వరుసగాఁ బరమపావనులార! నన్ను
కరుణించి వచ్చినకార్యమే మనిన
విని వారలంద రా విమలమానసుని
గనుఁగొని పల్కి రుత్కంఠ నిట్లనుచు.

బ్రహ్మాదులు కన్య నడుగుట

వనరాశి యొక శుభవార్త చెప్పెదము
వినవయ్య నీ వది విశదంబుగాను
రహిమీఱ నాదినారాయణుఁ డిపుడు
మహియందు నత్యంతమహిమ దీపించ

అరుదైన వెంకటేశాభిధానమున
నెరసి శేషాద్రిపై నిలిచి యున్నాఁడు
అతనికి నీ పుత్రి యగు రమాసతిని
హితమొప్ప నడుగ మే మిటకు వచ్చితిమి
అనిన ధన్యుఁడనైతి నని సాగరుండు
మనమున నుప్పొంగి మధుసూదనునకు
నిచ్చెద మత్కన్య నిపు డన్న వారు
మచ్చిక నతని సన్మానంబుఁ జేసి
లలితమైన వివాహలగ్న మేర్పఱిచి
జలరాశి యొసఁగిన సకల వస్తువుల
చెలువొందఁ గైకొని శేషాద్రిఁ జేరి
జలజాక్షునకు మ్రొక్కి సరవి నిట్లనిరి.

బ్రహ్మాదులు స్వామికి వివాహనిశ్చయ మెఱిఁగించుట

స్వామి సాగరుఁడు శ్రీసతిని మీ కొసగఁ
గామించుచున్నాఁడు ఘనభక్తిమీఱ
నలుగాన మిమ్ము నెయ్యంబుతో నిపుడె
తటుకునఁ బెండ్లికిఁ దర్లి రమ్మనుచు
అన విని తిరిగొండహరి నవ్వి వారిఁ
గనుఁగొని పల్కె నుత్కంఠ దీపింప.

పెండ్లి పయనము

పనిఁబూని శంకరబ్రహ్మాదులార
పెనుఁబొందఁగాను నా పెండ్లికి మీరు
పరగ మీ మీ కుటుంబంబులతోడ
సరగున రమ్మన్నఁ జని వార లపుడు
తమ తమ సతులతో తమ కుమారులతో

తమ తమ పరివారతతులతో మగిడి
వచ్చినవారితో వరలగ్నమందు
హెచ్చుగా విహగేంద్రు నెక్కి యచ్యుతుఁడు
పరవి ననంతవిష్వక్సేన ముఖ్య
పరివారవితతి సద్భక్తితోఁ గొలువ
ముద మొప్ప విభవన ముఖ్యసంయములు
పదిలంబుగాఁ బరివేష్టించి పొగడ
హరివిరించి సురేశ్వరాదులు చెలఁగి
విరవిగాఁ బద్మాక్షువెనువెంటఁ జనఁగ
వరుసగా ఘనభేరివాద్యముల్ మొరయ
తఱచైన మంగళద్రవ్యాళితోడఁ
జవి చవి యా క్షీర జలరాశిచెంత
ఘనముగా నిలిచె నా క్రమము సాగరుఁడు.

వరపూజ

ఇవి తన పరివార వితతులతోడఁ
దనరార శోభనద్రవ్యముల్ గొనుచు
దొరకొని మంగళతూర్యముల్ మ్రోయ
వరుసగా దారపుత్రాదులతోడ
నలువొప్ప తరిగొండ నరసింహుఁడైన
సలలిత వెంకటాచలనివాసునకు
హెచ్చిన భక్తితో నెదురుగా వచ్చి
నచ్చుగాఁ దగు పూజ లచటఁ గావించి
అందుండి బ్రహ్మరుద్రాదులతోడ
పొందుగా హరి నాత్మపురమున కపుడు
తోడుకొని పోయి బంధుజనంబుతోడ
విడుదులలో నుంచి వేడ్కతో నంత

సహజమణులఁ బరిచారకుల్ చెలఁగి
రహిమీఱఁ బచ్చతోరణములతోడ
మురువొప్ప ముత్యాల ముగ్గులతోడ
తరుచైన వింత చిత్తరువులతోడ
క్రమముగా నగరు శృంగారంబు చేసి
విమలమౌ కల్యాణవేదిక వింద
తలకొని మంగళద్రవ్యంబు లుంచి
వెలుఁగ బంగరు పెండ్లిపీఁటలు వెట్టి
కరమొప్ప ముత్యాలగద్దెలం దుంచి
సరువడి రత్నకంబళములఁ బఱచి
హరిరాక,గోరఁగా నప్పు డందుండి
వరరత్నభూషణావళు లంబరములు
ధరియించి తోడ ముత్తయిదువల్ రాగ
గురుతుగా ముత్యాలగొడుగుల నడుమ
ఘనతరంబుగ గంగ గౌతమి యమున
అనుపమ తుంగభద్రాదు లైనట్టి
వననిధిభార్యలు వరవైభవముల
సమరాగమున భోగవతితల్ గొలువ
సలలిత వాద్యఘోషంబులతోడ
వెలయగా హరియున్న విడిదికి వచ్చి
కమనీయభక్తి నా కమలలోచనుని
సముచితక్రమములఁ దాఁ బూజించి
రహిమీఱఁ గుసుమహారము కంఠమందు
విహితంబు గావించి వేడ్క రెట్టింప
తక్కినవారిని తగఁ బూజ చేసి
మక్కువ దీపింప మఱి యిట్టు లనిరి.

## పేరంటము పిలుపు

రయమున మా మందిరమున కో గిరిజ!
ప్రియమొప్ప రావమ్మ పేరంటమునకు
రామాలలామ భారతి నీవు వేగ
ప్రేమతో రావమ్మ పేరంటమునకు
మునివధూమణులార మచ్చటమీర
పెనుపొంద రారమ్మ పేరంటమునకు
సిరి నొప్పుచుండు శచీదేవి నీవు
పెరిమతో రావమ్మ పేరంటమునకు
తెలుఁగొప్పఁ దక్కిన దిక్పాలసతుల
మెరిసి పేరంట మిమ్ముల మీరు రారె
గరుడగంధర్వాది కామినీమణులు
మెరసి పేరంటంబు మీరెల్ల రారె
అని వారు పేరంట మందఱిఁ బిలువ.

## పెండ్లి యేర్పాట్లు

నావర సాగర సోము డుచిత క్రమముల
అచ్చట బ్రహ్మరుద్రాదులతోడ
మచ్చికతో నాత్మమందిరంబునకు
గొనికొని హరిని దోడ్కొనివచ్చి యచట
మునులసమ్మతమున ముదము దీపింప
తయితక్కు లెసగ నా పంకజోదరుని
ప్రియముమీఱ వివాహపీఠమం దుంచి
వలనొప్ప తక్కినవారి నందరిని
వలనొప్ప విహితాసనంబులం దుంచి
విలసితమూర్తులై వెలయు విశ్వేశ
జలజాసనాదులు సభికులు గాఁగ

పరగ శ్రీ పార్వతి భారతి ప్రముఖ
తరుణులు పెండ్లిముత్తైదువల్ గాగ
వరుసగా నందు వివాహకృత్యములు
శౌరి శౌరి నా కన్యవుఁడు నెరవేర్ప
మంగళస్నానాది మహితకృత్యములు
సాంగంబుగాఁ జేసి సకలోత్సవములు
సలుపొప్పగాను పుణ్యాహవాచనము
విలసితస్నాతక వేదవ్రతములు
చేసి కాశీయాత్ర శ్రీహరి చనగ
వాసిగాఁ దోయధి వచ్చి ప్రార్థించి
కపటనాటక నీవు కాశి కేఁగెదవె
యిపుడు నా సుతను నీ కిచ్చెద ననుచు
మగుడి తోడ్కొని పోయి మందిరమందు
జగదీశ్వరుని నిల్పె సంప్రీతి నపుడు

## స్వామి కల్యాణము

అనుపమంబైన కన్యావరణంబు
మునివరుల్ జరుపఁగా మురిసి సాగరుడు
పదిఁబూని భక్తితోఁ బంకజాక్షునకు
మనము రంజిల్లగా మధుపర్కమిచ్చి
నవ్యభూషణములు నవ్యవస్త్రములు
దివ్యగంధంబులు దివ్యమాల్యములు
కమలాక్షునకు రమాకన్యకామణికి
ప్రమదంబుతో సమర్పణ మొప్పఁ జేసి
శుభముగా నా రమాకన్య నా హరికి
తన వధూయుక్తుఁడై దానంబు చేసె
కర మొప్ప నా రమాకన్యకామణిని

కరుణించి హరికరగ్రహణంబుచేసె
నిరుపమంబగుదరనీలకంఠమందు
సురుచిర మంగళసూత్రంబుఁ గట్టె
పరసతమీఱ శ్రీపతిశిరంబందు
తఱచైన వేడ్కతోఁ దలఁబ్రాలు వోసె
జలజాక్షశిరముపై జలరాశికన్య
పొలుపొందఁ దలఁబ్రాలు పోసె నీరీతి
అక్షతారోపణమ్మైన పిమ్మటను
లక్షణవతియైన లక్ష్మితోఁ గూడ
సలలిత వేంకటాచలవాసుఁ డనఁగ
నలువొప్పు తరిగొండ నారసింహుండు
అలరుచు లాజహోమాది కృత్యములు
వలనొప్ప వేర్వేర వరుసగా నడిపె
మరుతరంబుగ నాలుగోనాఁటి రాత్రి
వరుసగా నిజబంధువర్గంబుతోడ
పొలుపొందఁ దరిగొండపురధాముఁ డనఁగ
వెలసిల్లుచున్న శ్రీవెంకటేశ్వరుఁడు
అలమేలుమంగతో వమరాగ మెసఁగ
వలలితమాణిక్య సదనమధ్యమున.

బువ్వముబంతి

పేరైన బంగారుపీఁటలమీఁద
కోరి బువ్వముబంతిఁ గూర్చుండె నపుడు
గణుతింప నాగంగ గౌతమి యమున
మణికర్ణికయును నర్మద తుంగభద్ర
మొదలైన జలరాశి ముఖ్యకామినులు
వదమలచిత్తలై సంతోష మెసగ.

ఘలుఘల్లు మని కాళ్ల గజ్జె లందియలు
వలనొప్ప మ్రోయఁగా వచ్చి వేడుకను
పరగ వచ్చుటఁ బైఁడివళ్లెరా లుంచి
గరిమతోఁ బాత్రాభిఘారంబుఁ జేసి
బహువిధభక్ష్యముల్ పక్వశాకములు
విహితదివ్యాన్నముల్ వింతపచ్చళ్లు
తఱచై నమృతము దుగ్ధములు తేనియలు
పెరు గూరుఁగాయలు ప్రియముగాఁ దెచ్చి
వరుసగా వడ్డించి వాసించుజలము
కరమొప్పు సౌవర్ణ కలశాళి నిండ
నించి యుందుంచి రాసీరతోదరుని
గాంచి నవ్వుచు నీలకంఠుఁ డిట్లనియె
జలజాక్ష నీవు మాజలరాశియింటి
కలుములచెలి నిట్లు గైకొన్నకతన
ఘనమానసౌఖ్యంబు లబ్బె నీ కిచట
పొసఁగ నాకలిదీర భుజియింపవోయి
మీన రూపము దాల్చి మెండుగా జలము
పానంబు జేసినప్పటివలెఁ గాదు
సునిర్మలాన్నంబు నిచ్చుట నీవు
పూరి యాకలి దీఱ భుజియింపవోయి
పరగఁ దాఁబేలవై స్వల్పజంతువుల
నరుదుగా భక్షించినటువలెఁ గాదు
అలర నీకురుచులు నతిరసంబులును
పొలుపొందఁ దృప్తిగా భుజియింపవోయి
దొరకావి పందివై తుంగగడ్డలను
గరగర న్నమలినట్లై వది గాదు
కరజికాయలు వడల్ గారె లిడ్డెనలు

పొరిపొరి రుచులుగా భుజియింపవోయి
పూని నృసింహరూపున దైత్యురక్త
పానంబుఁ జేసినప్పటిరీతి గాదు
తెలివితో నిప్పుడు తేనెపానకము
నలువొప్ప నీవు పానము సేయవోయి
సలలితంబుగ బ్రహ్మచారి వ్రతముం
బలపి యీవఱకు గృహస్థుఁడైనావు
విమలాత్మ నియమముల్ విడిచి యీవేళ
భ్రమదీర నన్నియు భక్షింపవోయి
లలిని బ్రహ్మఋషిత్వరాజఋషిత్వ
ములఁ గాయపండ్లు బిమ్ముగ మెక్కఁదావ
తనియక వెన్నముద్దలు మ్రుచ్చిలించి
తివిదిగంబరుఁడవై తిరిగిననాఁటి
బడలిక దీఱ నీ పరమాన్నమెల్ల
తొడరి నీవాచేరతోఁ ద్రావవోయి
కలికితనమున నాఁకలి దీరఁబోదు
కులుకుతో నిపుడు సంకోచింపవలదు
భువి నెన్నఁదగుతత్త్వకోవిదులైన
వివిధపదార్థముల్ వింతగా నిపుడు
ముజ్జగంబుల కాదిమూలమైనట్టి
బొజ్జనిండఁగ నీవు భుజియింపవోయి
అన విని తరిగొండ హరి నవ్వి శివునిఁ
గని యిట్టు లనియె బల్ గారవంబునను
పన్నగాభరణ ! యీపగిది నాతప్పు
లెన్నెద వెపుడు ని న్నెఱుఁగనే నేను
చక్కని పునుకకంచంబు చేపట్టి
యెక్కడెక్కడ బిచ్చమెత్తినఁ గాని

ఆఁకలి దీరక యలనాఁడు విషము
గైకొని మెక్కినకైవడి గాదు
ఇప్పు డీదివ్యాన్న మిష్టంబుగాను
మెప్పుగా భుజియింపు మేము సూడఁగను
మును నీవు ఘనభూతముల సంహరించి
దనరార మెక్కి యంతట నైనఁగాని
పరితృప్తిఁ జెందక పావమందైన
చిరుతొండభక్తుని శిశువుమాంసంబు
భక్షించినటుగాదు బహురుచుల్ గాను
భక్షించు మిప్పుడీ భక్ష్యంబు లన్ని
అనలునిఁ గంటిలో నణఁచి యున్నావు
గనుక నీకాఁకలి ఘనముగా మండు
కావున నిచ్చోట గలపదార్థములు
నీవె తోసేయుము నేఁడు నిగ్గంగ
యెల్లవా రెఱుఁగ నీ పీడిగదాని
కల్లుకుండను మ్రుచ్చుగతి దాఁగినావు
గాన మాలిన్యంబు గల దది పాయుఁ
బూని మాయెంగి లిప్పుడు నీవు గుడువు
అని భక్తశేషాన్న మతఁ డారగించు
కనకపాత్రంబులోఁ గ్రక్కినవైచె
శంకరుఁ డది చూచి సంతసం బంది
పంకజోదరునితోఁ బలికె నిట్లనుచు
తోయజనయన భక్తుకుఁ దాళలేక
బోయదా యెంగిలి బోవేసినావు
కావున దోషంబు గల దది పాయు
నీవు నాయెంగిలి నేఁ డారగించు
అని హరిపల్కిర మందు శంకరుడు

తనభుక్తశేషంబు తప్పక వేసె
అది చూచి శ్రీవిష్ణుఁ డానంద మొంది
మదనారి వీక్షించి మగుడి యిట్లనియె
పరమేశ నీశీల భావంబు పూర్వ
మరుదుగా తోయకన్నవ్వకే తెలుసు
నిపుడు నేఁ జెప్పిన నిందున్నవారు
నిపుణత దీపింప నిన్ను నవ్వేదరు
తనరార నాసహోదరిని పార్వతిని
గమఁగొని కాతు నీగౌరవం బిచట
అని పల్క విని శివుఁ డంబుజోదరుని
గమఁగొని పల్కె నుత్కంఠ నిట్లనుచు
జలజాక్ష వినుము నీ చపలత్వసరణి
గమఁగొన గోపసుందరులకే తెలుసు
నే నిందుఁజెప్పిన నిన్ను నవ్వేదరు
గాన చెప్పను రమాకన్యను జూచి
కాచెద నేఁడు నీ గౌరవం బనుచు
సూచింప హరిహరుఁ జూచి యిట్లనియె
విటలాక్ష వినుము నీవిశ్చలత్వంబు
దిటమైన మోహినీదేవికే తెలుసు
చలపాది నీ కామసంకల్పసరణి
లలిమీఱ బ్రహ్మాదులకు నెల్లఁ దెలియుఁ
జెలఁగి యిం దామాట చెప్పిన నీకు
తలవంపు లని నేఁడు తాళియున్నాఁడ
అని యిట్లు హరిహరు లన్యోన్యముగను
మొనసి భాషింపుచు మరియు నత్తరిని
అలహరిభుక్తశేషాన్నభక్ష్యముల
చెలు వొప్పఁగైగొని శేషాద్రి తమజ

వరుస వచ్చటి పంక్తివారి కందరికి
పరమోత్సవంబునఁ బంచి వడ్డించి
సిరి కిట్టు లనియె నోచిగురాకుఁబోఁడి
శిర మరవాంచి కో సేయకున్నావు
చక్కరపొంగలి సకలభక్ష్యములు
మెక్క సంకోచ మేమిటికి నీ విపుడు
కులుకుముద్దుల పెండ్లికూతుర నీవె
పొలుపొంద నివియెల్ల భుజియింపవలయు
అని నవ్వుచుండగా నదిచూచి యమున
పనిఁబూని హిమశైలబాల కిట్లనియె
నేమమ్మ పార్వతి యీవసిబిడ్డ
నీమాట లన్న విన్నెవరు మెచ్చెదరు
పిన్నది నీవు చెప్పినపదార్థములు
పన్నుగా నొకటైన భక్షింపలేదు
మునుకొని బ్రహ్మాండముల నీవినావు
కనుక నీకడుపతి ఘనముగానుండు
అటుగాన భక్ష్యభోజ్యాదు లెన్నైన
పటుతీవ్రముగ నీవు భక్షింపఁ గలవు
కొంకక నీ విందుఁగోరినవెల్ల
నింక వడ్డించెద నీవు దారగించు
అనినఁ బార్వతి నవ్వి యమున నీక్షించి
యెనలేని మోదముతో నిట్లని పలికె
నోయత్తగారు మీకొనరఁ గూఁతురని
పాయక ముద్దత్తు పట్టఁగాఁ జేసి
బాలిక చిల్లావి పాలదల్లావి
పాలు ద్రాగ దటంచుఁ బలికితి రిపుడు
బాలికయైన యీ పరమపూరుషుని

శాలిమితోఁ గూర్చి తపమెట్లు చేసె
పరగ మాయన్నయా బ్రహ్మాండమయుని
గుణితుగా వలపించుకొన నెట్లు నేర్చె
విశదంబుగాను భావింప మీతనయ
పసిబిడ్డ యెట్లగు బహుసూత్రధారి
అదియెట్లనంటె మహాసాత్వికులకై
పొదుపైన గర్వంబు పుట్టింప వేర్చు
కపటంబుతో కాలగతుల భావించి
యెపుడు పేదలనైన హెచ్చింపనేర్చు
మునుకొని హెచ్చించి మోనంబు చేసి
ధనమదాంధులనైనఁ దగ్గింపనేర్చు
నీ పెండ్లికూఁతురే యెల్లజాతులను
చాపల్యమున మించి చరియింపుచుండు
కావునఁ బసిబిడ్డ గాదు మీమాట
లీవేళఁ గాదననేల నాకడుపు
గొప్పయంటిరి నేను కోరిన వెల్ల
నిప్పుదు వర్ధింప కేల దాచెదరు
అన విని తుంగభద్రాదులు వగుచు
ఘనపదార్థము లన్ని గ్రక్కునఁ దెచ్చి
రాసులు వోసి పార్వతిని వీక్షించి
బోసేయు మనశైలపుత్రి యిట్లనియె.
నానర వర్ధించితిరో యత్తగారు
పనిఁబూని యాఁకలి పాయునే దీన
దీకాని మీరు వర్ధించిన వెల్ల
ప్రాకటంబుగ నొక్కపంటికి రావు
పొలుపొంద నసుఁ దృప్తిఁ బొందింత మనుచు
పలికితి రదియు దబ్బఱ లాయెఁ గాని

చెలువొప్ప మాయన్న శేషాద్రిమీఁద
పులియోగిరము మంచిపొంగళ్లు ఘృతము
పొనగ దధ్యోదనంబు ఐకాళకాతు
ననమానరుచి మనోహరము లిడ్డెనలు
అతిరసంబులు దోసె లప్పముల్ వడలు
ప్రతిలేని శర్కర పరమాన్నములను
మెచ్చి తా భుజియించు మీయట్టివారు
వచ్చిన నన్ను మవారిగా నొనగు
అటువంటి ఘనుఁడు మీయల్లారికంబు
నెటువలె సైరించు విధియేల దాలు
పెనుటొంద మీరింత పేదవారైతె
ఘన మేమి మీ రమాకన్య నెత్తుకొని
వెంకటాద్రికి వచ్చి వెలయమాయన్న
కంకితముగ వివాహముఁ జేసి యచ్చటఁ
గలపదార్థములు మీకడుపుల వింద
చెలువంబు వింద బోనేసి రారాదె
ఉప్పు కప్పులు చేఁప లుండు మీయింట
తప్పఁగ ఘనపదార్థంబు లెక్కడివి
అప్పుడు డంబార్థమై మమ్ము విటకు
రప్పించి కడుపులు కట్టు చేసితిరి
బొలుపొంద మీతద్యతోఁడ్యాదు లిపుడు
లలిమీఁద మాకుఁ జాలవు నిక్కముగను
పూని మమ్మును దృప్తి పొందింపలేక
దీనత్వమున నోడితిరి మీర లిదిన
విని నీలకంఠుండు వికవిక నవ్వి
తనపతి వీక్షించి తగ నిట్టు లనియె
పార్వతి మీయన్న బ్రహ్మాండకుక్షి

సర్వజ్ఞులకుఁ దిది సత్యంబు గనుక
కడుపు నిండదు వంటకం బెంతయైన
కడఁకతో జలధికిఁ గలపదార్థములు
ఉప్పుతో సంతతం బూరుచున్నట్టి
కప్పలు చేఁపలు గలవంటి వపుడు
కావున వారికి గలపదార్థములె
యీవేళ వడ్డింతు రెన్నైన నవియు
మెండుగా మీయన్న మెక్కిన కడుపు
నిండుఁ దక్కినవెల్ల నీవారగించు
చెలియ మీయన్నకు శేషాద్రిమీఁద
కలిగియున్నవి వడ్డికాసులు గనుక
పేరైన చేరుదులిష్యా మన్నంబు
సార మింపుగలేని చప్పిడన్నంబు
కాటువోయిన పంటిగంజిసాదంబు
మేటిగా బోసేవి మెరయుచునుందు
అటువంటివారి కీయలఘుదివ్యాన్న
మెటువలె నైరించు నిదియేల బాల
నిప్పుడు మీయన్న కిదిచాలదంటె
తెప్పింతు నామంచి తిరుపణాచాలు
అనికేరడముఁ జేసినటువంటి విభుని
గనుఁగొని హిమశైలకన్య యిట్లనియె.
స్వామి మా జలజాతసంపద దెలిపి
యీమాడ్కి మీరంటె యేమి చెప్పుదును
మాయన్న తిరుపణామధు సంతతంబు
పాయక భుజియించు భక్ష్యశిలోద
తెరగొప్ప నటుగాన తిరుణాచాలు
హరికి సయింప నయ్యెవి యొందఁ గాని

తెప్పించుఁ దటువంటి తిరుపతాచాఱు
మెప్పుగాఁ గ్రోలును మీచెల్లె లవిన
నగి యిట్లు పలికె నానాగకంకణుఁడు
నగజ మాలిష్మ వి ట్లనినందు కిపుడు
సుదతి మీయన్న చూచుచు నుండఁగానె
యదె చూడు నీ చెంప లదర వేసెదను
సరవి నాచెల్లెలి సత్కటాక్షమున
నరులలో మీయన్న నడిమికి వచ్చె
అదిగాక గుణహీనుఁడై నట్టివాఁడు
కుదురుగా నేటికి గుణవంతుఁ డయ్యె
చెలఁగి మాచెల్లెలిఁ జేపట్టెఁ గనుక
వెలయ మీయన్నకు సిరి వింత గలిగె
అంతకు ముందు ముచ్చై దాఁగియుండ
వింతగా మీయన్న యెవరికిఁ దెలుసు
అన విని తరిగొండహరి మహేశ్వరునిఁ
గనుఁగొని పల్కె నుత్కంఠ దీపింప
నందివాహన నీవు నాసహోదరివి
మందుఁడవై యిన్ని మాట లాడితివి
మున్ను నాచెల్లె లిమ్ముగ నిన్నుఁ గలసి
మన్నించి నీకింత మహిమ గల్పించె
అప్రమాణుఁడవు నీవై యుండఁగాను
సప్రమాణునిఁ జేసి జగతిలో నిలిపె
అరయ వనాకారి వై యున్ననీకు
మరి సుందరాకారమహిమ గావించె
వెలయ మాచెల్లెలి వీక్షింపకున్నఁ
దెలియదే నీ పరదేశిత్వసరణి
అనఘ నీచెలెలే యధికురా లనుచుఁ

దవర నాచెల్లెలిఁ దక్కువయమచు
పలికితి వవు దెంతొ ప్రౌఢుఁడవుగను
వెలవొప్ప విను మైతె నీ చెల్లెలితి
యొవర మండినచోట నుండక తిరిగి
జనులను వంచించు చపలాత్ములాలు
కావున మాశైల కన్యకసాటి
యేవిధంబునఁ గల్గ దీమాట లేల
అప్పుడు నీవు నెయ్యంబుతో మాకు
దెప్పింతు వంటివి తిరుపణాదాలు
తప్పక మాకిట తనివి దీరగను
తెప్పింతు మది యెంత తెప్పించఁగలవొ
నాకడు వందునై నను విందకున్న
నీకుఁ జంద్రునికళ విపుడు దాగింతు
చల్లని తిరుపణాదాలు ద్రావుటనె
తొల్లిటినుండి చందురునకు నీకు
తెల్లగా నుండెడి దేహంబు గలిగె
కల్లగా దీమాట కన్య మీనొమ్మ
ఇంక మాట్లాడకు మింతియే చాలు
శంకర ఖోనేయు సంతసంబునను
అవిపకపకనవ్వె నప్పు డాహరివి
గనుఁగొవి పలికె సాగరుఁడు నవ్వుచును
జలజాక్షి నీవును శర్వాణినిభుఁడు
బలవంతు లానందభరితు లన్నిటను
ఒక్క రొక్కరికన్న నుత్తమోత్తములు
తక్కక మీకు భేదము లేదు గనుక
మొనవి నవ్వులకు బల్ మెచ్చుట మీఱ
ననుకొంటి రీమాట లానందముగను

జలజాక్ష మితిలేని జలజభాండములు
పొలుపొంద నెవ్వరు పేరొజ్జలో నుండు
కావున నీకు నాఁకలి దీరఁ దృప్తి
గావింప మే మెంత గలవార మరయ
మాకుఁ గల్గినయంతమాత్ర మీవేళ
చేకొని నీవు భుజింపవే యనిన
జలజాసనాదు లాజలరాశి మాట
కలరుచు మేలు మేలని మెచ్చి రపుడు
హరిహరుల్ ముదమంది రందరితోడ
పొరిపొరిఁ దృప్తిగా భుజియించి లేచి
పరిశుద్ధముగఁ గరప్రక్షాళనములు
పెరవొప్ప నయ్యె నావేళ నందరికి
విలసితలీలల విడెము లిప్పించి
తలకొని యిష్టకథావినోదముల
సలలిత వెంకటాచలవాసుఁ డనఁగ
వలువొప్పఁ దరిగొండ నారసింహుండు
అమితసంతోషమగ్నాత్ముఁడై చెలఁగి
కొమరొప్పఁగా నందుఁ గొలువు గూర్చుండె
శ్రీవెంకటేశుఁ డాశ్రితజనావనుఁడు
పావనాకారుఁడు బ్రహ్మాండమయుఁడు
పన్నగశయనుండు భవవిదూరుండు
వన్నెల తరిగొండ నారసింహుండు
అంత నచ్చటనుండి హాటకకంక
మెంతయుఁ బ్రీతితో నెలమి నెత్తుకొని
వేఱొక్కవిడిదికి వేడ్కతో నరిగ
వారిని దెలిపి గంగాదు లై నట్టి
సాగరాంగన లెల్ల సకలోత్సవముల

వేగ శ్రీలక్ష్మిని వెంటఁ బిల్చుకొని
వింతగా హరియున్న విడిదికిఁ బోయి
సంతోషమున రమాసతిచేత నపుడు
విహితంబుగా నాదివిష్ణుదేవునకు
రహిని సర్వోపచారములు చేయించి
పిలువు నీపతి నని ప్రేరేపఁ దాను
కిలికించితాపాంగకించిదానమిత
యగుచు నాయకునిమో మల్లనఁజూచి
నగ గుల్కఁ బిలిచె నవ్వనిత యిట్లనుచు
జలజాతనయన నాస్వామి యిచ్చటికి
యలసి వచ్చిన దేమి యాన తీవోయి ।
నిపుణత్వ మెఱుఁగక నే నిందుఁ జేయు
నపచారములకు నీ వలిగి వచ్చితివో
వెలయ మజ్జనకు నివ్వేసాలచేత
నళికింపఁ దలఁచి నేఁ డలిగి వచ్చితివో
నెట్టన మా తల్లి నీకు వడ్డించి
నట్టి యన్నము చాల కలిగి వచ్చితివో
ప్రాకటంబుగ సర్వభక్ష్యాళి మెక్కఁ
యాఁకలి దీర కి ట్లలిగి వచ్చితివో
పమ్మగాఁ జెల్లెలౌ పార్వతి కచట
నన్నంబు పాల కి ట్లలిగి వచ్చితివో
తిరుపణాచాళ్లైనఁ దెప్పింతు ననిన
హరుని వాక్యముల కి ట్లలిగి వచ్చితివో
పేదవారింటిలోఁ బెండ్లి యాడితివి
యూదాయ మే మని యలిగి వచ్చితివో
అవను పెండ్లికిఁ దీసి నప్పెల్లు దీర్తు
నని విచారమున ని ట్లలిగి వచ్చితివో

సొరిదిగా వర్ధికాములు గూడఁబెట్టి
పరగ వరాల నేర్పఱుప వచ్చితివా
చాల నీ కుపదలు సమకూర్పఁగలము
లే లక్ష్య మే మింక లేచి రావోయి
బుస్సుబుస్సున నర్కఁజూవి వచ్చితివి
లెస్సాయె వీఁకఁ జాలు లేచి రావోయి
వాలువిరీతి విబ్బంగి నల్గదురె
లీలా వినోదుఁడై లేచి రావోయి
ఎలమి మాలోఁ దప్పు లెవ్వి గల్గినను
తొఁలగి రాఁదగునె ముద్దుల స్వామి యిపుడు
అపరాధములు గాచునటువంటి నీకు
కపట మేమిటికిఁ జక్కనిముద్దుసామి
తటుకున వెన్నముద్దలు మ్రుచ్చిలించి
నటువలెఁ గలశ మిం దవలీలగాను
చెలఁగుచు నేఁడు మ్రుచ్చలి తెచ్చినావు
వలనొప్ప శివుఁడు నవ్వఁడె ముద్దుసామి
మొనసి నీకంచంబు మ్రుచ్చిలించుటకు
పనిఁజూచి బలునగుబాట్లయ్యె ననుచు
సిగ్గుతో పార్వతి శివుఁ జూచి వెఱచి
తగ్గుచున్నది సహోదరి దిక్కుచూడ
శివుఁడు చంద్రుఁడు నీవు చేసినపనికి
యవిరళంబుగఁ జాల హాస్యంబు సేయ
తలచుచున్నా రింక దయచేసి లేచి
నెలవొప్ప రావోయి నీకు మ్రొక్కెదను
మహనీయ శేషహోమముఁ జేయవలయు
విహితంబుగా లేచి రావోయి
ఎదురు సూచెదరు బ్రహ్మేంద్రాదు లచట
పదమలచరిత నాస్వామి రావోయి
నలువొప్ప నెట్లైన నన్ను మన్నించి
సలలితహృదయ నాస్వామి రావోయి

అని యిట్లు ప్రార్థించువటువంటిపతిని
గని హరి దరహాసకలితాస్యుఁ డగుచు
యిందిర కరపద్మ మింపొందఁ బట్టి
యందుండి కదలి మహావైభవమున
వచ్చి తత్పూర్వవివాహపీఠమున
హెచ్చుగాఁ గూర్చుండి యిందిరతోడ
మహనీయ శేషహోమముఁ జేసి యవుడు
సహజంబులై చెల్లు సకలకృత్యములు
వరుసగా నెరవేర్చి వరలగ్నమందు
హరి తోయధిని జూచి యమర నిట్లనియె
మామ సోముఁడు మీకు మాయత్తగారు
శ్రీమహాలక్ష్మిని జెలఁగి తోడ్కొనుచు
అజరుద్రనిర్జరేంద్రాదులతోడ
భుజగశైలమున కిప్పుడు వచ్చి యిచట
గలవిశేషములు మీకన్నులఁ జూచి
యలర మీమనకను మ మ్మాశీర్వదించి
మగుడి పత్తురు రండి మావెంట ననఁగ
యగణాధిపతిముఖ్యు లంద ఱారీతిఁ
ప్రియముతో రండని పిలువఁగా జలధి
భయభక్తు లెసగఁ దప్పక సమ్మతించి
వివిధభూషణములు వివిధాంబరములు
వివిధంబులగువస్తువితతులు దెచ్చి
హరికి రమాకన్య కపుడు నొప్పించి
మతిమతి సంతోషమగ్నుఁడై చెలఁగి
హరిపద్మభవనిర్జరాదుల వారి
వరవధూమణులను వరుసఁ బూజించి
బహురత్నభూషణాంబరము లర్పించి
సహజంబుగాను శ్రీపతికి వేడుకను
పరగ ముత్యపుదోడిఁబ్రాలు గట్టించి
మురిపంబు మీఱ నాముద్దుపట్టికిని

అరణంబుగాను దివ్యాశ్వబృందములు
కరిరథావళులను గలపదార్థములు
దానదాసీజనతతులతో నిచ్చి
వాసుదేవునివెంట వచ్చె నత్తఱిని
అలరార బ్రహ్మరుద్రాదు లందుండి
నలువొప్ప నిజవాహనము లెక్కి రపుడు
సంతోషచిత్తుఁడై జలజలోచనుఁడు
వింతగా వందల వేడ్కఁ దోడ్కొనుచు
అతివతో గరుడవాహనముపై నెక్కి
హితబంధుజనపురోహితులు సేవింప
తొంగరా మంగళతూర్యముల్ మొరయఁ
బెడవంబు రెట్టింప శేషాద్రిఁ జేరి
మలసిత పైనట్టి శుభలగ్నమందు
వెలయఁగా నగరు ప్రవేశించి యచట
పోఁడిమితో నంతఁ బురహరాదులకు
వేడుక దీపింప విందు చేయించి
పరగ శ్రీ పార్వతీపరమేశ్వరాది
వరదంపతుల లెల్ల వరుసగా నపుడు
తనరారఁ జందన తాంబూలములను
కనకాంబరములను గరుణ నిప్పించి
హరి వీడుకొల్ప బ్రహ్మాదు లందుండి
మురియుచు నిజపురంబులఁ జేరి రంత
జలరాశి పైపై జలజాక్ష మాకు
వెలవిమ్ము కలుముల చెలితోడ ననిన
నో మామ! మీకన్య నాకజంబైన
ఏమీఁద విడిచి నే నిం దుండలేను
అటుగాన విడని నే నంపఁగాఁ జాల
వెటులైన నోర్చి నీ విఁకఁ బోయిరమ్ము
అనిహరి పల్కఁ జింతాక్రాంతుఁ డగుచు
వననిధి యట్లనియెను వనజాక్షుఁ జూచి

శ్రీపన్నగాద్రీశ చిదచిద్ద్వయేశ
పాపాహివిహగేంద్ర పటుకృపాసాంద్ర
సర్వేశ్వరుఁడ వీవు సర్వాత్మ వీవు
సర్వసాక్షివి నీవు సద్బ్రహ్మ వీవు
కావున నీ వెఱుంగనిరీతిగలదె
భావింప శ్రీసతి ప్రౌఢ గా దిపుడు
యీపసిబిడ్డ నిం దిరవుగా నుంచి
యీపట్లఁ బోను కాళ్లెట్లాడు మాకు
నిపుడె మ మ్మెడఁబాసి యీచిన్నిబాల
నిపుణత్వమున నిందు నిలువ నెట్లోపు
మాయింట నాటలే మరగినయబల
మీయింటఁ బనులలో మెలఁగ నెట్లోపు
పొసగ బ్రహ్మాండరూపుని నొప్ప మిమ్ము
నిరువక సేవించువిధము లేమెఱుఁగు
బాలఁ దల్లులచేతఁ జనవుగా నుండు
నీలేమ భయభక్తు లెఱుఁగునే యిపుడు
కావున దయచేసి కమల నీమాట
మావెంట నంపవే మహితాత్మ యనిన
వనజోదరుఁడు నవ్వి వకుళమాలికను
కనుసన్న సేసి సాగరుదిక్కుఁ జూపె
వకుళమాలిక హరివాంఛితం బెఱిఁగి
యకలంకముగఁ బల్కె నబ్ధి వీక్షించి
జలధి నీబహుజన్మ సంస్కారమహిమ
వలన ఎయ్యాదిదేవత కూఁతు రయ్యె
వేదాంతవేద్యుఁడై విశ్వాత్ముఁడైన
ఆదిమహావిష్ణు వల్లుఁడై వెలసె
కావున నీభాగ్యగౌరవ మహిమ
భావింపఁ దరమె యాబ్రహ్మకునైన
నెమ్మది వటుగాన నీవు నీసుతను
సమ్మతి నంపుమీ స్వామిచెంగటను

అలర మీకన్న నే నధికంబుగాను
కలుములొసఁగి విందు గారవించెదను
హరికటాక్షము గల్గినపుడు మీమతకు
గురుసౌఖ్యములకుఁ దక్కువ లేదు గనుక
సంతోషమున రమాసతిని మాస్వామి
చెంతనే నిల్పుఁడీ చింత యేమిటికి
అనఘ యీస్వామి చిత్తానుగుణ్యమున
మనకు వర్తించుట మర్యాద యనిన
సాగరుఁ డామాట సమ్మతించుకొని
వేగ కార్యంబు సవ్విధము శోధించి
అమ్మ రమ్మని సిరి నంకపీఠమున
నెమ్మదితో నుంచి నెమ్మోము నిమిరి
ఓయమ్మ యిచట నిన్నుంచి పొమ్మనుచు
మాయల్లుఁడైన యీ మధుసూదనుండు
పలుకుచున్నాఁడు శ్రీపతియాజ్ఞలోనె
నిలువు నీవిచ్చటనే సమ్మతమున
కలికంఠి శ్రీపతి కనుసన్నలోనె
మెలఁగుచు మాకు నెమ్మదికీర్తి దెమ్ము
వనజాక్షి యిచ్చటి వకుళమాలికను
మనము రంజిల్లగా మన్నింపుచుండ
పతి సేవ్యుఁ డెపుడు కోపము చేసినపుడు
హితవులు సెప్పి స న్నెలమిఁ దోఁపించు
పన్నుగా వచ్చుభక్తకోటులకు
నన్నపానము లిచ్చి యపుడాదరించు
అంరి మున్నటిరీతి నాహ్లాదవలదు
పొలుపొందఁ బెత్తనంబు వహించియుండు
పరగ నింతైన లోభగుణంబు లేక
వరము లందరికి సవారిగా నిమ్ము
వెలయ శ్రీపతి యొకవేళ నవ్వులకుఁ
జెలంగి తగ్గించి హెచ్చించినఁగాని

కలగ కర్తరిని తగ్గక హెచ్చ కనుడు
కొలువుగా నొకవిధంబున సేవసేయు
మకుటిలానందాత్ముఁ డైనందువలన.
నొకవేళ సంతోష ముప్పొంగఁగాను
నీపతి పరభామినీసక్తుఁ డైనఁ
గోపంబులేక మక్కువను మన్నించి
మొనర నహంకార మొకవేళనైన
జనియింప నీకు నీస్వాంతంబునందు
నరగఁ గాంతల కెల్లఁ బతిభక్తిదక్క
నిరతంబు మతి యొక్క నియమంబు గల
వరపతివ్రతమైన వనితకు జగము
కరతలామలకంబుగాఁ గానవచ్చు
కావునఁ బతిభక్తి ఘనముగా నాత్మ
భావించి నీవు నీపతిఁ గొల్చియుండు
యీపరమాత్మున కిల్లాలవైన
నీ పుణ్యమహిమ వర్ణింప నావశమె
తల్లినే నిన్నుఁ గాంచి ధన్యుండనైతి
చల్లఁగా వర్ధిల్లు సర్వకాలంబు
కొలువొంద మే మింకఁ బోయి వచ్చెదము
సెలవు నీపతిచెంత నీవు వేడుకను
అని బుజ్జగించి నెయ్యంబు రెట్టింప
తనవధూమణుల నందరఁ జేరఁ బిలిచి
వారిచే శ్రీరమావనిత కావేళ
భూరిమి బహురత్నకోటు లిప్పించి
మురువొప్పఁ గొమ్త్రతముఖ్యవస్త్రములు
వారికి సమర్పించి యతిభక్తిఁ దెంచి
చెలువొప్పఁ జక్రికి సిరి నొప్పగించి
బలశాలి మాలితోఁ బలికె నిట్లనుచు
శ్రీ శేషగిరివాస చిరదరహాస
వాసిగా నామీఁద వాత్సల్య ముంచి

నవిలిర్థమైన నాపత్నివి నీవు
కుశలంబుగా నేలుకొనుచు సత్కృపను
తప్పొప్పులను దిద్దియును మన్నించి
యుపృతింపక ప్రోచు టుచిత మీపతివి
ఏంబిధాకార నీళ్లలో నుంచు
పాలలో నుంచు నీధార మీమీఁద
అవి యొప్పఁజెప్పఁ జింతాక్రాంతుఁడైన
వనధి కిట్లని పల్కె వాసుదేవుండు
ఓమామ మీకట్ట ముచితంబుగాను
ప్రేమతో మీరు చెప్పిన చందమునను
పరిపాలనముఁ జేతు ప్రఖ్యాతిమీఱ
నురమునం దిడుకొని యుందు సంతతము
స్వాంతంబులో నీవు సంతసంబందు
చింతింప వలదని చెప్పి శ్రీసతిని
మన్నించి కౌస్తుభమణితోడ నపుడు
పన్నుగా వక్షంబుపైన నుంచుకొనె
అంత సాగరునకు నతని భార్యలకు
సంతోష మెసగ నానందాంబుధులందు
బహుదివ్యభూషణాంబరము లిప్పించి
విహితసత్కృతులతో వీడ్కొల్పివారు
నిజనివాసముఁ జేరి నిరతంబు హరిని
తలఁచియుంచుచుండి రాపద్మాక్షుఁ డిచట
వెలపుగా నానందనిలయంబునందు
నలరొప్పఁగా శ్రీనివాసాఖ్య నమరి
అరుదుగా బ్రహ్మోత్సవాదుల మఱియు
నిరుపమానములైన నిత్యోత్సవముల
నరయుఁచు సంతోషభరితుఁడై బాలఁ
బిరుస నాకర్షించి బహుభాగ్యములను
వరునగఁ గైకొని వారికి వివిధ
వరము లిచ్చుచు మహావాత్సల్యమునను

నాపాలి తరిగొండ నరసింహుఁ డగుచు
శ్రీవన్నగాద్రిపై స్థిరముగా వెలసె
నాపెన్నిధానమై నైజమోక్షంబు
చూపుచు నన్నుఁ దనసొమ్ము చేసికొని
కుదురుగా నన్నేలుగురుఁడు తా నగుచు
ముదమొప్పఁ దత్త్వార్థములను దెల్పుచును
అలమేలుమంగతో నానందముగను
సులలిత లీలల సుఖియింపుచుండె
అని యిట్లు శేషాచలాధీశుఁడైన
కనకాంబరుని పేరఁ గమలేశు పేర
వలనొప్పఁగా నందవరకులోద్భవుఁడు
చెలువొంద నమలవాసిష్ఠగోత్రుండు
వసుధలో కాసాలవంశవర్ధనుడు
రసికుఁడౌ కృష్ణార్యురమణి మంగాంబ
సుతవెంగమాంబ భాసురభక్తితోడ
ప్రతిలేని శ్రీరమాపరిణయం బనెడి
వరకృతి ద్విపద కావ్యముగా రచించి
నరు లెన్నఁ దరిగొండనరసింహుఁడైన
సదమలవెంకటాచలపతిదివ్య
పదయుగళికి సమర్పణము గావించె
కోరి సుబ్రహ్మణ్య గురుకటాక్షమున
సారమై యీకృతి సార్వకాలంబు
భూచక్రమున మహాపుణ్యులు చదువ
నాచంద్రతారార్కమై యుండుఁ గాత.

**T.T.D. Religious Publications Series No.127**

**Price:Rs. 13.00**

## శ్రీ వేంకటేశ్వర లఘుకృతులు ....

శ్రీ వేంకటేశ్వరస్వామి వారి ప్రస్తుతిని ప్రధానీకరించుకొని, ఆయా కాలాల్లోని భక్తకవులు రచించిన వర్ణనాత్మకములగు రచనలు పందొమ్మిదింటిలో కొన్ని శతకాలు, కొన్ని తారావళులు, కొన్ని దండకాలు, మరికొన్ని మంజరీ రచనలు.

* అన్యమతస్థుల ఆగడాల్ని నిరసిస్తూ శ్రీ వేంకటేశ్వరస్వామిపై క్రీ.శ. 17వ శతాబ్ది ఉత్తరార్థంలో రచింపబడిన అపూర్వ చారిత్రకాంశాల "వేంకటాచల విహార శతకం".
* అద్వైత వేదాంత ప్రతిపాదకమైన శ్రీవేంకటేశ్వరస్తుతి రచన "శ్రీ వేంకటేశ్వర పంచ చామరములు".
* స్వామి కల్యాణపు వేడుకలు, బువ్వముబంతి, విందుముచ్చట్లు మొదలైన విషయాలు గల భక్త కవయిత్రి తరిగొండ వెంగమాంబ "రమాపరిణయము".
* భగవంతుని దశావతారాల ప్రాశస్త్యాన్ని తెలిపే "వేంకటేశ్వర శతకము".

సుప్రసిద్ధ వాఙ్మయ పరిశోధకులు కీ॥శే॥ వేటూరి ప్రభాకరశాస్త్రిగారు స్తుతిసుందరములైన స్తోత్రాలను ఏర్చి కూర్చడమే కాకుండా, చక్కని 'తొలిపలుకులు' అమర్చిన కమనీయ స్తోత్రకదంబం!

..... చదవండి!

Published by the Executive Officer, T.T. Devasthanams, Tirupati and Printed at Nageswara Binding Works, Kovvur, on behalf of T.T.D.